www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★




'అలంద'లో ఓట్ చోరీ యత్నం
ఓట్ల తొలగింపునకు ప్రతి ఓటుకూ రూ.80 చెల్లింపు

దేశ ప్రజల రక్షణకు ఐక్యపోరు
సిటియు-ఎస్‌కెఎం పిలుపు

05

సంపుటి 08, సంచిక: 322 | శుక్రవారం | 24-10-2025 | ఖమ్మం
Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar
పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## 'జూబ్లీహిల్స్' బరిలో 81 మంది

- సుదీర్ఘంగా 17 గంటలపాటు కొనసాగిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ
- ఉపసంహరణకు నేడు తుదిగడువు

ప్రజాపక్షం/హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పర్వంలో స్క్రూటినీ పూర్తయింది. 211 మంది అభ్యర్థులు 321 నామినేషన్లు దాఖలు చేశారు. 17 గంటల పాటు స్క్రూటినీ ప్రక్రియ నిర్వహించగా, 130 మంది అభ్యర్థులు దాఖలు చేసిన 186 నామినేషన్‌లు తిరస్కరణకు గురయ్యాయి. స్క్రూటినీ అనంతరం 81 మంది అభ్యర్థులు దాఖలు చేసిన 135 నామినేషన్లు ఆమోదించినట్లు తరువాయి 2లో





## ఎస్ఎల్‌బిసి సొరంగం పనుల పునరుద్ధరణ

**హైకోర్టు తీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలపై ముందుకు**
**స్థానిక సంస్థల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు ఆర్డినెన్స్**

4 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు వేగంగా పూర్తి
1500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు
: కేబినేట్ నిర్ణయం

ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రపంచంలోనే పొడవైన ఎస్ఎల్‌బిసి సొరంగం పనులను పునరుద్ధరించాలని, మిగిలిన సొరంగం పనులను అత్యాధునిక డ్రిల్లింగ్ నైపుణ్యంతో చేపట్టాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు తర్వాత స్థానిక సంస్థలపై ముందుకెళ్లాలని, ఇద్దరికంటే ఎక్కువ పిల్లలున్నవారు పోటీకి అనర్హులనే నిబంధనను ఎత్తివేయాలని, రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను వేగంగా పూర్తిచేయాలని కేబినేట్ నిర్ణయించింది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అనంతరం మీడియాకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి వివరించారు. గ్రావిటీ ద్వారా 3.50 లక్షల ఎకరాలకు నీళ్లను అందించటంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత తరువాయి 2లో

### 10 లక్షల జీతం ఆఫర్ రావడం వల్లే..



ఢిల్లీ ఎఐజి ఆసుపత్రిలో నెలకు రూ.10 లక్షల జీతం అఫర్ రావడంతోనే ఐఎఎస్ అధికారి రిజ్వీ వాలంటరీ రిటైర్‌మెంట్ పెట్టారు. ఆ అధికారి వాలంటరీ రిటైర్‌మెంట్‌పై బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్ రాజకీయ రంగు పులుముతున్నారు. రిజ్వీ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో రిజ్వీ వాలంటరీ రిటైర్డ్‌మెంట్‌ను ఆమోదించవద్దని ఈనెల 11న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ పంపించా.
– మంత్రి జూపల్లి

### గొడవ టీ కప్పులో తుఫానులాంటిది



కుటుంబాల్లో గొడవలు వచ్చినట్లుగానే సమాచార లోపం కారణంగా కాంగ్రెస్ కుటుంబంలో వచ్చిన గొడవలు టికప్పులో తూపాన్ లాంటివి. కుటుంబం అంతా సర్దుకున్నట్లే తామంతా కలిసి ముందుకు సాగుతాం. ప్రస్తుతం తమ మధ్య ఎలాంటి విబేధాలు లేవు. అర్థరాత్రి తమ ఇంటికి పోలీసులు రావడంతో తన కూతురు ఆవేశంలో ముఖ్యమంత్రిపై మాట్లాడడం పట్ల తాను క్షమాపణలు చెబుతున్నాను.
– మంత్రి కొండా సురేఖ

## మహాఘుట్‌బంధన్ సిఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్

ఉప ముఖ్యమంత్రిగా విఐపి చీఫ్ ముఖేష్ సాహ్ని
అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లోట్



**పాట్నా :** బిహార్‌లో మహాఘుట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు అనే ఉత్కంఠకు తెరపడింది. ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా గురువారం ప్రతిపక్ష ఇండియా కూటమి ప్రకటించింది. అయితే కూటమిలో నెలకొన్న ప్రతిష్టంభనకు ముగింపు పలికి ఎన్నికలకు ముందు ఐక్యతను ప్రదర్శించడానికి ఇది చివరి ప్రయత్నంగా భావిస్తున్నారు. కాగా, మహాఘుట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వీ యాదవ్‌ను ప్రకటించే నిర్ణయానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ ఆమోదం తెలిపారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అశోక్ గెహ్లోట్ పేర్కొన్నారు. ఆర్‌జెడితో విభేదాలను తొలగించుకునేందుకు బుధవారం నుంచి పాట్నాలో మకాం వేసిన విషయం తెలిసిందే. గురువారం పాట్నాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గెహ్లోట్ మాట్లాడుతూ బిహార్ సంక్లిష్ట సామాజిక నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) చీఫ్ ముఖేష్ సాహ్ని, ఇతర వర్గాల నాయకులు డిప్యూటీ సిఎంలుగా ఉంటారని స్పష్టం చేశారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సంప్రదింపుల తర్వాత, ఇక్కడ ఉన్న అన్ని సంకీర్ణ భాగస్వాములతో పాటు, తేజస్వి యాదవ్‌జీని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని నిర్ణయించుకున్నామని గెహ్లోట్ అన్నారు. అయితే బిహార్‌లోని తరువాయి 2లో

## క్లస్టర్ల వారీగా వ్యూహంతో పని చేయాలి

ప్రజల హృదయాలను గెలవాలి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ శ్రేణులకు పార్టీ చీఫ్ కెసిఆర్ దిశానిర్దేశం

ప్రజాపక్షం/హైదరాబాద్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులంతా క్లస్టర్ల వారీగా వ్యూహంతో పని చేయాలని, ప్రజల కష్టాలను అర్థం చేసుకుంటూ వారి హృదయాలను గెలువాలని బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బిజెపి గురించి ప్రజలు ఆలోచించడం లేదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో ఎర్రవెల్లిలోని తన నివాస ప్రాంగణంలో గురువారం బిఆర్ఎస్ జూబ్లీహిల్స్ సన్నాహక తరువాయి 2లో

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే బకాయిలు

- సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు లేఖ
- 12 వేల మంది పదవీ విరమణ పొంది 18 నెలలు గడుస్తున్నా చెల్లించకపోవడం అన్యాయమని వ్యాఖ్య



ప్రజాపక్షం/హైదరాబాద్

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈమేరకు గురువారం సిఎం రేవంత్‌రెడ్డికి కూనంనేని సాంబశివరావు లేఖ రాశారు. రాష్ట్రంలో 2024 – మార్చి నుండి ఇప్పటి వరకు సుమారు 12 వేల మంది పదవీ విరమణ పొంది 18 నెలలు గడుస్తున్నా తరువాయి 12లో

## రూ. లక్ష కోట్ల పెట్టుబడులు ఐదు లక్షల మందికి ఉపాధి

- లైఫ్ సైన్సెస్‌లో 2030 నాటికి కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నాం
- గత 20 నెలల్లో రాష్ట్రానికి కొత్తగా 3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయ్
- ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్

'లైఫ్ సైన్సెస్'లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి, 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గత 20 నెలల కాలంలో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63వేల కోట్లు అని, లైఫ్ సైన్సెస్ ఎగుమతులు గతేడాది ఏప్రిల్, డిసెంబర్ మధ్య కాలంలోనే రూ.26వేల కోట్ల మార్కును దాటిందని వివరించారు.రానున్న ఫిబ్రవరి నెలలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని దిగ్గజ లైఫ్ సైన్సెస్ పరిశ్రమలను శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. ఆస్ట్రేలియా 'లైఫ్ సైన్సెస్' అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్బయోటెక్',విక్టోరియా,రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్‌లో నిర్వహిస్తున్న 'ఆస్బయోటెక్ తరువాయి 2లో

## స్థిరమైన దేశీయ మార్కెట్టే లక్ష్యం



- ట్రంప్ సుంకాల యుద్ధం, తీవ్ర వాణిజ్య ఉద్రిక్తతల ప్రభావాన్ని తట్టుకునేలా ఐదేళ్ళలో వ్యవస్థ నిర్మాణం
- కొత్త పంచవర్ష ప్రణాళికకు చైనా సిపిసి ప్లీనరీ ఆమోదం
- అగ్రశ్రేణి సైనిక నేతల బహిష్కరణకు మద్దతు

**బీజింగ్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల యుద్ధం, తీవ్ర వాణిజ్య ఉద్రిక్తతల ప్రభావాన్ని తట్టుకునే స్థిరమైన దేశీయ మార్కెట్ వ్యవస్థను రాబోయే ఐదేళ్ళలో నిర్మించుకోవాలని చైనా కమ్యూనిస్టుపార్టీ వార్షిక సమావేశాల్లో సభ్యులు తీర్మానించారు. నాలుగురోజులపాటు బీజింగ్‌లో జరిగిన చైనా కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ 20వ ప్లీనం గురువారం ముగిసింది. రాబోయే ఐదేళ్ళకుగాను నిర్దేశించిన పంచవర్ష ప్రణాళిక (2026–2030)ను సభ్యులు చర్చించి ఆమోదించారు. ప్రస్తుతం చైనా 14వ పంచవర్ష ప్రణాళిక (2021–2025) లక్ష్యాలను పూర్తిచేసే చివరిదశలో ఉంది. సిపిసి సెంట్రల్ కమిటీ పొలిట్ బ్యూరో అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి జీ జిన్‌పింగ్ ప్రపంచ పరిస్థితులు, చైనా పాత్ర, దేశాభివృద్ధి, రాబోయే సంవత్సరాలలో లక్ష్యాల తరువాయి 2లో



## నూతన సిజెఐ నియామక ప్రక్రియ షురూ

జస్టిస్ సూర్యకాంత్‌కు అవకాశం

**న్యూఢిల్లీ :** భారత ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం గురువారం ప్రారంభించింది. ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పదవీ కాలం నవంబర్ 23న ముగియనున్న నేపథ్యంలో తదుపరి సిజెఐ కోసం కసరత్తు చేపట్టింది. ఈ నేపథ్యంలో తదుపరి సిజెఐ పేరును సిఫారసు చేయాలని సిజెఐ జస్టిస్ గవాయ్‌ను కోరుతూ తరువాయి 12లో






# ప్రపంచం
WORLD NEWS

## రష్యా గ్యాస్ ప్లాంట్‌పై ఉక్రేన్ దాడులు

**కీవ్:**రష్యాకు చెందిన ప్రధానమైన గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌పై ఉక్రేన్ డ్రోన్లు దాడులు చేశాయి. దక్షిణ రష్యా కజఖ్ సరిహద్దుల్లో ఉన్న ఈ ప్లాంట్‌పై గురువారం ఈ దాడులు జరిగాయి. దీంతో కజఖస్తాన్, రష్యన్, కరుఖ్ అధికారులు గ్యాస్ సరఫరాలను తక్షణం నిలిపివేశారు. మూడున్నర సంవత్సరాలుగా ఉక్రేన్‌పై రష్యా యుద్ధం చేస్తోంది. విస్తారమైన భూభాగాన్ని రష్యా తన స్వాధీనంలోకి తెచ్చుకుంది. ఐతే ఈ యుద్ధం ముగించేందుకు రష్యా స్వాధీనంలో ఉన్న కొన్ని భూభాగాలను ఉక్రేన్ వదిలేసుకోవాలని ఇప్పటివరకూ ట్రంప్ చెబుతూ వచ్చారు. యుద్ధం ముగించేందుకు పరిహారంగా రష్యాకు ఉక్రేన్ తన భూభాగాలను వదిలేసుకోవాల్సిన అవసరం లేదని ట్రంప్ తాజా ప్రకటన చేసిన నేపథ్యంలో ఉక్రేన్ సైన్యాలు ఈ డ్రోన్ దాడులను ఉధృతం చేశాయి. ఒరెన్‌బర్గ్ ప్రాంతంలో రష్యా ప్రభుత్వ దిగ్గజం గాజ్‌ప్రోమ్ నిర్వహిస్తున్న ఒరెన్‌బర్గ్ గ్యాస్ ప్లాంట్‌పై దాడులు జరిగాయి. ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్‌ప్లాంట్‌గా ఒరెన్‌బర్గ్ ప్లాంటు ప్రసిద్ధిచెందింది. ఈ గ్యాస్ ప్లాంటుకు 45 బిలియన్‌క్యూబిక్‌మీటర్లవార్షికఉత్పత్తి సామర్థ్యం ఉంది. ఒరెన్‌బర్గ్ ప్రాంతీయ గవర్నర్ యెవ్‌జెనీ సోల్న్‌ట్సేవ్ సమాచారం ప్రకారం డ్రోన్ల దాడులతో వర్క్‌షాపు దగ్ధమైంది. దాడులవల్ల భారీస్థాయిలో మంటలు చెలరేగాయి.

# రష్యాపై అమెరికా, యూరప్ ముప్పేట దాడి

## చమురు కంపెనీలపై అమెరికా ఆంక్షలు.. తోమాహక్ క్షిపణులతో దాడులు చెయ్యం : ట్రంప్

### బుడాపెస్ట్ భేటీ నిరవధిక వాయిదా

**వాషింగ్టన్:** ఉక్రేన్‌పై రష్యా యుద్ధాన్ని ఆపడానికి అమెరికా,యూరోపియన్ యూనియన్ ముప్పేట దాడి ప్రారంభించాయి. రష్యాకు చెందిన రోస్నెఫ్ట్, లుకోయిల్ అనే రెండు అతిపెద్ద చమురు కంపెనీలపై అమెరికా ఆర్థికశాఖ ఆంక్షలు విధించింది. యూరోపియన్ యూనియన్ కూడా తన 19వ విడత ఆర్థిక ఆంక్షలను ప్రకటించింది. రష్యా నుండి లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్‌పై ఆంక్షలు విధించింది. 2027 నాటికి పూర్తిగా రష్యా నుండి దిగుమతులు ఆపేస్తామని యూరోపియన్ యూనియన్ ప్రకటించింది. 117 రష్యా నౌకలు ఓడరేవులు అందుబాటులో లేకుండా నిషేధిస్తామని పేర్కొంది. దీంతో ఈ నౌకల సంఖ్య 557కు పెరుగుతుంది. ఇంకోవైపు రష్యా నుండి చమురు కొనుగోలు దశలవారీగా తగ్గించుకునేవిధంగా భారతదేశాన్ని కట్టడి చేసేందుకు ట్రంప్ వరుస బెదిరింపులు చేస్తూ రష్యా చుట్టూ ఉచ్చు బిగిస్తున్నారు. అమెరికా విధించిన ఆంక్షలవల్ల తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ రష్యాపై ఈ ఆంక్షలు దీర్ఘకాలిక ప్రభావం చూపిస్తాయి. యుద్ధాన్ని విరమించి ఉక్రేన్‌తో శాంతి ఒప్పందం చేసుకునేందుకు అంగీకరించేలా రష్యాను లొంగదీసే చర్యల్లో భాగంగా రెండు రష్యా చమురు కంపెనీలపై ఆర్థిక ఆంక్షలు విధించినట్లు ట్రంప్ పాలనాయంత్రాంగం గురువారం ప్రకటించింది. బుడాపెస్ట్‌లో పుతిన్‌తో తలపెట్టిన రెండవ శిఖరాగ్ర సదస్సును కూడా నిరవధికంగా వాయిదా వేసినట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ ఒక ప్రకటన చేస్తూ, శక్తివంతమైన తోమాహక్ క్షిపణులతో రష్యాపై దాడి చేయాలనే ఉద్దేశం తమకు లేదన్నారు. అదేవిధంగా ఉక్రేన్‌కు తోమాహక్ క్షిపణులు ఇవ్వాలనుకోవడంలేదని, వారి సైన్యానికి కూడా తోమాహక్ క్షిపణులను ప్రయోగించడంలో ఎలాంటి శిక్షణా ఇచ్చేదిలేదని ట్రంప్ ఒక స్పష్టత ఇచ్చారు. పుతిన్‌తో సంభాషణలను 'సమయం దండగ (టైమ్ వేస్ట్)గా ట్రంప్ బుధవారం ప్రకటించారు. ఆయనతో సంభాషణలు చేసిన ప్రతిసారీ అవెంతో బాగా జరుగుతాయి, కానీ అవి ఒక్క అంగుళం కూడా ముందుకు కదలకుండా అక్కడే ఉంటాయని విమర్శించారు. రష్యా తీసుకున్న ఈ చర్యపట్ల ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హర్షం ప్రకటించారు. హంగేరీ రాజధాని బుడాపెస్ట్‌లో రాబోయే రోజుల్లో నిర్ణీత ప్రకారం పుతిన్–ట్రంప్ మధ్య జరగాల్సిన శిఖరాగ్ర సదస్సును కూడా రద్దు చేశారు. ఆయనతో ఇప్పటిలో ఇక సమావేశం లేనట్లేనని, ఆ విషయం తర్వాత మాట్లాడదామని ట్రంప్ అన్నారు. బుడాపెస్ట్‌లో శిఖరాగ్ర సదస్సు జరిగే అవకాశం లేదని ట్రంప్ వైట్‌హౌస్‌లో మంగళవారంనాడే పాత్రికేయులకు సూచనప్రాయంగా చెబుతూ ఈ విషయంపై రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఏదైనా జరగవచ్చు, మీరు ఊహించని రీతిలో అని పాత్రికేయులతో చెప్పినట్లుగానే ట్రంప్ రెండు రష్యన్ చమురు కంపెనీలపై ఆంక్షలు ప్రకటించారు. యూరప్ దేశాలు రష్యాపై కఠినమైన ఆంక్షలు విధించాలని ఎన్నో రోజులుగా జెలెన్‌స్కీ ఒత్తిడి చేస్తున్నారు. ఉక్రేన్‌పై బుధవారం జరిగిన దాడుల్లో ఏడుగురు మరణించిన ఘటన తర్వాత కూడా ఆయన ఒక ప్రకటన చేస్తూ రష్యాను ఎవరూఆపడంలేదని, కఠిన ఆంక్షలు విధించడంలేదని విమర్శించారు.



## వెస్ట్‌బ్యాంక్‌ను విలీనం చేసుకుంటే మా మద్దతు కోల్పోతారు జాగ్రత్త

### నెతన్యాహూకు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

**వాషింగ్టన్:**వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాన్ని విలీనం చేసుకుంటే అమెరికా ఇస్తున్న మొత్తం మద్దతునంతా కోల్పోతారు జాగ్రత్త అంటూ ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమన్ నెతన్యాహూకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరిక చేశారు. వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాన్ని విలీనం చేసుకోవాలని ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని ఇజ్రాయెల్ పార్లమెంటు నెస్సెట్ 25–24 అతి స్వల్ప తేడాతో బుధవారం ఆమోదించింది. ఈ బిల్లును ప్రస్తుతం నెస్సెట్ విదేశీ వ్యవహారాలు,రక్షణశాఖ కమిటీ పరిశీలనకు పంపారు. ఈ తీర్మానంపై ట్రంప్ గురువారం తీవ్రంగా స్పందించారు. ఒకవేళ అలాంటి ప్రయత్నమేగనుక చేసి ఆ ఆలోచనతో ముందుకు వెళితే ఇప్పటి వరకూ ఇస్తున్న అమెరికా మద్దతును ఇజ్రాయెల్ కోల్పోతుందన్నారు. గాజాలో 20 అంశాలతో కూడిన శాంతి ప్రణాళికను ప్రకటించి ట్రంప్ కుదిర్చిన శాంతి ఒప్పందం ఈనెల 11వ తేదీన అమలులోకి వచ్చింది. వెస్ట్‌బ్యాంక్ విలీనం జరిగితే ట్రంప్ శాంతి ప్రణాళికకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఇప్పటికే విదేశాంగ మంత్రి మార్క్ రుబియో, ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ సహా పలువురు అమెరికా ఉన్నతస్థాయి దౌత్యవేత్తలు నెతన్యాహూకు హెచ్చరించారు. ఇప్పుడు ట్రంప్ నుండి ప్రకటన వెలువడింది. ''నేను సంతోషంగా లేను, అలా జరగడానికి వీల్లేదు, అరబ్ దేశాలకు నేను మాట ఇచ్చాను, ముస్లిం దేశాలను, అరబ్ దేశాలను ఒప్పించి ఈ కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి తీసుకువచ్చా, అందువల్ల వెస్ట్‌బ్యాంక్‌ను విలీనం చేసుకోవద్దు, అదే జరిగితే అమెరికా మద్దతును ఇజ్రాయెల్ కోల్పోతుంది'' అని ట్రంప్ హెచ్చరించారు.

## మగాడివైతే మమ్మల్ని ఎదుర్కో..

### పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్‌కు టిటిపి సవాల్

**కాబూల్:** తెహ్రీక్ –ఇ–తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) ఉగ్రవాద సంస్థ పాకిస్థాన్ సర్వసైన్యాధిపతి, చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌కు తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. ఈ మేరకు ఒక వీడియో విడుదలైంది. ''నువ్వు మగాడివైతే, తల్లి పాలు తాగి పెరిగితే నేరుగా నువ్వే యుద్ధభూమికి వచ్చి మమ్మల్ని ఎదుర్కో, మీ సైనికులను యుద్ధ భూమికి పంపడంకాదు'' అని టిటిపి అగ్రశ్రేణి కమాండర్ కాజిమ్ ఆ వీడియోలో హెచ్చరిక జారీ చేశారు. ''మీకు దమ్ముంటే మీరు, మీ సైనిక ఉన్నతాధికారులూ నేరుగా యుద్ధరంగంలోకి రండి, పాకిస్థాన్ సైనికులను ఎందుకు పంపుతున్నారు? వారిని ఎందుకు బలిపెడుతున్నారు? ఇటీవల పాకిస్థాన్–అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో సైనికులమధ్య ఘర్షణలు పెరిగాయి. టిటిపిని లక్ష్యంగా చేసుకుని సరిహద్దులను ఉల్లంఘించి పాకిస్థాన్ గగనతల విభాగం, సైన్యం ఆఫ్ఘానిస్థాన్‌లో ప్రవేశించి టిటిపి స్థావరాలపై దాడులు చేస్తూ ఉండటంతో సరిహద్దుల్లో ఘర్షణలు మొదలయ్యాయి. ఈ పంచాయతీ చివరకు ఖతార్ మధ్యవర్తిత్వం వరకూ వెళ్ళింది. రెండు దేశాలూ ఇటీవల కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించిన నేపథ్యంలో టిటిపి నుండి ఆసిమ్ మునీర్‌కు హెచ్చరిక విడుదలైంది. ఈ మేరకు విడుదలైన వరుస వీడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. దీంతో ఆసిమ్ మునీర్ తోపాటు పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ఇరకాటంలో పడింది. పాకిస్థాన్ సైన్యానికి వ్యతిరేకంగా 2007లో ఈ టిటిపి ఉగ్రవాద సంస్థ ఆవిర్భవించింది.

## రష్యాపై 19వ విడత ఇయు నియంత్రణలు

### కాజా కల్లాస్ ప్రకటన



యూరోపియన్‌యూనియన్ కౌన్సిల్ మరోసారి రష్యాపై ఆంక్షలు విధించింది. గురువారంనాడు 19వ విడత నియంత్రణల ప్యాకేజీని ఇయు కౌన్సిల్ ఆమోదించినట్లు కౌన్సిల్ విదేశీ వ్యవహారాల అత్యున్నతస్థాయి ప్రతినిధి కాజా కల్లాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ''రష్యాపై 19వ ఆంక్షల ప్యాకేజీని ఇప్పుడే ఆమోదించాం, ఈ ఆంక్షల ప్యాకేజీలు ఇంతటితో ఆగవు, రష్యా ఖర్చుచేసే ప్రతి రూపాయినీ అందుబాటులో లేకుండా చేస్తాం, ఇది రష్యా ఇంధనం, బ్యాంకులు, క్రిప్టో ఎక్స్ఛేంజీలు, చైనా నుండి పనిచేసే రష్యా సంస్థలను లక్ష్యంగా చేసుకుంటాయి, అస్థిరత్వం సృష్టించేందుకు రష్యన్ దౌత్యవేత్తల కదలికలను కూడా నియంత్రించడానికి ఈ ఆంక్షలు ఉపయోగపడతాయి'' అని కాజా కల్లాస్ ప్రటించారు. ఉక్రేన్‌పై రష్యా అక్రమ దండయాత్రకు ఆజ్యంపోసే కీలక రంగాలపై ఆంక్షలు ప్రకటించినట్లు పేర్కొంది. ఇంధన, ఆర్థిక,సైనిక పారిశ్రామిక రంగాలతోసహా ఉక్రేన్‌పై దాడులను ప్రభావితం చేయగల కీలక రంగాలే లక్ష్యంగా 69 వ్యక్తిగత జాబితాతో కూడిన 19వ ప్యాకేజీని కౌన్సిల్ ఆమోదించింది. దీని ప్రకారం యూరోపియన్ యూనియన్ అంతటా ఉన్న రష్యన్ దౌత్యవేత్తల కదలికలపై నియంత్రణలను ముమ్మరం చేస్తారు. అదేవిధంగా ఉక్రేన్‌లో పిల్లల అపహరణలకు కారణమైన వారిపై కఠిన చర్యలకు ఇయు కౌన్సిల్ సంసిద్ధమైంది. రష్యన్ యుద్ధ ప్రయత్నాలకు మద్దతు ఇచ్చే బెలారస్‌ను కట్టిడి చేసేందుకు కూడా మరిన్ని చర్యలు చేపట్టేందుకు కౌన్సిల్ ఈ ప్యాకేజీ ద్వారా నిర్ణయం తీసుకుంది. ఉక్రేన్‌పై రష్యా క్రూరమైన దాడులు చేస్తోందని, ముఖ్యంగా నీరు, ఇంధనం, ఇతర మౌలిక సదుపాయాలపై దాడులు ఉద్ధృతం చేసి పౌరులకు అనేక కష్టాలు తెచ్చిపెడుతున్నందుకుగాను కట్టడిచేయడంలో భాగంగా ఈ నియంత్రణల ప్యాకేజీ తీసుకువచ్చినట్లు యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ పేర్కొంది. పౌర జనాభాపై దాడులు చేస్తూ శాంతి పాటించేందుకు రష్యా ఇష్టపడకపోవడంవల్లనే ఈ ప్యాకేజీ తెచ్చినట్లు పేర్కొంది.

## ఆంక్షలు తట్టుకోగలం.. కానీ ఉక్రేన్‌పై ప్రతికూల ప్రభావం



అమెరికా ఆంక్షలు తట్టుకోగల శక్తిసామర్థ్యాలు తమకు ఉన్నాయని రష్యా విదేశాంగమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఆంక్షలు విధించినాగానీ అమెరికా విదేశీ మంత్రిత్వశాఖతో నిత్యం సంప్రదింపులను రష్యా కొనసాగిస్తుందని, తమ తలుపులు ఎల్లప్పుడూ తెరచే ఉంటాయని తెలిపింది. ట్రంప్ ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత రష్యావిదేశాంగమంత్రిత్వశాఖఅధికారప్రతినిధి మరియా జఖరోవా గురువారం ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ,రోస్నెఫ్ట్,లుకోయిల్ కంపెనీలపై ఆంక్షలు విధించడంవల్ల తమ దేశానికి ఎలాంటి నష్టం వాటిల్లదని, ఈ వెలుపలి ఆంక్షల దాడులను తట్టుకుని నిలబడగల సామర్థ్యం తమకుందని అన్నారు. ఐతే ఈ ఆంక్షలు ఉక్రేన్‌లో యుద్ధ పరిష్కార సమస్యపై కూడా ప్రతికూల సంకేతాలను పంపుతాయని ఆమె హెచ్చరించారు. ఉక్రేన్‌లో యుద్ధాన్ని పరిష్కరించడానికి సంబంధించిన ఒక చట్రాన్ని తయారు చేయడానికి రెండు దేశాల నాయకులు గతంలో చర్చించారని, కానీ ఈ విషయంలో రష్యాకు ఎలాంటి అడ్డంకులూ కనిపించలేదని ఆమె అన్నారు. ఇంటువంటి పరిస్థితిని రష్యా ముందుగానే ఊహించిందన్నారు. ట్రంప్ తీసకున్న ఈ చర్య ముఖ్యంగా ప్రతికూల ప్రభావాలను చూపిస్తుందని అన్నారు.

## మద్యం శాఖలోని అవినీతిపై విచారణ జరపాలి : సిపిఐ(ఎం)

**ప్రజాపక్షం/హైదరాబాద్ :**మద్యం టెండర్ల విషయంలో రాష్ట్ర వ్యాపితంగా ప్రజల్లో తీవ్రమైన ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై తక్షణమే విచారణ జరిపించాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేసింది. మద్యం షాపులు, టెండర్ల విషయాల్లో వేలం పాడడానికి మొత్తం సిండికేట్ కావడం, ఆ శాఖ మంత్రికి అధికారులకు, మధ్య విభేదాలకు కారణాలపై ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పందించకపోవడం సరైందికాదని పేర్కొంది. మంత్రులతో పాటు, పలుకుబడి కలిగిన నాయకుల ఒత్తిడిల వల్లే పదేళ్ళ సర్వీస్ ఉండగానే అబ్కారీ ముఖ్యకార్యదర్శి రిజ్వి విఆర్‌ఎస్ తీసుకోవడానికి గల కారణామనే ఆరోపణలు వెల్లువడుతున్న నేపథ్యం లో అసలు విషయాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేసిం ది.

## సిఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్ (మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నాయకులలో ఒక వర్గం, ఇండియా కూటమికి అధికారంలోకి వస్తే తమ నాయకులలో ఒకరిని, ముఖ్యంగా ముస్లిం లేదా దళితుడిని డిప్యూటీ సిఎంగా నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘట్‌బంధన్‌కు నాయకత్వం వహించిన యాదవ్, తనపై మళ్ళీ నమ్మకం ఉంచినందుకు తన మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ 'ఇది మాకు పెద్ద సమస్య కాదు, కానీ మీడియా ఊహాగానాలు చాలా ఉన్నందున, ముఖ్యమంత్రి అభ్యర్థిత్వాన్ని స్పష్టం చేయాలని నిర్ణయించుకున్నాము' అని తెలిపారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ తరచుగా 'అడటవి రాజ్యానికి కిరీట యువరాజు' అని పిలిచే 35 ఏళ్ల నాయకుడు, ఆయన వ్యాఖ్యలను తిప్పుకొట్టారు. తేజస్వి అవినీతిపై ఎప్పుడూ రాజీపడరని, నేరారోపణలు ఎదుర్కొంటున్న ఎవరినీ, తన సొంత వారైనా యినా లేదా వారి ప్రభావం ఉన్న వారెవరినైనా వదిలిపెట్టనని బిహార్ ప్రజలకు చెప్పాలనుకుంటున్నానన్నారు. బిహార్‌లో అధికారం పంచుకుంటున్న బిజెపి జంగిల్ రాజ్ అంటూ చేస్తున్న ప్రచారం బూటకం అన్నారు. బిహార్‌లో హత్యలు, అత్యాచారాలు జరగకుండా ఒక్క రోజు కూడా గడవదు. లైంగిక వేధింపుల బాధితులు సకాలంలో వైద్య సహాయం లేకపోవడం వల్ల మరణిస్తున్నారని మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం అధిపతి పవన్ ఖేరా మాట్లాడుతూ తాము ఇండియా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించడంలో ముందున్నామని, ఇప్పుడు ఎన్‌డిఎ ఈ అంశంపై అస్పష్టంగా మాట్లాడటం మానేసి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఎవరిని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రతిపాదిస్తున్నారో ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**బ్యానర్‌పై వివాదం**

ఇందిలా ఉండగా, మహాఘట్‌బంధన్ నిర్వహించిన విలేకరుల సమావేశం వేదిక వద్ద ఉన్న బ్యానర్‌లో ఇండియా కూటమి అగ్ర నాయకుల ఫోటోలు కనిపించకపోవడం వివాదానికి దారితీసింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఈ బ్యానర్‌లో ఆర్‌జెడి నాయకుడు తేజస్వీ యాదవ్ పెద్ద ఫోటో మాత్రమే ఉంది. దీనిపై బిజెపి రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ డానిష్ ఇక్బాల్ సోషల్ మీడియా పోస్ట్‌లో, 'ఇండియా కూటమిలో కొనసాగుతున్న అంతర్గత కలహాలు ఇప్పుడు బహిరంగంగా ఉన్నాయి... గతంలో, రాహుల్ గాంధీ తేజస్వీని (కూటమి) సిఎం అభ్యర్థిగా పరిగణించలేదు. ఇప్పుడు, తేజస్వీ రాహుల్ గాంధీని పోస్టర్ల నుండి తొలగించారు' అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## బరిలో 81 మంది (మొదటి పేజీ తరువాయి)

రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు. అయితే గురువారం ఎవరూ నామినేషన్ విత్ డ్రా చేసుకోలేదు. ఈనెల 24తో నామినేషన్‌ల ఉపసంహారణకు తుది గడువు తీరిపోనుంది. నామినేషన్ ఉపసంహరణ అనంతరం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత బరిలో ఎంత మంది నిలుస్తారనే విషయం తేలనుంది. స్వతంత్రులకు ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయిస్తారు. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బిఆర్‌ఎస్ నుంచి మాగంటి సునీత, బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిల నామినేషన్లు ఆమోదం పొందాయి. కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి పార్టీల మధ్యే ప్రధాన పోటీ నెలకొని ఉంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుండగా, 14న ఓట్ల లెక్కింపు జరపనున్నారు.

## వ్యూహంతో పని చేయాలి (మొదటి పేజీ తరువాయి)

సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లు కెటి.రామారావు,తన్నీరు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వి.శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుండడమంటే అన్ని రంగాలూ అభివృద్ధి దిశగా పయనించడమేనని, కానీ ఏ ఒక్క రంగమూ సరిగ్గా లేదన్నారు. పదేళ్ల పాటు పస్తులుండి పైసా పైసా కూడబెడితే రెండేళ్లు కాకముందే, దుర్మార్గ కాంగ్రెస్ మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఖతం పట్టించిందని ఆరోపించారు.అన్ని డివిజన్లలో క్లస్టర్లలో ప్రజలు బిఆర్‌ఎస్‌కు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, చివరి నిమిషం వరకు ప్రతి ఓటు పోలయ్యేలా ప్రయత్నించాలని సూచించారు. జూబ్లీహిల్స్ బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏగా మాగంటి గోపీ నాథ్ ఆ నియోజక వర్గ ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేయాలని సూచించారు. రెండేళ్లు గడవకముందే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజా వ్యతిరేకంగా మారిందని, ప్రభుత్వ వైఫల్యాలపైన ఒక చార్ట్ తయారు చేసుకుని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి విడమర్చి వివరించాలని పార్టీ శ్రేణులకు కెసిఆర్ దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ప్రచారంలో రౌడీ షీటర్లే ప్రచారంలో పాల్గొంటున్నారని, ఈ విషయాన్ని ఇప్పటికే జూబ్లీ హిల్స్ ప్రజలు గమనించారన్నారు. బిఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో రియల్ ఎస్టేట్‌లో తెలంగాణ రాష్ట్రం ముంబై , ఢిల్లీలతో పోటీ పడే పరిస్థితి ఉండేదని, హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని మొత్తానికే కుప్ప కూల్చారని ఆరోపించారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు గంటల తరబడి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, ఆయా శాఖలలో ఆదాయాన్ని ఎలా పెంచుకోవచ్చునో ఆలోచన చేసే వాళ్ళమని కెసిఆర్ అన్నారు . ఈ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పునరుద్ధరణ (మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించే ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇప్పటి వరకు సొరంగం తవ్వకానికి వాడిన టన్నెల్ బోరింగ్ మిషన్ కాకుండా అధునాతన డ్రిల్లింగ్ పద్ధతులను అనుసరించేందుకు కేబినెట్ అనుమతించింది. అంచనా వ్యయంలో ఎలాంటి మార్పు లేకుండా మిగిలిన పనులు కూడా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు ఏజెన్సీ ముందుకు వచ్చింది. అదే కాంట్రాక్టు కంపెనీకి సొరంగం తవ్వకం పూర్తి చేసే పనులు అప్పగించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగంలో రెండు వైపుల నుంచి ఇప్పటి వరకు 35 కిలో మీటర్ల సొరంగం తవ్వకం పూర్తయింది. ఫిబ్రవరి 22న జరిగిన దురదృష్టకర ప్రమాదంతో పనులు ఆగిపోగా మిగిలిన 9 కిలోమీటర్ల సొరంగ మార్గం తవ్వడానికి అటవీ, పర్యావరణ, వన్య ప్రాణులకు ఇబ్బంది లేకుండా అత్యాధునిక పరిజ్ఞానాన్ని వాడాలని కేబినెట్ ఆమోదించింది. 2028 జూన్ నాటికి ఎస్ ఎల్ బిసిని పూర్తి చేయాలని గడువుగా నిర్ణయించుకుంది. బిసి రిజర్వేషన్ల పై ఇప్పటికే హై కోర్ట్ మధ్యంతర తీర్పు, సుప్రీం కోర్టు తీర్పుల నేపథ్యంలో న్యాయ నిపుణుల సలహాలు సూచనల ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళ్లాల్సి ఉంటుందని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికలపై హైకోర్ట్‌లో ఉన్న ఒక పిటిషన్ నవంబర్ 3న విచారణకు రానుంది. ఆ రోజున హైకోర్టులో వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని, అందుకే నవంబర్ 7న మరోసారి కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం జరిగింది. ఆ రోజున రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని కేబినేట్ తీర్మానించింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని తొలిగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీ ప్రొరోగ్ అయినందున చట్ట సవరణకు గవర్నర్ ఆమోదంతో ఆర్డినెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని, ఆర్డినెన్స్ ప్రతిపాదన ఫైలును గవర్నర్ గారికి పంపించాలని మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను వేగంగా పూర్తి చేయాలని కేబినెట్ చర్చించింది. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎల్బీ నగర్ టిమ్స్, సనత్ నగర్ టిమ్స్, అల్వాల్ టిమ్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది.

రాష్ట్రంలో 1500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు రాష్ట్ర క్యాబినెట్ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఈ నిర్మాణలను ఎక్కడ చేపట్టాలనే దానిపై విద్యుత్ శాఖ తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించింది. రామగుండంలో 52 ఏళ్ల క్రితం నాటి రామగుండం థర్మల్ స్టేషన్ కాల పరిమితి ముగిసినందున దానిని తొలగించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రం లో ఇప్పుడున్న విద్యుత్తు అవసరాలు, రానున్న పదేండ్ల విద్యుత్తు డిమాండ్ అంచనాలకు అనుగుణంగా భవిష్యత్తు ప్రణాళిక తయారు చేయాలని విద్యుత్తు శాఖను కేబినేట్ ఆదేశించింది. అందుకు అవసరమైన విద్యుత్తు ఉత్పత్తికి అనుసరించాల్సిన వ్యూహాలను నివేదించాలని మంత్రివర్గం సూచించింది.

## ఐదు లక్షల మందికి ఉపాధి (మొదటి పేజీ తరువాయి)

ఇంటర్‌నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో మంత్రి శ్రీధర్‌బాబు తెలంగాణ రాష్ట్రంలోని రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు,అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణను 'గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్'గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను తెలిపారు. భౌగోళికంగా 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నప్పటికీ, దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉన్నదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 2024 2025లో తెలంగాణ జిఎస్‌డిపి వృద్ధి రేటు 8.2 శాతం కాగా, జాతీయ సగటు కేవలం 7.6 శాతం మాత్రమే ఉందన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం ఆర్థిక వ్యవస్థ విలువను ప్రస్తుతం ఉన్న 80 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకు త్వరలోనే 'కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ'ని అందుబాటులోకి తెస్తామన్నారు. తమ నినాదం 'మేడి ఇన్ ఇండియా కాద'ని 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ' అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

**అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్‌కు చోటు**

ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ సిబిఆర్‌ఈ రూపొందించిన 'గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025'లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్‌కు చోటు దక్కిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమేనని చెప్పారు. లైఫ్ సైన్సెస్ ఆఫీస్ లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు ఉండగా, 2024లో ఏకంగా నాలుగు రెట్లు పెరిగి, 2.4 మిలియన్ చదరపు అడుగులకు చేరిందన్నారు. లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ,యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్, ఇతర అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాబోయే 'బయోడిజిటల్' యుగానికి కావాల్సిన అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు.

**పెట్టుబడులు పెట్టండి...**

సెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్ అండ్ బయోసిమిలర్స్, ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్స్, మెడ్టెక్, ఏఐ ఆధారిత డిజిటల్ హెల్త్, ఎపిఐ బల్క్ మందుల డ్రగ్స్ ఉత్పత్తి,ఫార్మా ప్యాకేజింగ్, గ్లాస్ ట్యూబింగ్, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్ రీసెర్చ్, ఎఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, జీనోమిక్స్, గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్,అగ్రి బయోటెక్, యానిమల్ హెల్త్ తదిత ర రంగాల్లో తెలంగాణ లో అవకాశాలు పుష్కలం గా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందు కు రావాలని ఆస్ట్రేలియా కంపెనీలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ సదస్సు 'విక్టోరియా తెలంగాణ ఇన్నోవేషన్ కారిడార్' కు నాంది పలకాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విక్టోరియా రాష్ట్ర మంత్రులు రోస్ స్పెన్స్, డానీ పియర్సన్, ఆస్ బయోటెక్ ఛైర్మన్ డా. జేమ్స్ క్యాంప్బెల్, తెలంగాణ ఇన్వేస్ట్‌మెంట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సిఇఒ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్టే లక్ష్యం (మొదటి పేజీ తరువాయి)

గురించి కీలక ప్రసంగం చేశారు. సెంట్రల్ కమిటీ పొలిట్ బ్యూరో వర్కు రిపోర్టును జిన్‌పింగ్ ప్లీనరీ ముందుంచారు. ఈ వర్కు రిపోర్టుపై సభ్యులు క్షుణ్ణంగా చర్చించి తీర్మానాలు చేశారు. ఈ వార్షిక సమావేశాలు జీ జిన్‌పింగ్ (72) కీలక నాయకత్వాన్ని మరింత సుసంఘటితం చేశాయి. పార్టీ సర్వాధినేతగా, దేశాధ్యక్షుడుగా ఆయనను మరోసారి తిరుగులేని నాయకుడుగా నిలబెట్టాయి. మావో జెడాంగ్ తర్వాత దేశంలో మూడోసారి ఎన్నికైన తిరుగులేని నాయకుడు జిన్‌పింగ్ ఒక్కరే. అన్ని కాలాలలోనూ, ప్రపంచంలో ఎదురయ్యే ఒడిదొడుకులను తట్టుకుని నిలబడేవిధంగా స్థిరమైన దేశీయ మార్కెట్ నిర్మించడానికి, చెక్కు చెదరని గొప్ప స్వయం సమృద్ధి వ్యవస్థను సాధించడానికి ఉద్దేశించిన కొత్త పంచవర్ష ప్రణాళికను ప్లీనరీ ఆమోదించింది. విదేశీ టారిఫ్‌ల బెదిరింపులకు చెక్కుచెదరని ఒక ఆర్థిక వ్యవస్థ నిర్మించాలన్న ప్రణాళికకు సభ్యులు ఆమోద ముద్ర వేశారు. దీంతోపాటు సైనిక వ్యవస్థలో అగ్రశ్రేణి సైనికాధికారుల ప్రక్షాళన కార్యక్రమానికి జిన్‌పింగ్‌కు మద్దతు తెలియజేసింది. అవినీతి ఆరోపణలపై ఇటీవల తొమ్మిదిమంది అగ్రశ్రేణి సైనిక అధికారులను జిన్‌పింగ్ తొలగించారు. చైనా మిలిటరీలో రెండోస్థానంలో ఉన్న జనరల్‌ను తొలగించడాన్ని ప్లీనరీ సమర్థిస్తూ తీర్మానం చేసింది. ఆయనతోపాటు మరో ఎనిమిదిమంది అగ్రశ్రేణి అధికారులను కూడా సైన్యం నుండి, పార్టీ నుండి అవినీతి, క్రమశిక్షణ ఉల్లంఘన ఆరోపణలపై వెళ్ళగొట్టారు.

సైన్యంలో అవినీతి వ్యతిరేక,నిరోధక ఉన్నతాధికారిగా ఝూంగ్ షెంగ్‌మిన్‌ను ప్లీనరీ నియమించింది. సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సిఎంసి)లో వైస్–ఛైర్మన్‌గా ఝూంగ్ షెంగ్‌మిన్‌కు పదోన్నతి కల్పించారు. జనరల్ హే స్థానంలో ఈ నియామకం చేశారు. సిఎంసి సమావేశానికి జిన్‌పింగ్ అధ్యక్షత వహించారు. అదేవిధంగా జనరల్ ఝూంగ్ యూగ్జియా కూడా మరో వైస్–ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. 2012 డిసెంబరు లో జిన్‌పింగ్ సిపిసి నాయకుడుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత సైన్యంలో అనక పదుల సంఖ్యలో అవినీతి అధికారులను ఇప్పటివరకూ బహిష్కరించారు. ''ఈ ప్లీనరీ యావత్ పార్టీకి, మొత్తం సైన్యానికి, చైనా ప్రజలకు, తెగలు, వివిధ జాతులు, గ్రూపులన్నింటికీ ఒక పిలుపు ఇచ్చింది, జీ జిన్‌పింగ్ కేంద్ర బిందువుగా పార్టీ సెంట్రల్ కమిటీ చుట్టూ అందరూ సమీకృతం కావాలి, వారికి మరింత సన్నిహితంగా మద్దతు ఇవ్వాలి'' అని ప్లీనరీ అనంతరం విడుదలైన అధికారిక ప్రకటన పేర్కొంది. ''పార్టీలో ఉన్నవారంతా తప్పనిసరిగా కామ్రేడ్ జిన్‌పింగ్ కీలక స్థానాన్ని గుర్తించాలి, ఆయన పదవికున్న నిర్ణయాత్మకమైన ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలి, కొత్త శకంలో సామ్యవాద సిద్ధాంతం చైనా మూలస్వరూపం గా ఉన్నప్పటికీ, జిన్‌పింగ్ యావత్ పార్టీకి మార్గదర్శకపాత్రవహిస్తారు'' అని ప్రకటన పేర్కొంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి హాజరైన 370 మంది సభ్యులు ఈ ప్లీనరీ సమావేశాలలో పాల్గొన్నారు. 2022లో సెంట్రల్ కమిటీ ఎన్నికైనప్పటినుండీ ఈ వార్షిక సమావేశాలు జరగడం వరుసగా ఇది నాలుగోసారి. చైనా కమ్యూనిస్టుపార్టీలో 10 కోట్లమంది సభ్యులు (100 మిలియన్ సభ్య లు) ఉన్నారు. ఈ సభ్యులు నేషనల్ కాంగ్రెస్, సెంట్రల్ కమిటీ అనే అత్యున్నతమైన రెండు పార్టీ విభాగాలను ఈ సభ్యులుఎన్నుకుంటారు. ఇందులో నేషనల్ కాంగ్రెస్ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సమావేశం అవుతుంది. ఈ ఐదేళ్ళలోనూ సెంట్రల్ కమిటీ తన కార్యకలాపాలు నిర్వహిస్తుంది. దేశానికి సంబంధించిన కీలక నిర్ణయాలు చేసేందుకు ప్రతి సంవత్సరం ప్లీనరీ సమావేశాలు జరుగుతాయి. ప్రస్తుత సెంట్రల్‌కమిటీలో 200 మంది సభ్యులున్నారు. వీరంతా వివిధ రాష్ట్రాలకు చెందిన కమ్యూనిస్టు పార్టీ శాఖల నాయకులు. వీరిలో చాలా మంది గవర్నర్లు, మంత్రులు ఉంటారు.




# జనరల్
STATE & REGIONAL NEWS

## ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గోషామహల్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులను వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినా జెడ్‌చోంగ్తూ, ఎస్‌పిడిసిఎల్ ఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డిలతో కలిసి గురువారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా జరగాలన్నారు. తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## పసుపులో కుర్క్‌మిన్ అధికంగా ఉండే నూతన రకాల సాగును ప్రోత్సహించాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పసుపులో కుర్క్‌మిన్ అధికంగా ఉండే నూతన రకాలను సాగుచేసేలా రైతులకు ప్రోత్సాహం అందించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పసుపు బోర్డు కార్యదర్శి ఎన్.భవానీశ్రీ కోరారు. సచివాలయంలో గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పసుపు బోర్డ్ సెక్రెటరీ ఎన్.భవానీశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పసుపు ఉత్పాదకాల మార్కెటింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందిగా పసుపు బోర్డు కార్యదర్శికి సూచించారు. అదేవిధంగా ఆయిల్ పామ్‌లో అంతర పంటగా పసుపు సాగు చేసే అవకాశాల్ని పరిశీలించాలన్నారు. పసుపు ఉత్పత్తులకు ఫార్మా ఆయుర్వేద రంగంలో ఉన్న అవసరాల దృష్ట్యా బోర్డు ద్వారా మార్కెటింగ్ లింకేజీలు కల్పించాలని కోరారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అంతకు ముందు గత 6నెలులుగా పసుపు బోర్డు చేపట్టిన వివిధ కార్యక్రమాలను కార్యదర్శి భవానీశ్రీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వివరించారు. కోత అనంతరం ఉపయోగపడే పసుపు ఉడకబెట్టే యంత్రాలు, పాలిషర్స్, గ్రైండర్లు లాంటి వాటిని రైతులకు సరఫరా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. పసుపు రైతు ఉత్పత్తి సంఘాలను గుర్తించి వారికి రూ.23లక్షల వరకు రాయితీ కల్పించి, కోత అనంతరం పసుపులో అవసరమయ్యే పనిముట్లను, యంత్రాలను అందిస్తున్నట్లు తెలియచేసినట్లు కార్యదర్శి వివరించారు. ప్రస్తుతం పసుపును పౌడర్ రూపంలో ఐటిసి, పతంజలి తదితర కంపెనీలు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండ తూర్పు, మధ్యమ దేశాలకు సరఫరా చేసే ఒక ప్రముఖ కంపెనీ 10 ఎకరాల స్థలంలో ప్రాసెసింగ్ యూనిట్‌ను నిజామాబాద్‌లో ఏర్పాటుకు ముందుకు వచ్చిందని భవానీశ్రీ మంత్రి తుమ్మలకు తెలిపారు.



## టూరిజంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి




### చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** టూరిజం శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ టూరిజం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎంఎల్‌ఎ చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం చాడ వెంకటరెడ్డి నేతృత్వంలోని తెలంగాణ టూరిజం ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధి బృందం టూరిజం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరి క్రాంతి, ఈడి ఉపేందర్ రెడ్డి, జిఎం. మానవి జగన్‌లను కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని గతంలోనే సంస్థ యాజమాన్యాన్ని విన్నామించామన్నారు. అయినా నేటికి అమలు చేయకపోవడంతో మరోసారి అమలు చేయాలని గుర్తుచేశామని తెలిపారు. దీంతో యాజమాన్యం ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయలేమని, పెంచిన వేతనాలను ఈనెల నుంచే చెల్లించనున్నట్లు హామీఇచ్చారని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మౌలాలి, గోపి, నాజర్పల్లి, రాజయ్య, భగవాన్ దాసు, మాధురా రెడ్డి, మృదుల, నేత్ర, ఆలియా, రమాదేవి, చైతన్య, రమేశ్ బాబు, బల్వేర్ ప్రసాద్, సతీష్, మొజిద్, విజయ్, రాజుకుమార్, రవి, నాగరాజు, శ్రీధర్, యాదవ్, శ్రీశైలం, రషీద్ ఉన్నారు.

## 'జూబ్లీహిల్స్'లో సంక్షేమ పథకాలే గెలిపిస్తాయ్

### మేటి జిల్లాగా నిజామాబాద్‌ను తీర్చిదిద్దేందుకు కృషి
### టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 50వేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెచ్చిన సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన 22 కోట్ల 69 లక్షల 36వేల శంకుస్థాపన చేశారు. ఇటీవల పాత నేరస్తుడు రియాజ్ చేతిలో హత్య చేయబడ్డ సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని, ఎల్లవేళలా అండగా ఉంటామని హామీనిచ్చారు. అ నంతరం ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిజామాబాద్‌ను మేటి జిల్లాగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌కు కట్టుబడి ఉందని, బిసి రిజర్వేషన్లను ఆపింది బిఆర్ఎస్, బిజెపి పార్టీలేనన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ పెట్టి బిల్లు ఆపడంజరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తుందన్నారు. మొదటి సారి జిల్లాకు వచ్చినప్పుడు ఇంజనీరింగ్ కళాశాలతో పాటు వ్యవసాయ కళాశాల జిల్లాకు తీసుకురావటం జరిగిందన్నారు. షబ్బీర్‌అలీ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత కెటిఆర్ ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళుతాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్‌కు పాపం పండిందని ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటాడని చెప్పకనే చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల్లో జిల్లాకు రూ.518 కోట్లు కేటాయించడం జరిగిందని చెప్పారు. జిల్లాకు ముందుగా చెప్పినట్లుగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల తీసుకరావటంతో ముఖ్య పాత్ర పోషించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే గ్రూప్ వన్ గ్రూప్ టు ఉద్యోగాలు వచ్చాయని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రెండు కళాశాలలు తీసుకువచ్చిన సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు కుమార్‌గౌడ్‌ను ఘనంగాసన్మానించారు. సమావేశంలో నుడా చైర్మన్ కేశ వేణు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ పాల్గొన్నారు.

## పార్టీలపరంగా వీడొద్దు..

### బిసి నేతలకు ఎంపి ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** వివిధ రాజకీయ పార్టీల్లోని బిసి నేతలు పార్టీల పరంగా విడిపోకుండా బిసిల న్యాయమైన హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దామని బిసి జెఎసి చైర్మన్, ఎంపి ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఎలాంటి రాజకీయ ప్రయోజనాలకు ఆలోచించకుండా అన్ని పార్టీలు సైతం బిసిల డిమాండ్ల సాధనకు కృషిచేయాలని కోరారు. గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిసి బిల్లుకు ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లను ప్రత్యేకంగా కలిసి వినతిపత్రం అందజేసి, కేంద్రంపై ఒత్తిడి పెంచాలని కోరుతామన్నారు. బిసిల బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. ప్రధాని మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేతలు ఆదిశేషు, రాజు, వరప్రసాద్, చక్రధర్, సాయికుమార్, ఇప్పయ్య, బసవన్న, రాంబాబు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం చూపించిన అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా..

## నిరుద్యోగ యువత ఆశలు అడుగంటి పోయాయ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గత దశాబ్ద కాలంలో నిరుద్యోగ యువత కన్న కలలు కల్లలై పోయాయని, కొత్త ఉద్యోగాలను సృష్టించకపోగా, ఉద్యోగాల నియామక ప్రక్రియలో గత ప్రభుత్వం చూపించిన అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత ఆశలు అడుగంటిపోయాయని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తగా ఉద్యోగాలలో చేరే అధికారులు సామాన్య ప్రజలే లక్ష్యంగా సేవలు అందించాలని సూచించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ 2 నియామకాలలో ఎంపికైన స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్లుగా నియమితులైన 14 మంది అధికారులు హైదరాబాద్‌లోని సచివాలయంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన సబ్ రిజిస్ట్రర్లకు ఇండియన్ స్టాంప్ యాక్ట్ బుక్‌లను మంత్రి అందజేశారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన అరకొర ఉద్యోగ నియామక ప్రక్రియలలో చోటుచేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలు, అసమర్థ పరీక్షా నిర్వహణతో అర్హులైన యువతకు ఉద్యోగాలు రాని పరిస్థితి దాపురించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందుకే గత 20 నెలల పాలనా కాలంలో ఇప్పటి వరకు సుమారు 70 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కీలక ఖనిజ రంగంలో మరో ముందడుగు



### అరుదైన ఖనిజాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సంసిద్ధం
### త్వరలోనే పైలట్ ప్లాంట్ నిర్మాణం
### సిఎండి ఎన్.బలరామ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా కీలక ఖనిజ రంగంలో కూడా ప్రవేశించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ దిశగా మరో ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తించి ఉత్పత్తి చేయడానికి ఒక ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం కేంద్ర ప్రభుత్వ అధికారిక పరిశోధన సంస్థ నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎన్‌ఎఫ్‌టిడిసి)తో ఒప్పందం కుదుర్చుకుంది. కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఎన్‌ఎఫ్‌టిడిసి నుంచి ఎన్‌ఎఫ్‌డిసి డైరెక్టర్ బాలసుబ్రమణియన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ వివరాలను ఎన్.బలరామ్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను మరింత వేగవంతం చేస్తుందని, దీనిలో భాగంగా సింగరేణి ప్రాంతంలో లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని తెలుసుకోవడానికి, లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మకంగా ఒక ప్లాంట్‌ను కొత్తగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని ఎన్‌ఎఫ్‌టిడిసి సంస్థ నుంచి తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్‌లో సింగరేణి ఓవర్ బర్డెన్ మట్టిలో లభించే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌తో పాటు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్‌లోను, ఇతర వేస్ట్ మెటీరియల్స్‌లోను లభ్యమయ్యే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌ను గుర్తిస్తామని, ప్రయోగాత్మకంగా వీటిని ఉత్పత్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు టి.శ్రీనివాస్ (కో ఆర్డినేషన్, మార్కెటింగ్), రాందాస్ (బిజినెస్ డెవలప్‌మెంట్) శ్రీనివాసరావు (ఎక్స్ ప్లోరేషన్), ఎన్‌ఎఫ్‌టిడిసి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖకు అత్యుత్తమ ప్రతిభా పురస్కారం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన 'ఆది కర్మయోగి అభియాన్' జాతీయ సదస్సులో, తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా రాష్ట్ర ప్రతినిధులు జాతీయ అవార్డులు స్వీకరించారు. గిరిజన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు వి.సముజ్వల, సహాయ సంచాలకులు పద్మ పి.వి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని గురువారం కలిసి తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన పురస్కారాలు, నిర్వహించిన కార్యక్రమాలను ప్రతినిధి బృందం సిఎంకు వివరించింది. తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సమర్థవంతంగా అమలు చేసి, గిరిజన సంక్షేమానికి ఇతోధికంగా కృషి చేసిందని, ఇందుకు సంబంధిత అధికారులను సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

**తెలంగాణ రాష్ట్ర విజయాలు:**
పిఎం జన్మాన్ కార్యక్రమంలో తెలంగాణ దేశంలో టాప్ 3 రాష్ట్రాలలో ఒకటిగా నిలిచింది. ధర్తీ ఆబా జంజాతి గ్రామీణ ఉత్కర్ష్ అభియాన్‌లో సమాజ భాగస్వామ్యంలో దేశంలో 6వ స్థానంలో నిలిచింది. ఆది కర్మయోగి అభియాన్ లో ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలు, ఐటిడిఎలు భద్రాచలం, ఉట్నూర్ జాతీయ స్థాయి అవార్డులు పొందాయి.
ఉత్తమ శిక్షకులుగా పద్మ పివి, డాక్టర్ ఎ. కీర్తి, డాక్టర్ జి.నరేందర్ రెడ్డిలను కేంద్రం సత్కరించింది. ఈ గుర్తింపులు తెలంగాణలో గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఎలు, క్షేత్ర స్థాయి సిబ్బంది చేసిన కృషికి నిదర్శనం. సమగ్ర గిరిజన అభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, మరియు అంతర్శాఖ సమన్వయంలో రాష్ట్రం ఆదర్శ ప్రాయంగా నిలుస్తోందని వివరించారు.


ఫారం-6,
(ప్రాథమిక ప్రకటన)
(తెలంగాణ సవరణ చట్టం 2016 లోని చాప్టర్ III ఎ లోని 10ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)
తెలంగాణ ప్రభుత్వము,
రెవెన్యూ (భూ సేకరణ)శాఖ

గెజిట్ నెం. /97/2025 తేది: 18.10.2025
జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. G4/230/2025. తేది: 16.10.2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA), యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. A/111/2017, తేది: 08.10.2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాఘవపూర్ గ్రామములో విస్తీర్ణం **ఎ.11.17 గుంటల** భూమి ప్రజా ప్రయోజనార్థం బొల్లేపల్లి కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.
ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 28, ఇరిగేషన్ మరియు సి.ఏ.డి. (భూసేకరణ) డిపార్ట్‌మెంట్, తేది: 28.08.2025 ద్వారా బొల్లేపల్లి కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాది కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం- 2013 లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు చాప్టర్ - III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.
కావున, పైన తెలిపిన బొల్లేపల్లి కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం రాఘవపూర్ గ్రామములో విస్తీర్ణం **ఎ.11.17 గుంటల** భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

జిల్లా : యాదాద్రి భువనగిరి మండలం : బీబీనగర్ గ్రామం : రాఘవపూర్

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | [illegible] |
|---|---|---|---|---|
| 17 ఖుష్కీ / పట్టా 0.34 | తెలుగురు రాములు యాదవ్ | తెలుగురు రాములు యాదవ్ | 0.11 | - |
| | నక్క బాట | నక్క బాట | 0.02 | - |
| | పుష్పమ్మ భర్త స్వామి | పుష్పమ్మ భర్త స్వామి | 0.01 | - |
| | దొంతి రెడ్డి జగన్ మోహన్ రెడ్డి | దొంతి రెడ్డి జగన్ మోహన్ రెడ్డి | 0.20 | - |
| 16 ఖుష్కీ / పట్టా 0.36 | రాజ శేఖర్ యాదవ్ తండ్రి ముత్యాలు | రాజ శేఖర్ యాదవ్ తండ్రి ముత్యాలు | 0.07 | - |
| | గిల్కపల్లీ దండయ్య తండ్రి అంజయ్య | గిల్కపల్లీ దండయ్య తండ్రి అంజయ్య | 0.03 | - |
| | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 0.26 | - |
| 15 ఖుష్కీ / పట్టా 0.25 | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 0.25 | - |
| 21 ఖుష్కీ / పట్టా 0.05 | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 0.05 | - |
| 23 ఖుష్కీ / పట్టా 0.25 | యర్నాల్ కిష్టయ్య | యర్నాల్ కిష్టయ్య | 0.25 | - |
| | యర్నాల్ రాములు | యర్నాల్ రాములు | | |
| 22 ఖుష్కీ / పట్టా 1.07 | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 1.07 | - |
| 27 ఖుష్కీ / పట్టా 0.02 | గుర్తించ లేదు | గుర్తించ లేదు | 0.02 | - |
| 25 ఖుష్కీ / పట్టా 1.07 | అల్లమల్ల అంజయ్య తండ్రి నర్సయ్య | అల్లమల్ల అంజయ్య తండ్రి నర్సయ్య | 1.07 | - |
| | అల్లమల్ల చంద్రయ్య తండ్రి నర్సయ్య | అల్లమల్ల చంద్రయ్య తండ్రి నర్సయ్య | | |
| | అల్లమల్ల గణేష్ తండ్రి బాల మల్లేష్ | అల్లమల్ల గణేష్ తండ్రి బాల మల్లేష్ | | |
| | ఎంద్రాయి రాములు తండ్రి ఎల్లయ్య | ఎంద్రాయి రాములు తండ్రి ఎల్లయ్య | | |
| | ఎంద్రాయి ఎల్లయ్య తండ్రి మల్లయ్య | ఎంద్రాయి ఎల్లయ్య తండ్రి మల్లయ్య | | |
| 32 ఖుష్కీ / పట్టా 0.19 | పల్లా బాల్ రెడ్డి తండ్రి లక్ష్మి నరసింహ రెడ్డి | పల్లా బాల్ రెడ్డి తండ్రి లక్ష్మి నరసింహ రెడ్డి | 0.09 1/2 | - |
| | పల్లా జనార్దన్ రెడ్డి తండ్రి లక్ష్మి నరసింహ రెడ్డి | పల్లా జనార్దన్ రెడ్డి తండ్రి లక్ష్మి నరసింహ రెడ్డి | | |
| | పల్లా రంగా రెడ్డి తండ్రి లక్ష్మి నరసింహ రెడ్డి | పల్లా రంగా రెడ్డి తండ్రి లక్ష్మి నరసింహ రెడ్డి | | |
| | ఇటికల వాణి భర్త నాగి రెడ్డి | ఇటికల వాణి భర్త నాగి రెడ్డి | 0.09 1/2 | - |
| | కోతకాపు సుజాత భర్త శ్రీనివాస్ రెడ్డి | కోతకాపు సుజాత భర్త శ్రీనివాస్ రెడ్డి | | |
| 33 ఖుష్కీ / పట్టా 1.26 | ధర్మ బసవా రెడ్డి తండ్రి రాం రెడ్డి | ధర్మ బసవా రెడ్డి తండ్రి రాం రెడ్డి | 1.26 | - |
| 46 ఖుష్కీ / పట్టా 0.18 | నక్క భారత తండ్రి బసవా రెడ్డి | నక్క భారత తండ్రి బసవా రెడ్డి | 0.18 | - |
| | ధర్మ బసవా రెడ్డి తండ్రి రాం రెడ్డి | ధర్మ బసవా రెడ్డి తండ్రి రాం రెడ్డి | | |
| 48 ఖుష్కీ / పట్టా 0.05 | పల్లా యాది రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | పల్లా యాది రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | 0.05 | - |
| 72 ఖుష్కీ / పట్టా 1.07 | పల్లా యాది రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | పల్లా యాది రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి | 1.07 | - |
| | పల్లా ప్రభాకర్ రెడ్డి తండ్రి రాఘవరెడ్డి | పల్లా ప్రభాకర్ రెడ్డి తండ్రి రాఘవరెడ్డి | | |
| | బిట్ల ధర్మా రెడ్డి తండ్రి సీతా రాం రెడ్డి | బిట్ల ధర్మా రెడ్డి తండ్రి సీతా రాం రెడ్డి | | |
| | బిట్ల వీరా రెడ్డి తండ్రి సీతా రాం రెడ్డి | బిట్ల వీరా రెడ్డి తండ్రి సీతా రాం రెడ్డి | | |
| | బిట్ల మహిపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి | బిట్ల మహిపాల్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి | | |
| 70 ఖుష్కీ / పట్టా 0.18 | కందికట్ల రాజకిరణ్ రెడ్డి | కందికట్ల రాజకిరణ్ రెడ్డి | 0.18 | - |
| 71 ఖుష్కీ / ప్రభుత్వ భూమి 0.03 | ప్రభుత్వ భూమి | ప్రభుత్వ భూమి | 0.03 | - |
| 76 ఖుష్కీ / పట్టా 0.35 | కొమ్మిడి నర్సిరెడ్డి | కొమ్మిడి నర్సిరెడ్డి | 0.35 | - |
| 28 ఖుష్కీ / పట్టా 0.25 | మంగ శ్రీశైలం తండ్రి గంధయ్య | మంగ శ్రీశైలం తండ్రి గంధయ్య | 0.15 | - |
| | కొండకల్ల శివ కుమార్ తండ్రి అంజయ్య | కొండకల్ల శివ కుమార్ తండ్రి అంజయ్య | 0.10 | - |
| | | మొత్తము : | 11.17 | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్నిపొందే హక్కు ( తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిభందనలను అనుసరించి సంబధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.
భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియుప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/ తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.
సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలుగానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు/అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే.), ఆర్ అండ్ ఆర్, విభాగము-2 ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి
DIPR RO NO. 748/LA/PP/Advt/Pub/2025-26



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎల్.బి.నగర్ సర్కిల్-4
NIT No. 28/EEC-4/LBNR/GHMC/2025-26 షార్ట్ టెండర్ ప్రకటన తేది: 22.10.2025
పని పేరు: నిర్వహణ పనులు - 01 నెం.లు. అంచనా విలువ: రూ.0.99లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం: 23.10.2025న మ.03.00గం.ల నుండి 24.10.2025న మ.03.00గం.ల వరకు. అధికారి పేరు & చిరునామా: శ్రీ వి.కార్తీక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి. మొబైల్: 9701365519. మరిన్ని వివరాలకు https://tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 9592-PP/CL/ADVT/1/2025-26, Date: 23-10-2025



సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్, సౌత్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్
టెండర్ నోటీసు నం.07/2025-26
సంబంధిత అనుభవం ఉన్న అర్హత కలిగిన కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది. (1) 3&5వ RMU అన్ని తయారీలకు ఆస్మాన్‌ఘడ్, ఫలక్‌నుమా & మిరాలంలో వార్షిక & బ్రేక్‌డౌన్ నిర్వహణ. (2) TC ఫ్యూజ్ వైర్ 12SWG సరఫరా. (3) CBD-3లో ఎరక్షన్ 8 No.s HT 9.1 Mtrs PSCC. (4) కిషన్‌బాగ్ 11KVలో 11KV 3x185sqmm పెట్టాలి. (5) స్లాబ్ C-3కి వాటర్‌ప్రూఫింగ్. (6) C-9 DTR ఎర్తింగ్ 20 No.s CI పైపులతో పునరుద్ధరణ. (7) ఆస్మాన్‌ఘడ్ & సలీమ్ నగర్‌లో ట్రాఫిక్‌ను నివారించడానికి 33KV XLPE 3x400sqmm పెట్టాలి. (టెండర్ షెడ్యూల్ ధర రూ.590/- (వ్యక్తిగతంగా) మరియు రూ.650/- (ద్వారా పోస్ట్).
FAC/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, సౌత్ సర్కిల్, హైదరాబాద్.
DIPR R.O. No. : 9631-PP/CL/ADVT/1/2025-26, Date: 23-10-2025



ఫారం-7
(చట్టం - 30/2013 లోనిసెక్షన్ 19(1) లోని సబ్ రూల్ (1) రూల్ 25 ప్రకారం)
తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యు (భూసేకరణ) శాఖ
రూఢీ ప్రకటన

G1/2219/2025 తేది: 15.10.2025
ఫైల్ నెం. సి/55/2025 తేది: .10.2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, నార్కెట్‌పల్లి మండలం, పోతినేనిపల్లి గ్రామంలో విస్తీర్ణం ఎ. **4.18 1/2 గుంటల** పట్టా సర్వే నెం. 141, 137, 136, 135, 133 మరియు 35 ప్రజాప్రయోజనార్థం **ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో** భాగంగా కుడి ప్రధాన కాలువ యొక్క డి-6 యందు కిమీ. 2.420 నుండి కిమీ.3.400 వరకు మరియు డి-7 యందు కిమీ.4.250 నుండి కిమీ.4.315 వరకు కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినారు.
కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, నార్కెట్‌పల్లి మండలం, పోతినేనిపల్లి గ్రామంలో విస్తీర్ణం ఎ. **4.18 1/2 గుంటలు** భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం రూఢీ ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్
గ్రామం: పోతినేనిపల్లి మండలం: నార్కెట్‌పల్లి జిల్లా: నల్లగొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. భూమి స్వభావం ఖుష్కి/తరి పట్టా/ ప్రభుత్వ విస్తీర్ణం | భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం. | భూమిని కోల్పోయే రైతు పేరు తండ్రి / భర్త పేరు | ప్రదేశముపై ఉన్న చెట్లు/ నిర్మాణములో ఉన్న ఇతరములు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| | డి-6 యందు కిమీ.2.420 నుండి కిమీ.3.400 | | | |
| 1 | 141 ఖుష్కి / పట్టా 0.10 1/2 | 0.10 1/2 | కొండ పద్మ భర్త లక్ష్మ య్య | -- |
| 2 | 137 ఖుష్కి / పట్టా 1.05 | 0.09 1/4 | కొండ లక్ష్మ య్య తండ్రి గోపయ్య | -- |
| 3 | | 0.24 1/4 | కొండ లక్ష్మ య్య తండ్రి గోపయ్య | 4- తాటి చెట్లు |
| 4 | | 0.11 1/2 | కొండ లక్ష్మ య్య తండ్రి గోపయ్య | -- |
| 5 | 136 ఖుష్కి / పట్టా 0.38 | 0.32 | బక్కతట్ల యాదయ్య తండ్రి చంద్రయ్య | -- |
| 6 | | 0.06 | బక్కతట్ల లింగయ్య తండ్రి చంద్రయ్య | -- |
| 7 | 135 ఖుష్కి / పట్టా 0.29 | 0.13 | బక్కతట్ల యాదయ్య తండ్రి చంద్రయ్య | -- |
| 8 | | 0.16 | కొండ లక్ష్మ య్య తండ్రి గోపయ్య | -- |
| 9 | 133 ఖుష్కి / పట్టా 1.01 | 1.01 | కొండ లక్ష్మ య్య తండ్రి గోపయ్య | -- |
| | విస్తీర్ణం: ఎ. 4.03 1/2 గు. లు | | | |
| | డి-7 యందు కిమీ.4.250 నుండి కిమీ.4.315 | | | |
| 10 | 35 ఖుష్కి / పట్టా 0.15 | 0.15 | ప్రభుత్వ భూమి | -- |
| | మొత్తం విస్తీర్ణం ఎ.4.18 1/2 గు.లు | | | |

ప్రతిపాదిత భూమి భూసేకరణ చట్టము, 2013 నెం. 30/2013 లోని సెక్షన్ 15 ప్రకారం సంబంధిత భూ యజమానుల నుండి ముసాయిద నోటిఫికేషన్ పై ప్రతిపాదిత భూ సేకరణ విషయములో అభ్యంతరముల స్వీకరణ మరియు తగిన విచారణ తదుపరి సెక్షన్ 19/1 ప్రకారం డిక్లరేషన్ జారిచేయనైనది. ఇట్టి భూ సేకరణ వలన ఎవరు ప్రభావితము కాలేదు, నిర్వాసితులు కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరం లేదు.
ప్రతిపాదిత భూ సేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో, లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
పై విషయములో తెలపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాన్ ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టర్, యూనిట్-2, నల్లగొండ కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, ఆర్&ఆర్&ఎల్.ఏ, విభాగము -2, నల్లగొండ.
సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నల్లగొండ
సం/- జిల్లా కలెక్టర్, నల్లగొండ
DIPR RO NO. 754/LA/PP/Advt/Pub/2025-26

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య

**ప్రజాపక్షం/గుండాల;** ధాన్యం కొనుగోళ్ళను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య కోరారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గుండాల మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని ప్రభుత్వం, అధికారులు త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అన్నారు. అకాల వర్షాల వలన రైతులు పండించిన వరి పంట వర్షానికి తడిసి మొలకెత్తి, రంగు మారే పరిస్థితులు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకొని ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేసి రైతులకు మద్దతు ధరను అందించి, మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యాన్నికి మద్దతు ధరను అందిస్తూ రైతులు కేంద్రాలకు ధాన్యాన్ని విక్రయించిన 48 గంటల్లో డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సమీకృత గురుకుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి కేటాయించిన స్థలంలో సరిహద్దులు నిర్ధారించి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె మండలంలోని జప్తివీరప్ప గూడెం గ్రామంలో గల సర్వే నెం.214లో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి ప్రతిపాదించగా మొత్తం 25 ఎకరాల స్థలంలో పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టేందుకు సరిహద్దులను నిర్ధారించి మ్యాప్‌తో సహా పంపించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్ ఉన్నారు.



## పురుగుల మందుతాగి రైతు మృతి



**ప్రజాపక్షం/చండూరు** : చండూరు మండలంలో పురుగుల మందు తాగి రైతు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కస్తాల గ్రామ పంచాయితీ మెందువారిగూడెంకు చెందిన నంద్యాల నర్సిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి వయస్సు (48) వృత్తిరిత్య వ్యవసాయం చేసేవాడు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో ఆసించినంత పంట చేతికి రాకపోవడం , పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ మనస్థాపం చెందిన రైతు నర్సిరెడ్డి బుధవారం పత్తి చేనుకు ఉపయోగించే పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే చనిపోయినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు నంద్యాల కిరణ్ కుమార్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేయనైనదని చండూరు ఎస్ఐ ఎన్. వెంకన్న తెలిపారు.

## వేతనాల చెల్లింపులో జాప్యం

ఏరియా ఆసుపత్రి కార్మిక టెండర్లు సత్వరమే చేపట్టాలి- సయిద్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఏరియా ఆసుపత్రి కార్మిక టెండర్లను సత్వరమే చేపట్టాలని ఏరియా ఆసుపత్రి యూనియన్ గౌరవ అధ్యక్షుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయిద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం టెండర్లు, వేతన పెంపుకు చర్యలు చేపట్టాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస సమరద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల కాంట్రాక్ట్ కాలపరిమితి ముగిసినందున వెంటనే కొత్త టెండర్లను పిలిచి వేతనం రూ.26వేల ఇప్పించాలన్నారు. కాంట్రాక్టర్ కాలపరిమితి ముగిసినందున వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందని, తక్షణమే టెండర్లు పిలవాలన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట జానిమియా, పద్మ, శ్రీనయ్య, వెంకటమ్మ, నాగమణి, మహేష్, అంజయ్య, స్వప్న పాల్గొన్నారు.

## నైపుణ్య రంగాలల్లో విజయం సాధించాలి

సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె.నరసింహ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** యువత నైపుణ్యం ఉన్న రంగాలల్లో విజయం సాధించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 25వ తేదీన హుజూర్‌నగర్‌లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను జరుగుతున్న ఏర్పాట్లను గురువారం ఎస్పీ పరిశీలించారు. పోలీస్‌బందోబస్తు,పోలీస్ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మెగా జాబ్ మేళాలో 20 వేలకు పైగా యువతీ,యువకులు పాల్గొనే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నామని ఎస్‌పి తెలిపారు. సమయం సమీపిస్తున్నందున భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మెగాజాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులకు సరైన మార్గాన్ని పోలీస్ సిబ్బంది చూపించాలన్నారు. 250 కంపెనీలతో నిర్వహిస్తున్న ఈ మెగాజాబ్‌మేళాను అర్హత కల్గిన ప్రతిఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,డిఎస్‌పిలు ప్రసన్న కుమార్,రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు చరమందరాజు, రామకృష్ణారెడ్డి,ప్రతాప్ లింగం, ఎస్ఐలు మోహన్ బాబు,నరేష్,రవీందర్,బాబు,కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగంలో రాణించినప్పడే గుర్తింపు

**ప్రజాపక్షం/చండూరు:** రాష్ట్ర స్థాయి ఉడ్ బాల్ అండ్ క్రికెట్ అసోసియేషన్ తెలంగాణ ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన క్రీడా పోటీలలో చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మరియానికేతన్ పాఠశాల విద్యార్థులు ఉడ్ బాల్ అండ్ క్రికెట్‌లో తమ సత్తా చాటడంతో స్కూల్ యాజమన్యం ,పాఠశాల ఉపాధ్యాయులు అట్టి విద్యార్థులను బుధవారం పాఠశాలలో అభినందించారు. ఉడ్‌బాల్ పోటీలలో మూడు బంగారు పతకాలు, మూడు రజత పథకాలు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించారని అన్నారు. క్రికెట్ టీం లెవన్ పోటీలలో టీం కెప్టెన్ జక్కలి సాయిరాం యాదవ్ , జట్టు సభ్యులను పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత, ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిటి గణేష్ , విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ. 5లక్షల చెక్కు అందజేత

**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** తల్లి,తండ్రి,సోదరుడిని కోల్పోయి అనాథగా మిగిలిపోయిన మండలంలోని ఆగమోత్కూరుకు చెందిన బాలిక నిత్యకు అండగా ఉంటామని,ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. గురువారం ఆమె వేములపల్లి మండల కార్యాలయంలో చేపట్టిన ఆధునికీకరణ పనుల పరిశీలన నిమిత్తం వచ్చారు,కాగా ఆగమోత్కూరుకు చెందిన తండ్రి, కొడుకులు పున్న సాంబయ్య,శివమణిలు గణేష్ నిమజ్జనం సందర్భంగా వేములపల్లి వద్ద ఉన్న కాలువలోకి దిగి ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతు కాగా ఇదివరకే తల్లిని కోల్పోయిన చిన్నారి నిత్య తండ్రి, సోదరున్ని కూడా కోల్పోవడంతో అనాథగా మిగిలిపోయింది. విషయం తెలిసిన జిల్లా కలెక్టర్ చిన్నారి నిత్యకు అండగా నిలిచే క్రమంలో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో నిత్యకు రూ. 5 లక్షల చెక్కును అందించి ధైర్యం చెప్పారు. వారి వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,వేములపల్లి,మాడుగులపల్లి తహసిల్దార్లు హేమలత,సరోజ పావని,డిప్యూటీ తహసిల్దార్ తదితరులు ఉన్నారు.



# రైతులకు ఇబ్బందుల్లేకుండా పత్తి కొనుగోలు

రాష్ట్ర వ్యవసాయ,పశుసంవర్థక శాఖ డైరెక్టర్ బి. గోపి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** కాటన్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పత్తి కొనుగోలు చేసేలా చూడాలని, కిసాన్ కపాస్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి గోపి సూచించారు. గురువారం ఆయన సూర్యాపేట మండలం బాలెంలలోని మంజిత్ కాటన్ ఫ్యాక్టరీని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్‌తో కలిసి సందర్శించారు. మాయిశ్చర్ మిషన్ ద్వారా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సంవత్సరం సిసిఐ నూతన పద్ధతిలో పత్తి కొనుగోలు చేయాలని సూచనలు చేసిందని, కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని రైతులు పత్తిని విక్రయించుకోవాలని కోరారు. కిసాన్ కపాస్ యాప్ ద్వారా గ్రామాల వారీగా రైతులు ఎలా స్లాబ్ బుక్ చేసుకోవాలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని, జిల్లాలోని పత్తి రైతులు అందరు చరవాణి నంబర్లు అప్‌డేట్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ పాల్గొన్నారు.

### పత్తి రైతుల చరవాణి నంబర్లు అప్‌డేట్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** పత్తి రైతుల చరవాణి నంబర్లు అప్‌డేట్ చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ,పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి తెలిపారు. గురువారం ఆయన నార్కెట్ పల్లి మండలం, చౌడంపల్లి వద్ద ఉన్న వరమహాలక్ష్మి జిన్నింగ్ మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సందర్శించారు. అనంతరం జిల్లాలో ఈ వానాకాలం పత్తి ఉత్పత్తి, జిన్నింగ్ మిల్లులు, అమ్మకాలు, తదితర విషయాలను ముందుగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల పత్తి రైతులు ఉన్నారని, నల్లగొండ జిల్లాలో 2.77 లక్షల మంది పత్తి రైతులున్నట్లు సమాచారం ఉందని డైరెక్టర్ తెలిపారు. అయితే పత్తి అమ్మకాలకు ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉన్నందున తప్పనిసరిగా పత్తి రైతుల చరవాణి నంబర్లు అప్డేట్ చేయాల్సి ఉందని అన్నారు. చరవాణి అప్డేట్ చేసిన రైతు ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలన్నింటిని ఆటోమేటిక్‌గా సాఫ్ట్‌వేర్‌లో అప్‌డేట్ అయ్యే విధంగా సీసీఐ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన వరమహాలక్ష్మి కాటన్ మిల్లుకు పత్తి తీసుకువచ్చిన రైతులతో ముఖాముఖి మాట్లాడారు. తేమ, నాణ్యత పరిశీలించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రైతులు నాణ్యత ప్రమాణాలతో పత్తిని మిల్లులకు తీసుకురావాలని, నాణ్యత ప్రమాణాల విషయమై సిసిఐ లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ ఆదనపు కలెక్టర్ నారాయణ అమిత్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే మందుల సామేల్

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు వెలుగుపల్లి గ్రామంలో సబ్‌హెల్త్ సెంటర్లకు భూమి పూజ కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి నిద్ర పట్టడం లేదన్నారు. తుంగతుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జక్కి శ్రీకర్ అండర్ 14 రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన సందర్భంగా అభినందించారు. అనంతరం తుంగతుర్తి మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజతో పాటు నూతన సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడిపాటి నర్సయ్య, గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ వెంకన్న, రాంబాబు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మెగాజాబ్ మేళా లో యువత భారీ ఎత్తున పాల్గొని సువర్ణ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. ఈనెల 25న హుజూర్‌నగర్‌లోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్‌లో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీల వారిగా స్టాల్స్ కేటాయింపుల వివరాలను అందజేయాలని సింగరేణి ప్రతినిధి చందర్‌ను కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద అభ్యర్థులు ఎక్కువగా నిలబడకుండా రంగాల వారిగా ఎక్కువ కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని,డిగ్రీ కళాశాల,మార్కెట్‌యార్డు,స్వర్ణవేదిక ఫంక్షన్‌హాల్ పక్కన ఉన్న వెంచర్‌లను పరిశీలించి పార్కింగ్ ఏర్పాటు చేసి కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ కౌంటర్‌ల వద్ద,బోజనాల కౌంటర్‌ల వద్ద ఎవరికీ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చూసుకోవాలని కోదాడ ఆర్‌డీఓ సూర్యనారాయణకు సూచించారు. జాబ్‌మేళా ప్రాంగణానికి అప్రోచ్ రోడ్లు వేయాలని,మొబైల్ టాయి లెట్స్, అభ్యర్థుల సౌకర్యార్థం జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని,ఒకవేళ వర్షం కురిసిన వాటర్ ప్రూఫ్ టెంట్లను జాబ్ మేళా ప్రాంగణం,స్వర్ణవేదిక ఫంక్షన్‌హాల్ ప్రాంగణం,పార్కింగ్ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్,ఆర్‌డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, డిఎస్‌పి ప్రసన్నకుమార్,సింగరేణి ప్రతినిధి చందర్,జిల్లా ఉపాధి కల్పనాధికారి శంకర్,జిఎం ఇండస్ట్రీస్ సీతారాం నాయక్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి,సర్వోత్తం రెడ్డి, కొప్పుల వేణారెడ్డి,చింతల లక్ష్మీ నారాయణ రెడ్డి,దొంగరి వెంకటేశ్వర్లు,గెల్లి రవి,తన్నీరు మల్లిఖార్జున్,పోతు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళ హత్యకేసు నిందితుల అరెస్టు

డిఎస్‌పి ప్రసన్న కుమార్ వెల్లడి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఈనెల 21వ తేదీన ఆత్మకూర్(ఎస్) మండల ఏపూర్ గ్రామంలో జరిగిన కొరివి బిక్షమమ్మ హత్యకేసును చేదించి, ఐదుగురి నింధితులను అరెస్టు చేసినట్లు సూర్యాపేట డివిజన్ డిఎస్‌పి ప్రసన్న కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఏపూర్ గ్రామానికి చెందిన కొరివి బిక్షమమ్మ (40) గత మూడు సంవత్సరాలుగా వేరే గ్రామానికి చెందిన వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకొని ఎన్నిమార్లు హెచ్చరించిన తీరు మార్చుకోకపోవడంతో కుటుంబ సభ్యులే కోపం పెంచుకున్నట్లు తెలిపారు. భర్త కొరివి మల్లయ్య తన భార్య ప్రవర్తన వల్ల చిన్న కొడుకుకు సంబంధాలు రావటం లేదని, గ్రామంలో పరువుపోతుందని బావించి తన యొక్క ఇద్దరు కొడుకులు ప్రవీణ్, భరత్, తన అన్న కొడుకు కొరివి మహేష్, అతని స్నేహితులు వంశీ, జనార్ధన్‌లు పథకం ప్రకారం తేది.21.10.2025న హత్య చేశారన్నారు. ముందుగా అనుకున్న ప్రకారం కొరివి బిక్షమమ్మ ఒంటరిగా రావడం చూసి జనార్ధ్ బైక్‌తో అడ్డగించి మహేష్, వంశీలు కారులో వచ్చి కత్తితో గొంతు కోసి, ఛాతి మీద పొడిచి పారిపోయినట్లు వివరించారు. విచారణలో భాగంగా బిక్షమమ్మ భర్త కొరివి మల్లయ్యను విచారించగా నేరం అంగీకరించినట్లు చెప్పారు. కొరివి మహేష్ పరారీలో ఉండగా మిగిలిన నింధితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి ఒక కారు, బైక్, స్కూటి, ఆటో, 5 మొబైల్ ఫోన్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. నింధితులను కోర్టుకు హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఈ కేసులో బాగా పనిచేసిన సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్ఐ శ్రీకాంత్, ఆత్మకూర్(ఎస్), చివ్వెంల సిబ్బందిని డిఎస్‌పి అభినందించారు.

# కొనుగోలు కేంద్రాలలో లారీలు సిద్ధంగా ఉండాలి



నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు ధాన్యాన్ని తరలించేందుకు లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం మండలం పరిధిలోని ,చౌడంపల్లి,నెమ్మాని శివారులలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,ఐ కె పి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, అమ్మిన ధాన్యం, లారీలు, సామాగ్రి, సౌకర్యాల వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత దాన్యం వచ్చిందని కనుక్కోగా వర్షం కారణంగా ప్రతిరోజు మిల్లులకు ధాన్యం పంపలేకపోతున్నామని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని,వర్షం తగ్గినప్పుడు సరైన తేమ శాతంతో ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు పంపించేందుకు లారీ కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలని, నాణ్యత ప్రమాణాలతో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే పంపించాలని, అదేవిధంగా మరుసటి రోజు, రాబోయే వారం రోజుల్లో మిల్లులకు పంపే ధాన్యాన్ని అంచనా వేసి లారీలను ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్,పౌర సరఫరాల డి ఎం గోపికృష్ణ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైతులు అధైర్యపడొద్దు

**ప్రజాపక్షం/మోతె :** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామాలలో చేను చలక సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఎవరు అధైర్యపడవద్దని వర్షాలు వస్తున్నాయని బెంగ అవసరంలేదన్నారు. కొనుగోలు కేంద్రాలలో టార్పాలు కప్పుకొని ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఈఓ మోహన్ రావు, నాయకులు మధుసూదన్ రెడ్డి, వెలుగు వీరన్న, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఉన్నత స్థాయికి విద్యే ఏకైక మార్గం

ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం



**ప్రజాపక్షం/ కోదాడ :** విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థానాలు అధిరోహించేందుకు విద్య ఏకైక మార్గమని అందుకు కష్టపడి చదువుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ అన్నారు. గురువారం మునగాల మండల పరిధి మాధవరం మండల పరిషత్ ప్రాథిమికోన్నత పాఠశాల, అంగన్‌వాడి సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసి, అనంతరం 7వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు పాఠ్యంశాలు సరిగా చదవకపోవడం, హోమ్ నోటు బుక్స్‌లో సరిగా రాయకపోవడాన్ని గమనించి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల, ఉపాధ్యాయుల పరితీరు, విద్యార్థుల ఫలితాలపై నివేదిక ఇవ్వాలని సెల్‌ఫోన్ ద్వారా డి.ఈ.ఓను ఆదేశించారు. విద్యార్థుల మాతృభాష తెలుగు చదవడం, రాయడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ప్రతి రోజు తెలుగు, ఇంగ్లీషు ఒక పేజి చదవాలని, రెండు పేజీలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని రెండు నెలల తరువాత పాఠశాలకు వస్తానాని ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీషు పాఠ్యంశాలపై పట్టు సాధించాలన్నారు. అనంతరం ఒకటవ తరగతి విద్యార్థులు అంకెలు చదివి వినిపించారు. తమ పేరు, తల్లిదండ్రుల పేర్లు, ఊరు, మండలం పేర్లు అడిగి తెలుసుకుని మంచి హుసార్‌గా ఉన్నారని అభినందించారు. అనంతరం అంగన్‌వాడి చిన్నారులతో ముచ్చటించి ఆట, పాటలతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు మురళికృష్ణ, మణెమ్మ, అంగన్‌వాడి టీచర్లు అనిత, సదాలక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు: ఎస్‌పి

**ప్రజాపక్షం/నల్లగొండ :** ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా ప్రతి రోజు ఎక్కడో ఒక చోట సైబర్ నేరాల జరుగుతున్నాయని,వాటి వలలో పడకుండా అనవసరమైన యాప్ లను డౌన్లోడ్ చేసుకోవద్దని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ సూచించారు.ఈ నెల 21 నుంచి 31 వరకు నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా గురువారం అమరవీరుల త్యాగాలను, స్మరిస్తూ నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ సిబ్బంది నిర్వహించే విధులు,విది నిర్వహణలో సంఘవిద్రోహక శక్తులు ఎదురైనప్పుడు ఉపయోగించే ఆయుధాలు, విఐపిల పర్యటన సమయంలో వారి భద్రతా రిత్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బాంబ్ డిటెక్టర్ పరికరాలు, పోలీస్ డాగ్స్ వాటి పనీతీరును, నేరాలు,దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను కనిపెట్టే విషయంలో కావలిసిన క్లూస్ ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, మహిళ భద్రత పైన షీటీమ్,భరోసా,కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన టెస్టింగ్ కిట్ లతో తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు,సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రమేష్, నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి,ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాస్, సిఐలు రాఘవరావు, రాము, మహా లక్ష్మయ్య, కరుణాకర్,రాజశేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు,సంతోష్,శ్రీను,సూరప్ప నాయుడు,ఆర్.యస్.ఐ లు కళ్యాణ్ రాజ్, రాజీవ్,సాయిరాం, సంతోష్, అశోక్,శ్రావణి,మమత,సిబ్బంది, విద్యార్ధిని,విద్యార్థులు పాల్గొన్నారు.

**నేరాల అదుపుకు ప్రత్యేక దృష్టి సారించాలి**

జిల్లాలో జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ పోలీసు అధికారులకు సూచించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయం పోలీసు అధికారులతో నిర్వహించిన నెల వారి నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ పాల్గొని జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలు, కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను అదికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పిమాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు అక్రమగంజాయి, జూదం,పీడీఎస్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.





# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఢిల్లీలో భారీ ఎన్‌కౌంటర్.. నలుగురు గ్యాంగ్‌స్టర్లు హతం

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బిహార్‌కు చెందిన నలుగురు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లు హతమయ్యారు. హతుల్లో గ్యాంగ్‌లీడర్ రంజన్ పాఠక్ సైతం ఉన్నారు. ఈ మేరకు ఢిల్లీ పోలీస్ ఉన్నతాధికారులు గురువారం వెల్లడించారు. గురువారం తెల్లవారుజామునఢిల్లీపోలీస్ క్రైమ్ బ్రాంచ్‌తోపాటు బిహార్ పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో భాగంగా ఎన్‌కౌంటర్ జరిగింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరగనున్నాయి. ఎన్నికలకు ముందు వీరంతా భారీ కుట్రకు ప్రణాళికలు సిద్ధం చేసిన్నట్లు వార్తలు వెల్లువెత్తాయి. అలాంటి వేళ వీరంతా హతం కావడం గమనార్హం. ఇక ఈ గ్యాంగ్‌స్టర్ల ముఠా కదలికపై న్యూఢిల్లీలోని క్రైమ్ బ్రాంచ్ పోలీసులకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. గ్యాంగ్‌స్టర్లు రంజన్ పాఠక్, బిమ్లేష్ మహతో,మనీష్‌పాఠక్,అమన్ ఠాకూర్‌గా గుర్తించారు. నలుగురిలో ముగ్గురు బిహార్‌లోని సీతామర్హికి చెందిన వారని కాగా. ఒకరు మాత్రం ఢిల్లీకి చెందిన వారు. ఈ నలుగురిపై అనేక క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

## ఆసియన్–భారత్ శిఖరాగ్ర సమావేశంలో
# వర్చువల్‌గా ప్రధాని మోదీ



**మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంకు ఫోన్‌కాల్ చేసిన మోదీ**

**మోదీ నిర్ణయాన్ని గౌరవిస్తున్నానని అన్వర్ దీపావళి శుభాకాంక్షలు వెల్లడి**

**న్యూఢిల్లీ :** మలేషియాలో వచ్చే వారం జరిగే ఆసియన్‌భారత్ శిఖరాగ్ర సమావేశంలో వర్చువల్‌గా పాల్గొంటానని గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంకు ఆయన ఈ విషయాన్ని ఒక ఫోన్ కాల్‌లో తెలియజేశారు. నా ప్రియమైన స్నేహితుడు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో హృదయపూర్వక సంభాషణ జరిగింది. మలేషియాలో జరుగనున్న శిఖరాగ్ర సమావేశానికి మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో ఆయనకు అభినందనలు తెలియజేశాను. 'జరుగబోయే సమావేశం విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపాను' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక 'ఎక్స్' పోస్ట్‌లో ఈ విషయాన్ని తెలియజేశారు. 'ఆసియన్‌భారత్ శిఖరాగ్ర సమావేశంలో చేరడానికి, ఆసియన్‌భారత్ సమగ్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి నిరీక్షిస్తున్నాను' అని మోదీ వివరించారు. ఆసియన్ సమావేశాలు అక్టోబర్ నుండి జరుగనున్నాయి. మలేషియా ఈ గ్రూఉలో సంభాషణ భాగస్వాములైన అనేక దేశాలతో పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఆహ్వానించింది. అక్టోబర్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తం ట్రంప్ కౌలాలంపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. ఆసియన్‌భారత్ సంబంధాలు 1992లో రంగాలవారీ భాగస్వామ్యం ఏర్పాటుతో సంభాషణ సంబంధాలు ప్రారంభమయ్యాయి. ఇది డిసెంబర్ 1995లో పూర్తి సంభాషణ భాగస్వామ్యంగా, 2002లో శిఖరాగ్రస్థాయి భాగస్వామ్యంగా మారింది. ఈ అనుబంధాలు 2012లో వ్యూహాత్మకభాగస్వామ్యంగాఎదిగాయి.10 మంది సభ్యదేశాలతో ప్రాతినిథ్యం వహిస్తున్న ఆసియన్‌లోఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పైన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, బ్రునే, వియత్నాం, లావోస్, మయన్మార్, కాంబోడియా దేశాలు ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంఆసియన్ మధ్య సంబంధాలు గణనీయంగా పెరుగుతున్నాయి. వాణిజ్యం మరియు పెట్టుబడితో పాటు రక్షణ రంగంలో సహకారంపై దృష్టి సారించాయి.

### మోదీ తరపున మలేషియాకు... విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పయనం

ఆసియన్‌భారత్ వార్షిక శిఖరాగ్ర సమావేశానికి మోదీ హాజరుకాకపోవడం వెనక షెడ్యూలింగ్ సమస్యలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంకు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఫోన్‌కాల్ చేసి ఈ విషయాన్ని తెలియజేశారు. అక్టోబరు 26నుండి 28వరకు కౌలాలంపూర్‌లో ఆసియన్ శిఖరాగ్ర సమావేశం, సంబంధిత సమావేశాలు జరుగనున్నాయి. ప్రధాని మోదీ గత ఏడాది ఆసియన్‌భారత్ శిఖరాగ్ర సమావేశం మరియు తూర్పు ఆసియన్ శిఖరాగ్ర సమావేశాలకు నాయకత్వం వహించిన విషయం తెలిసిందే. కాగా, అక్టోబర్ 27న కౌలాలంపూర్‌లో జరిగే 20 వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి మోదీ తరపున విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్ తరపున పాల్గొనేందుకు వెళ్తున్నట్లు ఒక అధికారిక ప్రకటన తెలిపింది.దీపావళి పండుగను ఇంకా జరుపుకుంటున్నందున భారత్‌ఆసియన్ శిఖరాగ్ర సమావేశానికి ఆన్‌లైన్‌లో వర్చువల్‌గా హాజరవుతానని భారత ప్రధాని మోదీ తనకు ఫోన్‌కాల్ చేసి చెప్పారని మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం చెప్పారు. 'నేను ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తున్నాను. ప్రధాని మోదీ సహా భారత ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను' అని మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం చెప్పారు. ఇదిలా ఉంటే అక్టోబరు 26న జరిగే 22వ ఆసియన్‌భారత్ శిఖరాగ్ర సమావేశానికి ప్రధానమంత్రి మోదీ వర్చువల్‌గా హాజరవుతారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారికంగా తెలిపింది.

### ట్రంప్ చేతికి చిక్కుకోవడం ఇష్టం లేకే ప్రధాని డుమ్మా : జైరాం రమేష్ ఎద్దేవా

ఆసియన్ శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకాకుండా వర్చువల్‌గాపాల్గొనడానికిసిద్ధంగా ఉండటాన్ని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని ఎద్దేవా చేసింది. ప్రధాని మోదీ మలేషియా శిఖరాగ్ర సమావేశానికి వెళ్లకపోవడానికి కారణం అక్కడి సమావేశంలో డొనాల్డ్ ట్రంప్‌చేతికి చిక్కుకోవడంఇష్టంలేకనే' అని పేర్కొం ది. కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఇన్‌చార్జి కమ్యునికేషన్స్ జైరాం రమేష్ గురువారం తన 'ఎక్స్' పోస్ట్ ద్వారా ఈ విషయమై స్పందించారు. సోషల్ మీడియాలోఅమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ప్రశంసిస్తూ సందేశాలు పోస్ట్ చేయడం ఒక విషయమైతే, ఆపరేషన్ సిందూర్‌ను 53సార్లు ఆపివేసినట్లు, రష్యా నుండి చమురు కొనుగోలును నిలిపివేస్తామని 5 సార్లు హామీ ఇచ్చిందని చెప్పిన వ్యక్తితో శారీరకంగా సహజీవనం చేయడం మీ ప్రధానమంత్రికి 'చాలా ప్రమాదకరం' అని జైరామ్ రమేష్ ఎద్దేవా చేశారు. మోదీ మలేషియా శిఖరాగ్ర సమావేశానికి హాజరు విషయమై 'చాలా కాలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మోదీ కౌలాలంపూర్‌కు వెళ్తారా? లేదా? అనే విషయమై ఇప్పటి వరకూ సందేహాలు చాలానే ఉన్నాయి' అని రమేష్ చెప్పారు. ఇప్పుడు ప్రధానమంత్రి వెళ్లరని ఖచ్చితంగా అనిపిస్తోందని అన్నారు. 'ప్రపంచ నాయకులను కౌగిలించుకుని వారితో ఫోటో తీయించుకోవడానికి, తనకు తాను స్వయం శైలి విశ్వగురుగా చెప్పుకోవడానికి అవకాశాలనుకోల్పోవడమేదీనిఅర్థం'అని తెలిపారు. 'బచ్ కే రెహ్నా రే బాబా, బచ్ కే రెహ్నా రే' అనే పాత పాట హిట్ బాలీవుడ్ నంబర్‌ను ప్రధానమంత్రి గుర్తుచేసుకుంటుండవచ్చు' అని ఎద్దేవా చేశారు.

# న్యూజిలాండ్‌లో మెగా సమ్మె

**మెరుగైన వేతనాల కోసం లక్షమంది ప్రదర్శన**




**ఆక్లాండ్:**న్యూజిలాండ్‌లో లక్షమంది ప్రభుత్వ రంగ ఉద్యోగులు సమ్మెకు దిగారు. మరింత మెరుగైన వేతనాలు ఇవ్వాలని, తమ పని పరిస్థితులను మెరుగుపరచాలని, జీవన విలువలను పెంపొందించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యోగులు వీధుల్లోకి వచ్చారు. విద్యా,వైద్య రంగాలలో మార్పులు తీసుకురావాలని, భారీ ఎత్తున నిధులు కేటాయించి ఆధునిక మార్పులు తీసుకురావాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతిపెద్ద నగరం ఆక్లాండ్‌లో గురువారం ఉదయం నర్సులు, ఉపాధ్యాయులుసహా ఇతర ప్రభుత్వ రంగ ఉద్యోగులు దాదాపు లక్షమంది భారీ ప్రదర్శన చేశారని పోలీసులు చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన వేతనాలు ఇవ్వాలని, అన్ని విభాగాలకు వనరులు సమకూర్చాలని, కొత్త మార్పులతో మౌలిక సదుపాయాలు పెంచాలని కోరుతూ దేశంలో ఇంతకు ముందు ఎన్నడూలేని రీతిలో భారీ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా దేశంలో స్కూళ్ళు, ఇతర ప్రభుత్వ విభాగాలు మూతపడ్డాయి. ఒక సర్వే ప్రకారం దేశంలో 65 శాతం ప్రజలు ఈ సమ్మెకు పూర్తి మద్దతు తెలియజేశారు. ప్రతిపక్షపార్టీలన్నీ ఈ మెగా సమ్మెకు పూర్తి మద్దతు తెలియజేశాయి. కార్మిక నాయకుడు హిస్ హాప్కిన్స్ మాట్లాడుతూ, ఈ సమ్మెకు ప్రధానమంత్రి నేరుగా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ మెగా సమ్మెలో వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు భాగస్వాములయ్యారు. 60,000 మంది స్కూలు టీచర్లు, 40,000 మంది నర్సులు, మరో 15,000 మంది ప్రభుత్వరంగ ఉద్యోగ కార్మికులు ఈ పాల్గొన్నారు. దేశరాజధాని వెల్లింగ్టన్ వంటి పలు ప్రాంతాలలో ఉద్యోగుల ప్రదర్శనలకు వాతావరణం,ప్రకృతి అనుకూలించకపోయినప్పటికీ వేలాదిమంది పలుచోట్ల వీధుల్లో గుమిగూడారు. అనేక నగరాలు,పట్టణాలలో వందలు, వేలుగా చిన్న చిన్న ప్రదర్శనలు జరిపారు. ఆరోగ్య రంగంలో పరిస్థితులు మెరుగుపడేవరకూ దేశంలో రోగులు చనిపోకుండా, లేదా వారికి ఎలాంటి హానీ కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆక్లాండ్‌లో జరిగిన మెగా ర్యాలీలో పాల్గొన్న ఒక నర్సు బెక్స్ కెల్సే అన్నారు. సమాజ నిర్మాణంకోసం ఉపయోగపడే ప్రధాన రంగాలలో పెట్టుబడులు పెంచాలని, వాటిల్లో కోతలు పెట్టవద్దని తాము కోరుతున్నామన్నారు. సెకండరీ స్కూల్ టీచర్ పాల్ స్టీవెన్స్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో విద్యారంగాన్ని వదిలివెళ్ళిపోతున్నారని, కొందరు ప్రత్యామ్నాయ ఉపాధి వెతుక్కుంటూ ఇతర దేశాలకు వెళ్ళిపోతున్నారని, విద్యారంగం ఒక విలువైన వ్యవస్థగా ప్రభుత్వం రూపుదిద్దడంలేదని విమర్శించారు. రాజకీయ నాయకులు తమవంతు బాధ్యతలు నిర్వహించాలని ఆయన అన్నారు. కీలకమైన ప్రభుత్వరంగ వ్యవస్థలకు నిధులు ఇవ్వకుండా పస్తులు పెడుతున్నారని విమర్శించారు. దేశంలో కూటమి ప్రభుత్వంతో అన్ని ప్రభుత్వ విభాగాలకు చెందిన వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు చర్చలు జరిపిన అనంతరం ఎటూపాలుపోక ఈ ఉమ్మడి సమ్మె చేపట్టారు.మా ఆసుపత్రిలో రోగులకు భద్రత కొరవడిందని, తాము వారి ప్రాణాలపట్ల ఎంతో భయపడుతున్నామని ఒక నర్సు చెప్పారు.

## వికాసానికి, వినాశనానికి మధ్య పోరు

**బిహార్ ఎన్నికల ప్రచారంలో జెపి నడ్డా**



**పాట్నా :** బిహార్ ఎన్నికలను ఎన్‌డిఎ 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్నపోరుగా బిజెపి జాతీ య అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జెపి నడ్డా అభివర్ణించారు. భాగస్వామ్య పక్షాలను అంతంచేసే పరాన్నజీవి పార్టీగా ఆయన కాం గ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్‌జెడి.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం) లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. తాను పాట్నాలోనే పుట్టానని, బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని చెప్పారు. ఆర్‌జెడి చీకటి యుగం గురించి తనకు తెలుసని నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్‌జెడి ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయని విమర్శించారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తుందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యంకాని హామీలు ఇస్తున్నారని బిజెపి ఎంపి, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. '2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరమవుతాయి. రాష్ట్ర మొత్తం బడ్జెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారు?' అని ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్‌జెడి తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

# 'అలంద'లో ఓట్ చోరీ యత్నం

**ఓట్ల తొలగింపునకు ప్రతి ఓటుకూ రూ.80 చెల్లింపు**

**ఈ కుంభకోణంలో ఆరుగురు అనుమానితులను గుర్తించిన సిట్**



**బెంగళూరు :** కర్ణాటకలోని అలంద నియోజకవర్గంలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 'ఓటు చోరీ' ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు జరుపుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఓట్లను తొలగించడానికి ప్రయత్నాలు జరిగాయని తేల్చింది. ఈ కుంభకోణంలో పాల్గొన్న ఆరుగురు అనుమానితులను గుర్తించింది. విజయవంతంగా తొలగించబడిన ప్రతి ఓటుకు, అనుమానితులకు రూ. 80 చెల్లించినట్లు క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్‌లోని ఉన్నత వర్గాలు పిటిఐకి తెలిపాయి. 6,994 ఓట్లను తొలగించాలని అభ్యర్థనలు వచ్చాయని, కానీ కొన్ని నిజమైన కేసులు మినహాయిస్తే ఇతర అభ్యర్థనలు బోగస్ అని అన్నారు. అలంద ఉత్తర కర్ణాటకలోని కలబురగిలో ఉన్నది. ఇది కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్వస్థలం. ఈ నియోజకవర్గంలో సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే బిఆర్ పాటిల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాటిల్, ఖర్గే కుమారుడు, మంత్రి, చిత్తాపూర్ ఎమ్మెల్యే ప్రియాంక్ ఖర్గే ఓట్ల తొలగింపు ప్రయత్నాలను గుర్తించి కర్ణాటక ప్రధాన ఎన్నికల అధికారిని అప్రమత్తం చేశారు. దళితులు, మైనారిటీలతో కూడిన 6,994 కాంగ్రెస్ ఓట్లను తొలగించడానికి దరఖాస్తులు దాఖలు అయ్యాయని పాటిల్ తెలిపారు. అయితే సిఇఒ యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశించిన తర్వాత తొలగింపు నిలిపివేయబడిందన్నారు. ఇటీవల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ న్యూఢిల్లీలో విలేకరుల సమావేశం నిర్వహించి ఓట్ల చోరీ ఎలా జరుగుతుందో వివరిస్తూ అలందను ఉదాహరణగా చూపించిన విషయం విదితమే. అయితే అన్ని ఓట్లను తొలగించి ఉంటే తాను కచ్చితంగా ఎన్నికల్లో ఓడిపోయేవాడినని పాటిల్ వాపోయారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి సుభాష్ గుత్తేదార్ (బిజెపి)పై దాదాపు 10,000 ఓట్ల తేడాతో ఆయన గెలిచారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కర్ణాటక ప్రభుత్వం 'ఓట్ల దొంగతనం'పై దర్యాప్తు చేయడానికి సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి సిఐడిలో అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.కె. సింగ్ నేతృత్వం వహిస్తున్నారు. 'అలందలో ఓట్లను తొలగించడానికి ప్రయత్నాలు జరిగాయి. మేము దాదాపు 30 మందిని ప్రశ్నించాము. వారిలో ఐదు నుండి ఆరుగురు బలమైన అనుమానితులు. వారిని అరెస్టు చేయవచ్చు' అని సిఐడిలోని ఒక ఉన్నతాధికారి గురువారం పిటిఐకి తెలిపారు. ఇతర చోట్ల ఇలాంటి ప్రయత్నాలు జరిగే అవకాశాన్ని తోసిపుచ్చనప్పటికీ, ఫిర్యాదు అలంద నియోజకవర్గానికి సంబంధించినది కాబట్టి తాము ఈ నియోజకవర్గంపై దృష్టి పెడుతున్నట్లు ఆయన చెప్పారు. సిఐడి వర్గాల సమాచారం ప్రకారం ఆరుగురు అనుమానితులు ఒక డేటా సెంటర్‌తో సంబంధం కలిగి ఉన్నారని, ఓట్లను తొలగించడానికి వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్‌ను తయారు చేశారని తెలుస్తోంది. వివరాల ఆధారంగా సిట్ అనుమానితులతో అనుసంధానించబడిన ప్రాంగణాలపై దాడి చేసింది. సుభాష్ గుత్తేదార్, అతని కుమారులు హర్షానంద, సంతోష్ గుత్తేదార్, వారి చార్టర్డ్ అకౌంటెంట్ ప్రాంగణాలపై కూడా దాడి చేశారు. ఈ క్రమంలో సుభాష్ గుత్తేదార్ ఇంటి సమీపంలో కాలిపోయిన ఓటరు రికార్డులను కూడా సిట్ కనుగొన్నది. అయితే దీపావళి పండగ ఉన్నందున తన ఇంట్లోని హౌస్ కీపింగ్ సిబ్బంది అన్ని వ్యర్థ పదార్థాలను తగలబెట్టారని గుత్తేదార్ విలేకరులతో అన్నారు.

## బిజెపికి గుణపాఠం తప్పదు : కాంగ్రెస్

**న్యూఢిల్లీ :** 'ఓట్ల దొంగతనం' ప్రజాస్వామ్యంపై, పేదల హక్కులపై ప్రత్యక్ష దాడి అని కాంగ్రెస్ మండిపడింది. ప్రజలు బిజెపి ఉద్దేశాలను అర్థం చేసుకున్నందున కఠినమైన గుణపాఠం చెబుతారని పేర్కొంది. కర్ణాటక సిట్ రాష్ట్రంలోని అలంద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఓట్ల దొంగతనానికి పాల్పడినట్లు ఆరోపణలపై దర్యాప్తు జరిపి ఆరుగురు నిందితులను గుర్తించడంతో కాంగ్రెస్ స్పందించింది. అలంద్ స్థానం నుండి ఓటరును తొలగించడానికి రూ. 80 చెల్లించినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఆధారాలు కనుగొనడంతో ఒక పెద్ద కుంభకోణం వెలుగులోకి వచ్చిందని కాంగ్రెస్ ఎక్స్‌లో పేర్కొంది. కర్ణాటక సిట్ దర్యాప్తులో 'ఓట్ల దొంగతనం' కుంభకోణంలో 6,018 మంది ఓటర్ల పేర్లను తొలగించడానికి నకిలీ దరఖాస్తులు దాఖలు చేయబడ్డాయని, దీనికి మొత్తం 4.8 లక్షల రూపాయలు చెల్లించబడిందని తేలిందని ఆ పార్టీ ఆరోపించింది. 'ఈ 'ఓటు దొంగతనం బహిర్గతం కేవలం ఒక అసెంబ్లీ స్థానానికి సంబంధించినది. బిజెపి ఎక్కడ క్రమబద్ధంగా 'ఓటు దొంగతనం' చేసిందో ఇంకా బయటకు రాలేదు. కాషాయ పార్టీ చేసిన ఈ 'ఓటు దొంగతనం' ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి. పేదలు, అణగారిన వర్గాల హక్కులు లాక్కుంటున్నారు. వారి గొంతులను అణచివేస్తున్నారు' కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. బిజెపి ఓటు దొంగతనం, ఎన్నికల్లో మోసానికి సంబంధించిన నిజం ఇప్పుడు యావత్ దేశం ముందు ఉందని, ప్రజలు వారి ఉద్దేశాలను అర్థం చేసుకున్నారని, వారికి కఠినమైన గుణపాఠం నేర్పుతారని హిందీలో కాంగ్రెస్ పోస్టు చేసింది. ఈ పోస్ట్‌లో 'ఓటు చోర్, గద్దీ చోడ్ (ఓటు దొంగలు, సింహాసనాన్ని ఖాళీ చేయండి!) అనే ప్రచార నినాదాన్ని ఉపయోగించింది. 'ఒక ఓటు తొలగించడం వల్ల కలిగే ఖర్చు 80 రూపాయలు. ఇది బిజెపి, ఎన్నికల కమిషన్ ఆట' అని ఆరోపించింది.

## శబరిమల ఆలయ మాజీ అధికారి అరెస్టు

**న్యూఢిల్లీ :** శబరిమల ఆలయంలో వెలుగు చూసిన బంగారం అవకతవకలపై దృష్టిసారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) బుధవారం ఆలయ మాజీ అధికారి మురారి బాబును అదుపులోకి తీసుకుంది. గురువారం ఆయన బంధువులకు ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేసింది.మురారిబాబును కలుసుకునేందుకు కూడా వారిని అనుమతించింది. త్వరలో సిట్ మురారి బాబును మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచి ఆయన కస్టడీ కోరనుంది. శబరిమల గర్భగుడి పక్కన ఉన్న ద్వారాపాలకులు, ఆలయ ద్వారాలపై ఏర్పాటుచేసిన బంగారు తాపడాలు బరువు తగ్గిన విషయం ప్రస్తుతం కేరళలో కలకలం రేపుతోంది. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం రంగంలోకి దిగింది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాని నిందితుడిగా ఉన్న ఉన్నికృష్ణన్‌ను సిట్ అరెస్టు చేసింది. బంగారు పూతతో ఉన్న ఆ రాగితాపడాలకు మరమ్మతుల పనులను స్పాన్సర్ చేసేందుకు ఉన్నికృష్ణన్ 2019లో ముందుకొచ్చారు. వాటిని తొలగించే సమయంలో బరువు 42.8 కిలోలుగా ఉంది. తాపడాల మరమ్మతుల తరువాత తూచి చూడగా బరువు 38.28 కేజీలుగా తేలింది. ఈ అంశం వివాదాస్పదంగా మారింది. ఈ కేసుకు సంబంధించి అప్పట్లో విచారణ జరిపిన ట్రావెన్‌కోర్ దేవశ్వమ్ బోర్డు (టిడిబి).. అవకతవకలు జరిగాయని తేల్చింది.

## దేశ ప్రజల రక్షణకు ఐక్యపోరు

**సిటియు–ఎస్‌కెఎం పిలుపు**

**న్యూఢిల్లీ:** దేశాన్ని, ప్రజలను కాపాడుకునేందుకు ఐక్య పోరులో భాగస్వాములు కావాలని అన్ని వర్గాల ప్రజలకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కేంద్ర కార్మిక సంఘాల (సిటియు) ఉమ్మడిగా పిలుపునిచ్చాయి. నవంబరు 26న దేశవ్యాప్తంగా ఆందోళనలకు సమాయత్వం కావాలని సూచించాయి. రాష్ట్రపతికి ఉద్దేశించిన తమ సమస్యలు, డిమాండ్ల పత్రాలను సంబంధిత అధికారులకు అన్ని రాష్ట్రాల్లో, జిల్లా కేంద్రాల్లో అందజేయాలని తెలిపింది. కార్పొరేట్ అనుకూల, కార్మికుల వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికకర్షక ఐక్య పోరు కొనసాగుతుందని గురువారం విడుదలైన ఉమ్మడి ప్రకటన వెల్లడించింది. ఈనెల 18న జరిగిన ఉమ్మడి సమావేశంలో ఈ మేరకు నిర్ణయించినట్లు పేర్కొంది. లౌకిక ప్రజాస్వామ్యం పరిరక్షణకు, కేంద్ర ప్రభుత్వ అణచివేతకక్షసాధింపు పాలనా విధానానికి వ్యతిరేక ప్రచారం అత్యవసరమని సమావేశం నిర్ణయించినట్లు తెలిపింది. అంతర్జాతీయ ఆర్థిక రాజధాని ప్రయోజనాల కోసం దేశ రైతులు, కార్మికులు, చిరు వ్యాపారుల ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం పణంగా పెట్టేస్తోందని దుయ్యబట్టింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో పాలన సాగిస్తున్నారని విమర్శించింది. ప్రజా రంగ వ్యవస్థలో కొత్త నేరాలు జరుగుతున్నాయని, ప్రైవేటు ఆధిపత్యం పెరుగుతోందని పేర్కొంది. విద్యుత్ సవరణ బిల్లు 2025, ముసాయిదా కార్మిక విధానం, నాలుగు లేబర్ కోడ్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి, రాష్ట్ర యంత్రాంగాల ద్వారా రైతుల భూములు లాక్కునే ప్రయత్నాలను ప్రతిఘటించాలని సిటియులు ఎస్‌కెఎం ఉమ్మడిగా పిలుపునిచ్చాయి. భవిష్యత్ ఉద్యమాల కోసం పటిష్ఠ చర్యలుకార్యాచరణ అవసరమని పేర్కొన్నాయి.

## ఎస్‌యువి లోయలో పడి ముగ్గురు మృతి

**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లోని టెహ్రీ జిల్లాలో కారు లోతైన లోయలో పడి ముగ్గురు వ్యక్తులు మరణించగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు గురువారం తెలిపారు. బుధవారం రాత్రి ఐదుగురు వ్యక్తులు శ్యామ్‌పూర్‌లోని ఘూడి మెచక్ నుండి నైకి వివాహ వేడుకకు హాజరవడానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్‌ఎఫ్) బృందం సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసుల సహకారంతో, రాత్రంతా సహాయ, రక్షణ చర్యలను ప్రారంభించింది. ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారని, తీవ్రంగా గాయపడిన ఇద్దరిని రక్షించి ఆసుపత్రికి తరలించారని ఎస్‌డిఆర్‌ఎఫ్ తెలిపింది. మరణించిన వారిని విమల్ కండియల్ (31), రాహుల్ కలుడా (23), ఆశిష్ కలుడా (26)గా గుర్తించారు, నిఖిల్ రామోలా (21), తనూజ్ పుండిర్ (26) ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. బాధితులందరూ రిషికేశ్‌లోని శ్యామ్‌పూర్ ప్రాంత నివాసితులు అని వారు తెలిపారు.

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 824 OF 2024**

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant

VERSUS

**K.CHANDU & OTHERS** ......Opponents

1. Kathi Chandu S/O Ramesh Aged About 22 Years Occ:Pvt Employe. R/O. H.No.1-163, Thimmampeta, Duggondi, Warangal.
2. Kathi Ramesh S/O Ramulu Aged About 41 Years Occ: Painting Worker R/O. H.No.1- 163, Thimmampeta, Duggondi, Warangal.
3. Kathi Ravi S/O Swamy Aged About 35Years Occ: Police Constable R/O. H.No.1- 159, Thimmampet, Duggondi, Warangal.

5.Gaddala Prasad S/O Rama Chandraiah Aged About 35 Years Occ: LD Computer at MORF-Chelpur. R/O. H.No.5-215/6, Kankara Road, Mahabubabad.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 321 OF 2025**

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant

VERSUS

**N.KUMAR SWAMY & OTHERS** ......Opponents

1. Nagishetti Kumaraswamy S/O Veeramallu Aged About 54 Years Occ:Business. R/O. H.No.11-18-574/102, Vivekananda Colony, Road No.7, Kashibugga, Warangal.
2. Nunavath Penyta S/O Lachya Aged About 46 Years Occ:Teacher ZPHS. R/O. H.No. 2-61/2, Muthyalamma Thanda, Rajapet, Narsampet.
3. Gugulothu Bhojya S/O Peeka Aged About 46 Years Occ:Teacher MPPS-Pathathanda. Narayanapuram. R/O. H.No. 5-3-25, Venkateshwara Bazar,Mahabubabad.
4. Mohd.Jaffer Ali S/O Mohd.Abdul Ali Aged About 47 Years Occ: Supervisior (Agriculture Market Committe) Kesamdram. R/O. H.No. 16-11-423,Chinthal, Warangal.
5. Nagishetti Gnaneshwari W/O Kumaraswamy Aged About 43 Years Occ: Business. R/O. H.No.11-18-574/102, Vivekananda Colony, Road No.7, Kashibugga, Warangal.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on.**07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

**CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 513 OF 2024**

Between:

**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant

VERSUS

**Y.SUNITHA & OTHERS** ....Opponents

1. Yatelli Sunitha W/O David Raj Aged About 42 Years, Occ: House Wife.R/O H.No.2-1- 56, Beet Bazar, Jangaon.
2. Yatelli David Raj S/O.Abel Aged About 57 Years, Occu:Sr.Asst TSNPDCL. R/O. H.No. 2- 1-56, Beet Bazar, Jangaon.
3. Bhagirthi Metturam S/O.Komuraiah Aged About 48 Years, Occu:Sub-Engineer TSNPDCL. R/O.H.No.5-2-118, Ambedkar Nagar, Jangaon.
4. Bathini Thirupathi S/O.Laxminarsaiah Aged About 44 Years, Occu: Jr.Asst TSNPDCL. R/O.H.No.4-71/1,Adavikeshvapur, Jangaon.
5. Marri Veeraramaiah S/O.Anthaiah Aged About 56 Years, Occu:Business. R/O.H.No.1-10- 54, Grain Market Road, Jangaon.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear person at **11-00 a.m** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 517 OF 2024**

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant

VERSUS

**Y.SUNITHA & OTHERS** ......Opponents

1. Yatelli Sunitha W/O David Raj Aged About 42 Years, Occ: House Wife.R/O H.No.2-1-56,Beet Bazar, Jangaon.
2. Yatelli David Raj S/O.Abel Aged About 57 Years, Occu:Sr.Asst TSNPDCL. R/O.H.No. 2- 1-56,Beet Bazar, Jangaon.
3. Ponnoju Rambrahma Chary S/O.Somanadham, Aged About 57 Years, Occu: Sr.Asst TSNPDCL. R/0. H.No.2-4-1247/4/50/4, Lashkar Singaram, Hanamkonda.
4. Yatelli Kistaiah S/O.Mallaiah Aged About 46 Years, Occu: Jr.Asst TSNPDCL. R/O. H.No.Post & Mdl:Tharigoppula, Jangaon.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in -person at **11-00 a.m** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 818 OF 2024**

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant

VERSUS

**K.KIRAN KUMAR & OTHERS** ....Opponents

1. Kemsathi Kirankumar S/O Ramulu Aged About 32 Years Occ:Jr.Asst.TTWUR Jr.College, Eturunagaram. R/O. H.No. 12-425, Akulavari Ghanpur, Eturunagaram.
2. Koram Gowramma W/O Sanyasi Aged About 54 Years Occ:Kitchen Helper TTWUR Jr.College, Eturunagaram.R/O. H.No. 12-502, Akulavari Ghanpur, Eturunagaram.
3. Kuthati Narsaiah S/O Ramulu Aged About 35 Years Occ:Lab.Asst.TTWUR Jr.College, Eturunagaram .R/O. H.No.9-13/1,ST Colony, Shayampet, Warangal.
4. Thorrem Bakkaiah S/O Laxmaiah Aged About 59 Years Occ: Kitchen Helper TTWUR Jr.College, Eturunagaram. R/O. H.No. 12-452, Akulavari Ghanpur, Eturunagaram

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.

**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

ప్రజాపక్షం
శుక్రవారం, 24 అక్టోబరు

# ప్రమాద ఘంటికలు

ఇటీవల తలెత్తుతున్న పరిణామాలు రాష్ట్ర ప్రభుత్వం, అధికార కాంగ్రెస్ పార్టీలను ఇరకాటం లోకి నెట్టేస్తున్నాయి. మంత్రులు, కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు, మాజీలు, బంధువర్గం బహిరంగ వాచాలత్వం ఇబ్బందులను సృష్టిస్తుంది. కొత్తగా ప్రవేశపెట్టిన కొన్ని సంక్షేమ పథకాలు సత్ఫలితాలిస్తున్న, పరిపాలన గాడిలో పడుతున్నదనుకుంటున్న సమయంలో ఇలాంటి ఘటనలు ప్రభుత్వం ప్రతిష్ఠను మసకబారుస్తున్నాయి. ప్రతిపక్షాలకు చేజేతులా అస్త్రం అందిస్తున్నట్లుగా ఉంది. తాజాగా అఖిలభారత సర్వీసుల సీనియర్ అధికారి సయ్యద్ ముర్తజా రిజ్వీ పదేళ్ళ సర్వీసు మిగిలి ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకోవడం అధికార, రాజకీయ వర్గాలలో కలకలాన్ని రేపింది. ఆయన రెవెన్యూ (వాణిజ్య పన్నులు, ఆబ్కారీ) శాఖ ముఖ్య కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. విఆర్‌ఎస్ దరఖాస్తును ఆమోదిస్తూ ఈ నెలాఖరుకు రిటైరయ్యేందుకు అనుమతి లభించింది. కొద్ది మాసాలుగా ఆబ్కారీ శాఖ మంత్రితో పొసగక పోవడమే ఈ చర్యకు దారితీసినట్లుగా వార్తలు వస్తున్నాయి. రిజ్వీ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని ఒక సీనియర్ మంత్రి కోరినా ఆయన మనసు మార్చుకోలేదని వినికిడి. మరోవైపు సంబంధిత శాఖ మంత్రి విఆర్‌ఎస్‌ను తిరస్కరించి, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసినట్లు ప్రచారం సాగుతోంది. ఇది తీవ్రమైన అంశమే. ఒక విధంగా రాజకీయ పరిపాలన వర్గానికి, కార్యనిర్వాహక వర్గానికి మధ్య అగాధాన్ని ఎత్తి చూపుతుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తొలినాళ్ళలో, గత బిఆర్‌ఎస్ హయాంలో పాతుకపోయిన సీనియర్ అధికారులు ఉద్దేశపూర్వకంగా పట్టుచిక్కకుండా వ్యవహరించడం బహిరంగ రహస్యమే. నెమ్మదిగా అలాంటి వారిని గుర్తించి, వారు సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న స్థానాల నుంచి కదిలించారు. క్రమంగా పాలన కుదురుకున్న తరుణంలో ప్రభుత్వానికి చికాకు కలిగించే ఘటనలు సంభవిస్తున్నాయి. మంత్రులు పొన్నం ప్రభాకర్, జి.వివేక్‌లు, అడ్లూరి లక్ష్మ ణ్ మధ్య సాగిన బహిరంగ వాగ్బాణాలు రాష్ట్ర ప్రజలు ముక్కున వేలేసుకునేలా చేసాయి. అది సద్దుమణిగిందని అనుకుంటుండగానే మరో మంత్రి కొండా సురేఖ ఒఎస్‌డి వ్యవహారం అధికార పార్టీ అంతర్గత రాజకీయాలను వెడెక్కించాయి. మంత్రి కుమార్తె నేరుగా ముఖ్యమంత్రి, సీనియర్ మంత్రి మీదనే ఆరోపణలను ఎక్కుపెట్టడంతో చర్చనీయాంశమైంది. అంతకుముందు సమ్మక్క సారలమ్మ జాతర టెండర్‌ల అంశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, ఇన్‌చార్జి మంత్రి మధ్య సమన్వయలోపం తెరపైకి వచ్చింది. ఇవన్నీ ప్రజల్లోకి తప్పుడు సంకేతాలను మోసుకెళ్ళాయి. ఈ ఘటనలలో పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అనేకమార్లు జోక్యం చేసుకోవడం, సీనియర్ మంత్రుల తెరవెనుక చర్చలు, మంత్రులు ముఖ్యమంత్రిని కలవడంతో ఇప్పటికైతే వ్యవహారం చల్లారినట్లుగా కనపడుతుంది.

మరోవైపు, తనకు మాటిచ్చి మంత్రి పదవి ఇవ్వలేదనే ఆవేదనతో ఉన్న ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తరచూ చేస్తున్న వ్యాఖ్యలు ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దీనికి తోడు మరో ఎంఎల్‌ఏ అనిరుధ్ రెడ్డి ప్రకటనలు ఇరుకునపెడుతున్నాయి. రెండు, మూడు రోజుల క్రితం మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి సైతం పార్టీ మారిన వారికే పదవుల్లో ప్రాధాన్యతనిస్తూ, పాతవారిని పట్టించుకోవడం లేదన్న తీవ్ర ఆరోపణలతో క్యాడర్‌ను గందరగోళ పెడుతున్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ ఇలాంటి ఘటనలు అధికార కాంగ్రెస్‌కు ఏమాత్రం మంచిది కాదు. అదే సమయంలో దశాబ్ద కాలం సర్వీసును కాదనుకొని ఒక సీనియర్ అధికారి ఉన్నఫళంగా విఆర్‌ఎస్ తీసుకోవడం కూడా అధికార యంత్రాంగం మనోస్థైర్యాన్ని దెబ్బతీసే అంశమే. అంతర్గత రాజకీయాలను సరిచేసుకొని, క్రమశిక్షణ గాడి తప్పకుండా చూసుకోవాల్సిన తక్షణ అవసరం పాలక కాంగ్రెస్ పార్టీపై ఉంది. అధికార యంత్రాంగం – మంత్రులు మధ్య, క్యాబినెట్ మంత్రుల మధ్య మరింత సమన్వయం, సఖ్యత తీసుకురావాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఎంతైతే ఉన్నదో, క్యాబినెట్ మొత్తంపై అంతే ఉంది. మంత్రులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మరింత సంయమనంతో వ్యవహరించి, సమస్యలను సంబంధిత వ్యక్తులు, వేదికలలో పంచుకోవడం భావ్యం. లేదంటే పదేళ్ళ బిఆర్‌ఎస్ పరిపాలనతో పోలిక వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని మరవొద్దు. తస్మాత్ జాగ్రత్త!

# ప్రతీ బిడ్డకూ పోలియో టీకా అవసరం

ఒక రకమైన వైరస్ కారణంగా ఐదేండ్లలోపు పిల్లలకు పోలియో లేదా పోలియోమైలిటిస్ అనే వ్యాధి సోకుతుంది. పోలియో సోకిన పిల్ల ల్లో నాడీవ్యవస్థ శాశ్వతంగా దెబ్బతిని, కండరాలు బిగుసుకుపోయి కదల్లేని దుస్థితిలో జీవితకాల పక్షవాత సమస్య ఉత్పన్నమై నడవలేని నిస్సహాయ దుస్థితి ఏర్పడుతుంది. ఎలాంటి చికిత్స అందుబాటులో లేని ఈ వ్యాధికి చిన్నతనంలో పోలియో చుక్కల టీకా ఔషధ మందే శరణ్యం అయ్యింది. ఈ జబ్బు ఒకటి, రెండేళ్ళ పిల్లలకు అధికంగా వస్తుంది. కలుషిత నీరు త్రాగడం, రోగి దగ్గినప్పుడు లేదా తుమ్మినపుడు ఇతరులకు వ్యాపించడం, అపరిశుభ్ర ఆహారం తినడం వల్ల పోలియో వైరస్ సంక్రమిస్తుంది. అపరిశుభ్రమైన వాతావరణంలో పెరిగిన పిల్లల్లో పోలియో సోకే సంభావ్యత అధికంగా ఉంటుంది.

**వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు:**

పోలియో సంక్రమించిన 95 శాతం రోగుల్లో వ్యాధి లక్షణాలు కనిపించవు. కొన్ని కేసుల్లో వైరస్ తీవ్రతను బట్టి విరోచనాలు, కడుపు నొప్పి, జ్వరం, గొంతు నొప్పి, తల నొప్పి, కండరాల నొప్పి, నడుం నొప్పి, చర్మంపై దద్దుర్లు, కండరాలు బిగుసుకు పోవడం, నీరసం, పక్షవాతం, శ్వాస ఇబ్బంది లాంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. పోలియో తీవ్రత పెరిగితే కోమాలోకి వెళ్ళడం, చివరకు మరణం కూడా సంభవించవచ్చు. పిల్లలకు మలమూత్రాల విసర్జన పట్ల శిక్షణ ఇవ్వడం, పోలియో టీకాలను వైద్యుల సూచనల మేరకు బాల్యంలోనే ఇప్పించ డం, ఈగలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం, నీరు కలుషితం కాకుండా చూసుకోవడం, వ్యాధినిరోధకశక్తి పెంచుకోవడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం, పోషకాహారం ఇవ్వ డం లాంటి నివారణ చర్యలతో పోలియో వ్యాప్తిని కట్టడి చేయవచ్చు. పోలియో నిర్మూలన యజ్ఞంలో ప్రతి ఒక్క పౌరుడు సైనికుడి వలె జాగ్రత్తలు తీసుకుంటూ, పసి పిల్లలకు సకాలం లో పోలియో టీకాలు ఇప్పించడం మరిచి పోరాదు.

*(24 అక్టోబర్ ప్రపంచ పోలియో నిర్మూలన దినం సందర్భంగా)*

# అర్బన్ నక్సల్స్ నిర్మూలన 'మోదీ గ్యారంటీ'!



ఎస్.కె. జకీర్

''కాంగ్రెస్ పాలనలో అర్బన్ నక్సల్స్ ఏర్పరచిన ఎకో సిస్టమ్ మావోయిస్టు ఉగ్రవాదాన్ని దాచిపెట్టడంలో పెద్ద పాత్ర వహించింది. ఇది కేవలం భద్రతా సమస్య మాత్రమే కాకుండా యువత భవిష్యత్తుకు కూడా ముప్పుగా మారింది. మావోయిస్టు దాడుల బాధితుల కథలు వెలుగులోకి రాలేదని ప్రధాని మోదీ అన్నారు. చేతులు కాళ్లు కోల్పోయిన గ్రామీణులు, రైతులు,ఆదివాసీ మహిళలు ఢిల్లీలో సమావేశమైనప్పటికీ, వారి బాధ దేశ ప్రజలకు తెలియకుండా అడ్డుకున్నారు.11 సంవత్సరాల క్రితం దేశంలో 125కు పైగా జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండగా,ప్రస్తుతం కేవలం 11 జిల్లాల్లో మాత్రమే ఈ ప్రభావం మిగిలి ఉంది. వీటిలో మూడు జిల్లాలు అత్యధికంగా ప్రభావితమై ఉన్నాయి.వేలాది నక్సల్స్ ఆయుధాలు వదిలి జనంలో కలుస్తున్నారు. 75 గంటల్లో 303 మంది నక్సల్స్ లొంగిపోయారు. వీరు ఇప్పుడు రాజ్యాంగాన్ని స్వీకరించి అభివృద్ధి దిశగా ముందుకు సాగనున్నారు.ఒకప్పుడు మావోయిస్టుల ప్రభావిత ప్రాంతంగా పేరుగాంచిన బస్తర్ ఇప్పుడు క్రీడా ఉత్సవాలకు కేంద్రంగా మారింది. దేశం మావోయిస్టు ఉగ్రవాదం నుంచి పూర్తిగా విముక్తి కావడానికి ఎంతో దూరంలో లేదు.ఇది మోదీ గ్యారంటీ '' అని ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎన్‌డిటివి వరల్డ్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ అన్నారు.

''పురాణ గాథల్లో మాంత్రికుని ప్రాణం చిలుకలో ఉన్నట్టుగానే మావోయిస్టుల ప్రాణం అర్బన్ నక్సల్ నెట్వర్క్‌లో ఉంది. రెడ్ టెర్రర్ ముగిసినట్లు భావించే ముందు, దీన్ని కూల్చివేయాలి. దేశంలోని పలు నగరాలు, పట్టణాల్లో అర్బన్ నక్సల్ నెట్ వర్క్ ఉన్నది. ఆ నెట్ వర్క్‌పై దృష్టిని కేంద్రీకరించాలి. వాళ్ళు అత్యంత అధునాతన రూపంలో సమాచార యుద్ధం సాగిస్తున్నారు. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లోని మావోయిస్టులకు ఆయుధాలు, కమ్యూనికేషన్ పరికరాలు, ఇతర వస్తువులను రహస్యంగా సరఫరా చేస్తున్న అధునాతన అర్బన్ నక్సల్స్‌ను ఇప్పుడు లక్ష్యంగా చేసుకోవాలి. అర్బన్ నక్సల్స్ నుంచి వెలువడే ముప్పు గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలుసు. ప్రభుత్వాలు కూడా అర్బన్ నక్సల్ నెట్ వర్క్ నిర్వహిస్తున్న సమాచార యుద్ధాన్ని కౌంటర్ గా చర్యలు ప్రారంభించాలి. అప్పుడే అర్బన్ నక్సల్ వ్యవస్థను నిర్మూలించడం వల్ల ఫలితాలు లభిస్తాయి'' అని ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక 'ఆర్గనైజర్' లో ఒక కథనాన్ని ప్రచురించారు. 2024 నుంచి భద్రతా బలగాల కార్యకలాపాల ఫలితంగా మావోయిస్టు కేడర్ రికార్డు మరణాలు జరిగాయి. సాయుధ భద్రతా దళాలు అబూజ్ మడ్ వంటి మావోయిస్టుల కంచుకోటల్లోకి చొచ్చుకుపోయాయి. కానీ అసలు సమస్య అర్బన్ నక్సల్ అంశం'' అని కూడా ఆ పత్రిక జోడించింది.

గ్రామీణ, మారుమూల, అడవులు, కొండ, కోనల్లో మావోయిస్టుల సాయుధ గెరిల్లా దళాలను తుదముట్టించే 'ఆపరేషన్ కగార్' కు సమాంతరంగా, మావోయిస్టుల రాజకీయ అభిప్రాయాలను సమర్థించే వాళ్ళను ఏరివేసే చర్యలు కూడా ముమ్మరం కావచ్చు. పట్టణాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, పౌరహక్కుల కార్యకర్తలు, కవులు, కళాకారులు, రచయితలు, జర్నలిస్టులు, ఇతర ప్రజాసంఘాల కదలికలపై నిఘా తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. రాడికల్ విద్యార్థి, యువజన సంఘాలు, సికాస వంటి సంఘాలలో ఇదివరకు పని చేసి ప్రస్తుతం వివిధ నగరాల్లో, రాష్ట్రాల్లో, విదేశాల్లో వివిధ వృత్తుల్లో స్థిరపడిన వ్యక్తుల కార్యకలాపాలపైనా నిఘా పెంచనున్నారని తెలియవచ్చింది. ఆర్‌ఎస్‌ఎస్ సొంత పత్రిక 'ఆర్గనైజర్' కథనాన్ని బట్టి అర్బన్ నక్సల్స్ ఏరివేత ముమ్మరం కానున్న సంకేతాలు కనిపిస్తున్నవి.

''2024 నుంచి మావోయిస్టు సంబంధిత హింస గణనీయంగా తగ్గింది. 2010 నుంచి 81 శాతానికి తగ్గింది. మరణాలు 85 శాతం తగ్గాయి. మావోయిస్టు పార్టీ హెడ్ క్వార్టర్‌గా భావించే ఛత్తీస్‌ఘడ్‌లో 47 శాతం హింస తగ్గిపోయింది. ప్రాణనష్టంలో 60 శాతం తగ్గుదల కనిపించింది. కేంద్ర ప్రభుత్వ పారా మిలిటరీ బలగాలు, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఎపి రాష్ట్రాలకు చెందిన ఇతర సాయుధ బలగాలు సమన్వయంతో వ్యూహాత్మక కార్యకలాపాలు చేపట్టడం వల్ల సత్ఫలితాలు లభిస్తున్నవి'' అని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నివేదిక విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ భద్రతా సంస్థల అధ్యయనాలలో 'అర్బన్ నక్సలిజం' ఇప్పుడు నాల్గవ తరం యుద్ధం (4 జనరేషన్ ) పరిధిలోకి వస్తుంది. నక్సలిజం పరిధి కేవలం గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే పరిమితం అయిందని ఎవరూ అనుకోవడం లేదు. పట్టణ ప్రాంతాల్లో, నగరాల్లో కార్యకలాపాలు మావోయిస్టు వ్యూహంలో ఒక భాగం. భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) కేంద్ర కమిటీ 2004లో జారీ చేసిన 'అర్బన్ పెర్స్పెక్టివ్' కు సంబంధించిన డాక్యుమెంట్లు కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలకు చాలాకాలం కిందటే అందాయి. పట్టణ ప్రాంతాల్లో నక్సల్ కార్యకలాపాలపై దృష్టి సారించే పత్రంలోని విభాగాలు భారతదేశంలో 'అర్బన్ నక్సలిజం' సైద్ధాంతిక చట్రాన్ని అందిస్తాయి. ప్రజా యుద్ధానికి, విముక్తి పొందిన ప్రాంతాల స్థాపనకు అవసరమైన వివిధ రకాల సామర్థ్యాలను కలిగి ఉన్న కార్యకర్తలు, నాయకత్వాన్ని అందించే ప్రధాన వనరులలో పట్టణ ఉద్యమం ఒకటి అని మావోయిస్టుల పత్రాలు స్పష్టంగా చెబుతున్నాయని ఇంటెలిజెన్స్ వర్గాలంటున్నవి. అంతేకాకుండా, ప్రజా యుద్ధానికి సరఫరాలు, సాంకేతికత నైపుణ్యం, సమాచారం, ఇతర వస్తువులను అందించే బాధ్యత కూడా 'పట్టణ విప్లవ ఉద్యమం' భుజాలపైనే ఉన్నట్టు ఆ డాక్యుమెంట్లలో పేర్కొన్నారు.

2015–16 లో ఎఫ్‌టిఐ,హెచ్‌సియు, ఐఐటి చెన్నై, జెఎన్‌యు, ఉస్మానియా, జాదవ్‌పూర్, ఢిల్లీ విశ్వవిద్యాలయం వంటి ప్రఖ్యాత విద్యాసంస్థల క్యాంపస్‌లలో మావోయిస్టుల ఉద్యమాన్ని సమర్థించే నినాదాలు తరచూ ప్రతిధ్వనిస్తున్నట్టు ఒక నివేదికను ఇంటెలిజెన్స్ బ్యూరో కేంద్రానికి అందజేసినట్టు సమాచారం అందుతోంది. అర్బన్ నక్సల్స్ గ్రామీణ ప్రాంతాల్లోని మావోయిస్టులకు ఆయుధాలు, ఔషధాలు, కమ్యూనికేషన్ పరికరాలు వంటి ముఖ్యమైన వస్తువులను సరఫరా చేయడం ద్వారా మద్దతు ఇస్తున్నట్టు ఆ నివేదికలో తెలిపారు. అదే సమయంలో కొన్ని 'కవర్ ఆర్గనైజేషన్స్' ను ఏర్పాటు చేసి, దళ సభ్యులుగా తయారు చేస్తున్నట్టు కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలంటున్నవి. తమ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేయడానికి ఇంటర్నెట్, సోషల్ నెట్‌వర్క్స్‌ను అర్బన్ నక్సలైట్లు వాడుతున్నట్టు ఆ వర్గాలు చెబుతున్నవి.

'సైనిక, పారామిలిటరీ దళాలు పోలీసులు, రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలోని ఉన్నత స్థాయిలలోకి చొచ్చుకుపోవాలి. శత్రువు గురించి సమాచారాన్ని సేకరించాలి. ఆయా వ్యవస్థలలో విప్లవానికి మద్దతును కూడగట్టాలి. సమయం వచ్చినప్పుడు తిరుగుబాటును ప్రేరేపించాలి'' అని పట్టణ ప్రాంతాల్లోని మేధావులు, రచయితలకు నిర్దేశిస్తున్నట్టుగా మావోయిస్టు పార్టీకి చెందిన ఒక 'వ్యూహ పత్రం'లో బయటపడినట్టు కేంద్ర ఇంటెలిజెన్స్ సంస్థలు చెబుతున్నవి.

'విప్లవయుద్ధం'లో ఏ పద్ధతులు అనుసరించాలన్నది విప్లవ పార్టీ ఎత్తుగడలకు, వ్యూహాలకు సంబంధించినది. ఇది మార్క్సిస్టు ప్రాథమిక సూత్రం. ఈ సూత్రాన్ని మావోయిస్టు పార్టీ పాటించడం లేదన్న విమర్శలు విప్లవాభిమానుల నుంచి వస్తున్నవి. కార్ల్‌మార్క్స్ కాలంలో కానీ, మావో కాలంలో కానీ ప్రభుత్వాలు ఇంత శక్తివంతంగా లేవు. కాలానుగుణంగా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, అత్యంత ఆధునిక నిఘా విధానాలు, ఆయుధ సంపత్తితో ఇప్పటి ప్రభుత్వాలు శక్తివంతంగా మారాయి. ఏ విప్లవమైనా ప్రారంభించే ముందు పరిస్థితులను సంపూర్ణంగా అధ్యయనం చేసి అంచనా వేయాలని కూడా మార్క్స్, ఎంగెల్స్ చెప్పారు. అలాంటి అంచనాల్లోనూ మావోయిస్టు పార్టీ విఫలమైందన్న భావన కలుగుతోంది. ప్రపంచంలో సోషలిస్టు శిబిరాలు కూలిపోయాక,పెట్టుబడిదారీ వ్యవస్థ, స్వేచ్ఛా వాణిజ్యం గురించిన ప్రచారం హోరెత్తుతున్నది.

నిఘా వర్గాల సమాచారం ప్రకారం మావోయిస్టు పార్టీ కీలక, అగ్ర నాయకులను మట్టుబెడితే ఆ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందన్న భావన ప్రభుత్వాలకు ఉన్నది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మే 21న ఎన్‌కౌంటర్‌లో మరణించడం ఆ పార్టీని కోలుకోకుండా చేసింది. దెబ్బ మీద దెబ్బలా పార్టీ అగ్రనాయకులు మల్లోజుల వేణుగోపాల్, తక్కెళ్లపల్లి వాసుదేవరావు సారథ్యంలో వందలాదిమంది సాయుధ మావోయిస్టులు చత్తీస్ గఢ్, మహారాష్ట్ర ప్రభుత్వాల ముందు ఆయుధాలతో సహా లొంగిపోయారు. ఈ పరిణామం మావోయిస్టు పార్టీ వెన్ను విరిచినట్లయింది. పలువురు పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు అనారోగ్యంతో చనిపోతున్నారు. కొద్దిమంది మాత్రమే చురుగ్గా ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. మోడెం బాలకృష్ణ, హరిభూషణ్, రామకృష్ణ, కటకం సుదర్శన్ వంటి ముఖ్య నాయకులు అనారోగ్యంతో బలయ్యారు. సీనియర్ నాయకులు కట్టా రామచంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి, చలపతి గరియాబంద్లో జరిగిన ఎన్కౌంటర్లో హతమయ్యారు. జార్ఖండ్‌కు చెందిన అగ్రశ్రేణి నాయకుడు ప్రశాంత్ బోస్‌ను అరెస్టు చేశారు. ఈ ఎదురు దెబ్బలతో నక్సలైట్ నెట్‌వర్క్ భారీగా దెబ్బతిన్నది.

కీలకమైన నక్సలైట్ నాయకుల కదలికలను ట్రాక్ చేయడానికి భద్రతా దళాలు డ్రోన్లు, ఉపగ్రహ ఇమేజింగ్, ఇన్ ఫార్మర్ల నెట్‌వర్క్‌ను కేంద్రప్రభుత్వం ఉపయోగిస్తున్నది. మావోయిస్టుల కమ్యూనికేషన్ వ్యవస్థను ఇప్పటికే దెబ్బతీశారు. మావోయిస్టుల రహస్య స్థావరాలు, గుహలను కనుగొనడానికి హైటెక్ సిగ్నల్ ఇంటర్సెప్షన్ పద్ధతులను ఉపయోగిస్తున్నారు. జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాలు ఛత్తీస్‌ఘడ్ దళాలతో కలిసి పనిచేస్తున్నాయి. మావోయిస్టులు తప్పించుకొని పోకుండా దిగ్బంధం చేశారు. మాడ్ ప్రాంతం, సరిహద్దు అడవులు సహా మావోయిస్టుల కీలక ప్రాంతాలు సైనిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. మావోయిస్టు నాయకుల చుట్టూ ఉచ్చు బిగించడానికి సిఆర్‌పిఎఫ్ బెటాలియన్లు, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ యూనిట్లను బలోపేతం చేశారు. పెద్ద ఎత్తున జరుగుతున్న లొంగుబాటు చర్యలతో మావోయిస్టులకు ఆర్థిక, లాజిస్టికల్ మద్దతు వ్యవస్థ దాదాపు స్తంభించిపోయింది. నిధుల కొరత, కీలక నాయకుల ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు ఉద్యమ ప్రభావాన్ని బలహీనపరిచారు.

''శత్రువు బలం ఎక్కువగా ఉండి, నీ బలం తక్కువగా ఉన్నప్పుడు, నీ బలమైన ప్రాంతాల్లో నీకున్న శక్తులన్నీ కూడగట్టుకొని శత్రువుకు చెందిన చిన్న చిన్న విభాగాలపై బలమైన మెరుపుదాడులు చేసి విజయాలు సాధించాలి'' అనేది మావో చెప్పిన గెరిల్లా యుద్ధ వ్యూహాల్లో ఒకటి. అయితే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో జరుపుతున్న దాడులతో మావోయిస్టుల 'బలమైన' ప్రాంతాల్లోనూ కదిలే పరిస్థితి లేని కట్టడి కనిపిస్తోంది. మావోయిస్టులపై కేంద్ర బలగాల తుది పోరాటం అత్యంత కీలకమైన దశలో ఉంది. అగ్ర నాయకుల ఎన్‌కౌంటర్లతో ఉద్యమం ఇప్పుడు మనుగడ సాగించే స్థితిలో ఉంది. చివరి అవశేషాలను తుడిచిపెట్టి దశాబ్దాల మావోయిస్టు పార్టీ ఉద్యమాన్ని అంతం చేయడానికి భద్రతా దళాలు దృఢ సంకల్పంతో ఉన్నాయి.

'నక్సలిజమే దేశ ఆంతరంగిక భద్రతకు ఏకైక ముప్పు' అని 2006 ఏప్రిల్లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మొదటిసారి ప్రకటించే నాటికి మావోయిస్టు ఉద్యమం దేశంలో దాదాపు 16 రాష్ట్రాల్లో ఏదో ఒక స్థాయిలో ఉనికిలో ఉంది.2007 లో జరిగిన మావోయిస్టు పార్టీ 7వ కాంగ్రెస్‌లో దండకారణ్యం, బీహార్, ఝార్ఖండ్‌లను విముక్తి ప్రాంతాలుగా నిర్ణయం తీసుకున్నారు. వీటితో పాటు కర్నాటక, కేరళ, తమిళనాడు సరిహద్దులోని పశ్చిమ కనుమల ప్రాంతంలో, ఆంధ్ర–ఒడిషా సరిహద్దు ప్రాంతంలో గెరిల్లా యుద్ధాన్ని తీవ్రం చేయాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటికి దెబ్బతిన్న ఉద్యమాన్ని పునరుద్ధరించాలని కూడా నిర్ణయాలు తీసుకున్నారు. కానీ తర్వాత జరిగిన పరిణామాల్లో, ముఖ్యంగా బస్తర్ ప్రాంతంలో సల్వాజుడుం, దేశవ్యాప్తంగా ఆపరేషన్ గ్రీన్ హంట్, సమాధాన్,ప్రహార్ వంటి బహుముఖ దాడులను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ప్రారంభించాయి. తెలంగాణలో తమ పార్టీని పునరుద్ధరించడానికి గాను చేపట్టిన చర్యలేవీ ఫలించలేదని ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ కొన్ని ప్రకటనలలో అన్నారు.

మావోయిస్టు పార్టీ తన పట్టు ఉన్న ప్రాంతాలను కోల్పోయింది. సంఖ్యాపరంగా కూడా కేడర్లను నష్టపోయింది. పలువురు లొంగిపోయారు. రెండు దశాబ్దాలుగా రిక్రూట్ మెంటు లేకుండా పోయింది. పట్టణ ప్రాంతాలలో విద్యార్థి సెక్షన్ల నుంచి రిక్రూట్ మెంట్ నిల్చిపోయింది. దాంతో కొత్త నాయకత్వం రాలేదు.ఉన్న నాయకత్వంలో చాలామంది వయసు మీరి పోవడంతో వారు ఆరోగ్యపరమైన అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు.తమను తాము కాపాడుకోవడమే ఆ పార్టీకి ఓ సవాలు అయ్యింది.మావోయిస్టులకు బస్తర్ ప్రాంతంలో ప్రధానంగా రెండు బలమైన కేంద్రాలలో ఒకటి దాదాపు నాలుగు వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యం గల అబూజ్మాడ్.దీన్ని ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వం సర్వే కూడా చేయలేకపోయింది.బ్రిటిషర్లు కానీ అంతకు ముందు కానీ ఏ రాజ్యమూ చేరని ప్రాంతం అని చెబుతుంటారు. దట్టమైన అడవులు, కొండలతో ఉన్న దుర్భేధ్య ప్రాంతం. ఆ ప్రాంతాల్లోకి పారా మిలిటరీ బలగాలు చొచ్చుకుపోయినందున మావోయిస్టు పార్టీకి ఇక అంతిమ ఘడియలుగానే విశ్లేషణలు వస్తున్నాయి.

'ఈ అటవీ ప్రాంతాలన్నీ అపారమైన ఖనిజ సంపదకు నెలవు. ఈ ప్రాంతాలను మైనింగ్ కంపెనీలకు కట్టబెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా, మావోయిస్టుల నాయకత్వంలో ఆదివాసులు దాన్ని వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా, ఈ ప్రాంతాలను తమ చేతిలోకి తీసుకొని మావోయిస్టుల్ని ఏరివేయడం, ఈ అడవుల్లోంచి ఆదివాసుల్ని వెళ్లగొట్టి కార్పొరేట్లకు కట్టబెట్టడం రెండు ప్రయోజనాలూ నెరవేర్చుకోవచ్చన్నదే ప్రభుత్వాల వ్యూహం' అని మావోయిస్టుల మద్దతుదారుల వాదన. ఎన్నికల బహిష్కరణ, సాయుధ పోరాటం ద్వారా రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకోవడం, ఈ రెండే మావోయిస్టు పార్టీని మిగతా వామపక్ష పార్టీలకు భిన్నంగా నిలిపే ప్రధానాంశాలు. ప్రధాన స్రవంతి కమ్యూనిస్టు పార్టీలు సిపిఐ, సిపిఎంలను పక్కన పెడితే, చారుమజుందార్ నాయకత్వంలో 1967 లో ఏర్పాటైన సిపిఐ (ఎంఎల్) నుంచి విడిపోయిన లిబరేషన్ గ్రూప్ సాయుధ పోరాటాన్ని విరమించి ఎన్నికల్లో పాల్గొంటూ ఉన్నారు.

1947 ఆగస్టు 15న బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి అధికార మార్పిడి మాత్రమే జరిగింది.దేశానికి నిజమైన స్వాతంత్ర్యం రాలేదు. భారతదేశం వెనకబడిన అర్థవలస,అర్థభ్యూడల్ దేశమే అని 1970లో జరిగిన మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ ప్రథమ మహాసభలో రాజకీయ తీర్మానాన్ని చారు మజుందార్ ప్రవేశపెట్టారు.అంతేగాక పార్లమెంటరీ ఎన్నికల పంథాను పార్టీ తిరస్కరించింది. మూడో ప్రపంచయుద్ధం వస్తుంది. దేశంలో1975 కల్లా విప్లవం విజయవంతమవుతుందని చారుమజుందార్ తన డాక్యుమెంట్‌లో విశ్వాసం ప్రకటించాడు. నక్సల్బరీ విప్లవోద్యమాన్ని వసంత మేఘ గర్జనగా నాటి సోషలిస్టు చైనా అభివర్ణించింది. అయితే గడచిన అయిదున్నర దశాబ్దాలలో అత్యంత వేగంగా, అనూహ్య పరిణామాలు నక్సలైట్ ఉద్యమంలో చోటు చేసుకున్నాయి. 2004 లో ఎంసిసితో కలిసి మావోయిస్టు పార్టీగా పీపుల్స్ వార్ అవతరణలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి,సెంట్రల్ మిలిటరీ కమిషన్ కు ఆయనే సారథి.

కాగా కేవలం అడవులకు మాత్రమే మనం ఎందుకు పరిమితమయ్యామో ఆలోచించుకోవాలి అని మావోయిస్టు పార్టీ సిద్ధాంతకర్తలలో ఒకరైన కోబాడ్ గాంధీ ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు. నిజమే! ఆయన మాటలను మావోయిస్టు పార్టీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవలసిందే. ''పోరాటంతో ఆటలాడొద్దు. మీ ఆటల పర్యవసానాలను ఎదుర్కొనే సంసిద్ధత లేకపోతే అసలు విప్లవంతో ఆటలాడొద్దు. విప్లవం అంటే ప్రతిరోజూ మారిపోయే అనంతమైన పరిణామాలను గణించే విధానం. మిమ్మల్ని వ్యతిరేకించే రాజ్యానికి అధికారం, సైనిక బలం పుష్కలంగా ఉన్నాయి. మీరు అంతకన్నా బలంగా లేకపోతే ఓడిపోతారు. నశించిపోతారు'' అని మార్క్స్ 'న్యూయార్క్ డైలీ ట్రిబ్యూన్'లో ఒక వ్యాసంలో వివరించారు.

''రాజకీయ వ్యూహం, దానికి అనుగుణంగా ఉండే మిలిటరీ ఎత్తుగడలు రెండింటిలోనూ తప్పులు జరిగాయి. 1920–1940 మధ్య చైనాలో విజయవంతమైన వ్యూహాన్ని మావోయిస్టులు అనుసరిస్తున్నారు. ఆ వ్యూహం మొత్తం దేశానికి ఆపాదించలేం. భారత దేశంలో వ్యవసాయ సమాజం, ఆర్థిక రంగం రెండూ బహుముఖాలుగా చీలిపోయి ఉన్నాయి. మావో రూపొందించిన వ్యూహం మన దేశంలో కూడా విజయవంతమవుతుందన్న ఊహల్లోనే మావోయిస్టు పార్టీ నాయకత్వం ఉండిపోయింది. చైనాలో క్రామేడ్లు జరిపిన పోరాటం కంటే, భిన్నమైన పరిస్థితుల్లో, భిన్నమైన పోరాటం తాము జరుపుతున్న వాస్తవాన్ని విప్లవకారులు తెలుసుకోవాలి'' అని నక్సలైట్ ఉద్యమ విశ్లేషకుడు, చరిత్రకారుడు సమంత బెనర్జీ ఒక వ్యాసంలో అన్నారు.

# ఐరాస విఫలానికి అమెరికా కారణం!



నర్సింగు కోటయ్య
9985930885

నానాజాతి సమితి అభివృద్ధి రూపమే ఐక్యరాజ్య సమితి. కాబట్టి రెండో ప్రపంచ యుద్ధ అవశేషాలపైన ఏర్పడిన ఐక్యరాజ్యసమితి నానాజాతి సమితి బాటలో కొనసాగరాదు. ఐక్యరాజ్య సమితి ఆవిర్భవించినప్పటి ప్రపంచం ఇప్పుడు లేదు. మారుతున్న పరిస్థితుల కనుగుణంగా మార్పులు చేసుకోవాలి. భద్రతా మండలిలో సంస్కరణలే ఐక్యరాజ్యసమితి విజయానికి నాంది. లేకపోతే నానా జాతి సమితిబాటలో ఐక్యరాజ్యసమితి కొనసాగే పరిస్థితి ఉన్నది. భద్రతామండలిలో భారత్‌కు శాశ్వతసభ్యత్వం లేకుండా ఐక్యరాజ్య సమితి అర్థరహితం. భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం రాబోయేతరంకోసం ప్రేరణ. 80సంవత్సరాలు పూర్తిచేసుకొని అవతరణ ఉత్సవాలను జరుపుకుంటున్న ఐక్యరాజ్యసమితి సమర్థవంతంగా కొనసాగాలి.

**నానాజాతిసమితి వైఫల్యాలు**

అమెరికా నానాజాతిసమితిలో చేరకపోవడం. 1926 వరకు జర్మనీ, 1934 వరకు రష్యా నానాజాతిసమితిలో చేరకపోవడం, 1931లో జపాన్ మంచూరియాను ఆక్రమించడం, జపాన్ 1933 అక్టోబర్17న నానాజాతిసమితి నుండి తప్పుకోవడం, 1935లో ఇటలీ నానాజాతిసమితి నుండి తప్పుకోవడం, హిట్లర్ 1936 మార్చి7న రైనా ప్రాంతాన్ని, 1937 సెప్టెంబర్ 29న సుడెన్టాన్ ఆక్రమణ, 1939 మార్చి15న జకోస్లోవేయాను ఆక్రమించి అంతర్జాతీయ ఒప్పందాలకు భంగం కలిగిస్తున్నా ఊరుకుంటూ హిట్లర్ దురాక్రమణ చేసి స్వాధీనం చేసుకున్న రాజ్యాలను ఇస్తూ శాంతికి భంగం కలిగించకుండా ఉండేటట్లు అవలంబించిన తృప్తిపరుచు విధానం పటాపంచలై 1939 సెప్టెంబర్1న హిట్లర్ పోలండ్‌పై దాడితో రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసాడు. ముస్సోలిని ఆధ్వర్యంలో 1935లో ఇథోయోపియాలోని అబిసినియాను ఆక్రమించడం రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీయడం జరిగినది.

**ఐక్యరాజ్యసమితిస్థాపన**

రెండవ ప్రపంచయుద్ధం జరుగుతుండగానే 1941లో బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌత్‌ఆఫ్రికాలు సమావేశమై లండన్‌నుంచి ఐక్యరాజ్యసమితి స్థాపన ప్రకటన చేశాయి. శాంతిసంస్థ గూర్చి1941 ఆగస్ట్14న అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్, బ్రిటన్ ప్రధానమంత్రి చర్చిల్ అట్లాంటిక్ సముద్రంపై న్యూఫౌండ్లాండ్ సమీపంలో ప్రపంచ ఉజ్వల భవిష్యత్‌ను కాంక్షించి అంతర్జాతీయ శాంతిసంస్థ ఏర్పాటు అవసరాన్ని గుర్తించి అట్లాంటిక్ ప్రకటన చేశారు. 1942 జనవరి 01న శాంతిసంస్థ స్థాపన కోసం 26 దేశాలు సంతకాలు చేస్తూ ఐక్యరాజ్యాల ప్రకటన చేశాయి. 1943 జనవరి14 నుంచి జనవరి24 వరకు అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్, బ్రిటన్ ప్రధానమంత్రి చర్చిల్, ఫ్రాన్స్ అధ్యక్షుడు చార్లెస్ డిగాల్, కాసాబ్లాంకాలో సమావేశమైనారు. 1943 ఆగస్ట్‌లో క్యూబాలో, 1943 జూన్–మేలో 44 దేశాలు అమెరికా వర్జీనియాలో సమావేశమైనాయి. 1943 నవంబర్19 నుంచి 30 మధ్య మాస్కోలో అమెరికా విదేశాంగమంత్రి కార్డల్హ, బ్రిటన్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్, రష్యా విదేశాంగమంత్రి మెలాటోవ్ సమావేశమైనారు. 1943లో టెహ్రాన్ శిఖరాగ్ర సమావేశంలో అమెరికా అధ్యక్షుడు రుజ్వేల్ట్, బ్రిటన్ ప్రధానమంత్రి చర్చిల్, రష్యా అధ్యక్షుడు స్టాలిన్ ఐక్యరాజ్యసమితి స్థాపన కోసం ఆమోదం తెలిపారు. 1944 బ్రిట్టన్‌ఉడ్ సమావేశంలో 44దేశాలు పాల్గొన్నాయి. 1944 ఆగస్ట్ – అక్టోబర్ మధ్య డబర్టన్ ఓక్స్ సమావేశంలో ఐక్యరాజ్యసమితిలో 5అంగాలు ఉండాలని తీర్మానం చేశాయి. 1945 ఫిబ్రవరిలో యాల్టాలో అమెరికా అధ్యక్షుడు రుజ్వేల్ట్, బ్రిటన్ ప్రధానమంత్రి చర్చిల్, రష్యా అధ్యక్షుడు స్టాలిన్ సమావేశమై 5 రాజ్యాలకు వీటో అధికారం ఉండాలని తీర్మానం చేశారు. 1945లో వాషింగ్‌టన్‌లో న్యాయశాస్త్రవేత్తల సమావేశం జరిగినది. అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలో 1945 ఏప్రిల్ 15 నుంచి జూన్ 26 వరకు జరిగిన సమావేశంలో 51 దేశాలతో 6 అంగాలుతో 5 దేశాలకు వీటో అధికారం కల్పిస్తూ ఐక్యరాజ్యసమితి ఏర్పాటుకు సుగమం ఏర్పడి 1945 అక్టోబర్24న అమలులోనికి వచ్చినది.

**ఇండియాకు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి**



ఐక్యరాజ్యసమితి ఏర్పడిన సందర్భంలో అమెరికా అధ్యక్షుడు ట్రూమాన్ మాట్లాడుతూ 'ఐక్యరాజ్యసమితి కాలానుగుణంగా విస్తృతం కావాలి, మార్పు చెందాలని... దీనిని విజయవంతంగా ఉపయోగించుకోవడమనేది సమైక్య నమ్మకం విశ్వాసాలపై ఆధారపడి ఉంటుంది. అందుకు అందరూ నైతిక విలువలతో దృఢ నమ్మకంతో కృషి చెయ్యాలి' అని అన్నారు. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ సమయంలో 51దేశాలు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య దక్షిణ సుడాన్ చేరికతో 193 దేశాలకు చేరింది. భద్రతామండలిలో 15 దేశాలు ఉంటే వీటో అధికారం ఉన్న ఐదు దేశాలైన అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా అధికారం చెలాయిస్తున్నాయి. రష్యా కనుక మనకు అనుకూలంగా వీటో చెయ్యకపోయి ఉంటే కాశ్మీర్‌ను కోల్పోయే వాళ్ళం. ఐక్యరాజ్యసమితిలో అందరికీ సమాన అధికారాలు ఉండాలి లేదా ప్రపంచంలోనే 145కోట్ల అధిక జనాభాను కలిగిన దేశంగా భారత్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో అమెరికా, చైనా, జర్మని తరువాత 4.79 ట్రిలియన్ డాలర్లతో నాల్గవ స్థానంలో ఉన్నది. భారత్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో 2027–28లో అతిపెద్ద 3వ ఆర్థిక వ్యవస్థగా మారుతున్నది. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. భారత జనాభా సాంద్రత చదరపు కిలోమీటర్‌కు 480.5మంది ఉన్నారు. ప్రపంచంలో జనాభాలో మొదటిస్థానంలో (50% యువజనాభా) కలిగి ఉన్నారు. ప్రపంచంలోనే భారత్ విస్తీర్ణంలో 7వదేశం. ప్రపంచవ్యాప్తంగా అణ్వస్త్రాలు కలిగిన 9 దేశాలలో అణ్వస్త్రాలు కలిగిన భారత్ (నో ఫస్ట్ యూజ్ పాలసీకి కట్టుబడిన భారత్) ఎవరిమీద మేము మొదటగా అణ్వస్త్రాలు ప్రయోగించమని ప్రకటించిన బాధ్యతాయుతమైన దేశం. 1947 నుండి ఇప్పటివరకూ ప్రపంచశాంతికి భారత్ ఏనాడూ భంగం కలిగించలేదు. ఏదేశంపైనా దురాక్రమణకు దిగలేదు. భారత్ అలీనదేశాల కూటమిలో, బ్రిక్స్, G.20, క్వాన్ బిమ్‌స్టిట్ కూటమిలలో ఉంటూనే వేగంగా అభివృద్ధి చెందు తూ వర్ధమాన దేశాలకు ఒక దిక్సూచిగా ఉన్నది. గ్లోబల్ నార్త్‌లో (ప్రథమ ప్రపంచ దేశాలుగా పిలువబడిన అమెరికా, పశ్చిమ ఐరోపా దేశాలు, జపాన్) దేశాలు ఉన్నాయి. గ్లోబల్ సౌత్‌లో (ఆఫ్రికా, లాటిన్ అమెరికాతో పాటు వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్, బ్రెజిల్, చైనా, దక్షణఆఫ్రికా) దేశాలు ఉన్నాయి. భారత్ గ్లోబల్ సౌత్‌కు నాయకత్వం వహిస్తూనే గ్లోబల్ నార్త్ 2047 ధ్యేయంగా వికసిత్ భారత్‌వైపు పయనిస్తున్నది. ఒకప్పుడు సూపర్ పవర్‌గా ఉన్న ఫ్రాన్స్, ఇంగ్లాండ్‌లు జియో పాలిటిక్స్ అంతగా పట్టించుకోవడం లేదు. కాబట్టి ఇండియాకు ప్రాధాన్యత ఇవ్వాలి. జి4దేశాలైన ఇండియా, జర్మనీ, జపాన్, బ్రెజిల్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. భద్రతా మండలి ఇప్పుడున్న జియోపాలిటిక్స్‌ను రిప్రజెంట్ చెయ్యట్లేదు. ప్రజలచే ఎన్నుకోబడుతున్న అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి భద్రతామండలిలో ప్రాతినిధ్యం ఇవ్వడంలేదు. ప్రపంచశాంతిని రక్షించి మూడవ ప్రపంచయుద్ధం రాకుండా ఉండాలంటే ఇండియా, జర్మని, జపాన్, బ్రెజిల్ లాంటి దేశాలకు సెక్యూరిటి కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఐక్యరాజ్యసమితి సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వతసభ్యత్వం రాకుండా ఇంతవరకు అడ్డుకున్న చైనాతో సంబంధాలు పైకి మంచిగానే కనబడుతున్నా రష్యా మద్దతిస్తున్నా ఈసారి భద్రతామండలిలో అమెరికా అనుకూలంగా ఓటువెయ్యాలి. తన వ్యవసాయ ఉత్పత్తులైన మొక్కజొన్న, పాలఉత్పత్తులు కొనాలని భారత్ మీద అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్‌తో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉన్నది.

ఐక్యరాజ్యసమితి ఆర్టికల్ 108ప్రకారం జనరల్ అసెంబ్లీతో పాటు శాశ్వతసభ్య త్వం ఉన్నదేశాలతో పాటు మూడింట రెండువంతులు ఆమోదించాలి. 80వ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో రష్యా విదేశాంగమంత్రి సెర్గి లావ్రో మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి స్థాపించినప్పటి నుంచి ప్రపంచంలో చాలామార్పులు జరిగాయని, దానికి అనుగుణంగా భద్రతామండలిలో భారత్ కు శాశ్వతసభ్యత్వం ఇవ్వాలి అని మళ్ళీ పునరుద్ఘాటించారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా, 4వ ఆర్థికశక్తిగా ఉన్న భారత్‌కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం దాని హక్కు అని వ్యాఖ్యానించారు. భారత్‌కు శాశ్వతసభ్యత్వం ఇవ్వాలి అని ఫ్రాన్స్, భూటాన్ లాంటి చాలా దేశాలు ఇటీవలే మద్దతు ప్రకటించాయి. ప్రపంచంలో మిగతా దేశాలు కూడా మద్దతిస్తున్నా యి.

**(అక్టోబర్ 24న ఐక్యరాజ్యసమితి అవతరణ దినోత్సవం సందర్భంగా)**

## నిజాంపేటలో ఆటో డ్రైవర్లకు అవగాహన

ప్రజాపక్షం/నిజాంపేట్:పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నిజాంపేటలో ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. లైసెన్స్, ఇన్సూరెన్స్ వివిధ ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. పోలీస్ విధుల గురించి డ్రైవర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ,ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇవిఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు.సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు.పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,అధికారులు సర్ఫరాజ్,రాజశ్రీ,ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌ను కలిసిన సిపిఐ నేతలు



ప్రజాపక్షం/గజ్వేల్: గజ్వేల్ మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం సిపిఐ పార్టీ నేతలు మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న రోడ్లు పూర్తి చేయాలని, గుంతల మయమైన రోడ్లను మరమ్మతు చేపట్టాలని, వెంటనేసిసి రోడ్లనుపూర్తి చేయాలని, గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ డివైడర్‌పై భగత్ సింగ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే ఆర్అండ్ఆర్ కాలనీలో వీధిలైట్లు రావడం లేదని దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అ సంపూర్తి దశలో ఉన్న మురికి కాలువల నిర్మాణం, డ్రైనేజీ పనులు పూర్తి చే యాలని కోరారు. పేరుకుపోయిన చెత్త చెదారం, పిచ్చి మొక్కలు తొలగించాలని వివరించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బట్టు దయానంద రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ, పట్టణ కార్యదర్శి స్వర్గం రాజేశం, మండల సహాయ కార్యదర్శి కొండకింది పోచయ్య, నేతలు వెంకట చారి, ఎండి సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హార్వేస్టర్ పని సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి



ప్రజాపక్షం/కౌడిపల్లి:కౌడిపల్లి మండలంలోని వివిధ గ్రామలలో రైతులకు వరిలో కొయ్య కాళ్ల కాల్చడం అలాగే వరి కోత సమయంలో హార్వేస్టర్ నడిపేటప్పుడు తీసుకునే జాగ్రత్తల గురించి రైతులకు వివరించిన కౌడిపల్లి మండల వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్ ఇందులో భాగంగా హార్వెస్టర్ నడిపేటప్పుడు. ఆర్పిఎం 1920 కి పైన ఉండే విధంగా చూసుకోవాలి. బి2 గేర్ లో మాత్రమే హార్వెస్టర్ నడపాలని సూచించడం జరిగింది. వరిలో కొయ్య కాళ్లు కాల్చడం వల్ల జరిగే నష్టాలను గురించి వివరించడం జరిగింది. కొయ్య కాళ్ళను తగలబెట్టకుండా భూమిలోనే కలియ దున్నడం వల్ల అది కూడా ఒక ఎరువుల ఉపయోగపడుతుందని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి స్వప్న, జాదవ్, ఎఇఒలు సాహితీ, స్రవంతి, నరేందర్ రైతులు పాల్గొన్నారు.

## బొలెరో ఢీకొని ఇద్దరు మృతి



ప్రజాపక్షం/జన్నారం :మండలంలోని మొర్రిగూడ గ్రామ సమీపాన ప్రధాన రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు ఆదివాసీలు అక్కడికక్కడే మృతిచెందారు. బొలెరో వాహనం మోటార్ సైకిల్‌ను వేగంగా ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. టిఎస్ 16యుఎ 6938 నెంబరు గల బొలెరో వాహనం, టిఎస్ 01ఇపి 6302 నెంబరు గల మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టింది. ప్రమాద తీవ్రతకు బొలెరో వాహనం పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పంట పొలంలో పడింది. మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై పడి తీవ్రగాయాలతో మృతిచెందారు. మృతులు ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు మండలంలోని ఘన్‌పూర్ కు చెందిన దొసండ్ల అంకన్న (55), నాగ్‌పూర్ కు చెందిన సీడం మోతిరాం (45)గా గుర్తించారు. బొలెరో వాహనం డ్రైవర్ షేక్ అల్మాస్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. సంఘటన స్థలాన్ని లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష సందర్శించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం లక్షెటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పోలీసు అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం: ఎస్ఐ




ప్రజాపక్షం / నస్పూర్ :పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాల సందర్భంగా నస్పూర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉపేందర్ రావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని, చట్టాన్ని గౌరవించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫిర్యాదుల కోసం 1930 నంబర్ ఉపయోగాన్ని వివరించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వాడకంతో కలిగే భయంకర పరిణామాలపై హెచ్చరించి, వాటి నుంచి దూరంగా ఉండాలని సూచించారు. మహిళా రక్షణ పరంగా భరోసా కేంద్రం, షీ టీమ్ సేవలను తెలియజేశారు. పోలీసు విధులు, యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ విభాగం బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు సిసి కెమెరాలు, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్‌మెంట్, డయల్ 100 విధానం వంటి అంశాలను ప్రత్యక్షంగా చూపించి, పోలీసులు ఎలా స్పందిస్తారో వివరించారు.ఎఎస్ఐ బషీర్, కోర్టు సిబ్బంది,ఇతరపోలీస్అధికారులు,పాఠశాలఅధ్యాపకబృందంపాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టివేత

ప్రజాపక్షం/మెదక్ :జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడుల్లో పిడిఎస్ బియ్యం పట్టుకున్న సంఘటన మెదక్ జిల్లా, మెదక్ మండల పరిధిలోని రాజ్‌పల్లిలో చోటు చేసుకుంది. రాజ్ పల్లి గ్రామానికి సరిహద్దులోని మాల్బారీ ఫార్మ్‌హౌస్‌లో అక్రమంగా నిల్వ చేయబడిన 22 సంచుల పిడిఎస్ బియ్యం టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం సంచులను మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మెదక్ టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ, జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా, విక్రయాలపై ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈదాడుల్లో సిబ్బంది ప్రశాంత్, నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం
# ప్రతిఒక్కరూ కృషి చేయాలి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి




ప్రజాపక్షం/నిజామాబాద్:తల్లీ బిడ్డకు సరైన పోషణతో ఆహారమందిస్తే ఆరోగ్యంగా ఉంటారని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. గురువారం గుండారం గ్రామంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణమాసంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన ఆహారమందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, తల్లులు, చిన్నారులకు గుడ్లు, పాలు, బాలామృతం, స్నాక్స్ వంటి నాణ్యమైన ఆహార పదార్థాలను అందజేస్తోందని చెప్పారు. సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రూరల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 33 అంగన్‌వాడీ భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాత భవనాలకు మరమ్మతులు, లైటింగ్, బాత్‌రూమ్‌లు, వంటగదుల సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు పంపించామని, త్వరలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. మినీ అంగన్‌వాడీ సెంటర్లలో పని చేస్తున్న టీచర్లను అప్‌గ్రేడ్ చేసి సమాన వేతనాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నర్సరీ తరగతులను ప్రారంభించబోతోందని నర్సరీ నుండి నాల్గవ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలతో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పోషకాహార పదార్థాలు తయారుచేసిన అంగన్‌వాడీ టీచర్లకు బహుమతులు ప్రదానం చేశారు. గర్భిణీల శ్రీమంతంలో పాల్గొని పండ్లు, దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఐసిడిఎస్ పిడిరసూల్‌బి, ఎఎంసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐసిడిఎస్‌సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్: పండించిన పంటలను రైతులు దళారులకు వి క్రయించి నష్టపోవద్దని ఎమ్మెల్సీ డాక్టర్ వంటే రు యాదవ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ప్యాక్స్ ఆధ్వర్యంలో గ జ్వేల్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించగా, అన్నదాతలు కొనుగో లు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్నకు రూ 2400/ మద్దతు ధర ప్రకటించగా, వరి ధాన్యానికి రూ 2389/ పత్తి రూ 8110/ మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కేం ద్రాల్లో విక్రయించిన మొక్కజొన్న, వరి ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలలోనే జమ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే సిసిఐ పత్తి కొనుగోలుకు ము ందుకు రాగా, సూచించిన కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు పండించిన పంటలను ఆరబెట్టుకొని కేంద్రాలకు తేవాలని కోరారు. అ యితే రైతులు నష్టపోకుండా అధికార యంత్రాంగం ప్రత్యేక నిఘా కొనసాగించాలని, అన్నదాతలు ఇబ్బందులు పడకుండా చూడాలని వివరించారు. ఈ కా ర్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, ఎడిఎబాబు నా యక్, మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ, ఫ్యాక్స్ చైర్మన్ బాల్ నర్సయ్య, వ్య వసాయ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు

జిల్లా ,సెషన్స్ న్యాయమూర్తి డాక్టర్ పిపి కృష్ణ అర్జున్



ప్రజాపక్షం/ సంగారెడ్డి :పుల్కల్ పోలీస్ స్టేషన్ పరిధి హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ,సెషన్స్ న్యాయమూర్తి డాక్టర్ పిపి కృష్ణ అర్జున్ తీర్పు వెల్లడించారు. నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధకారులను జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ అభినందించారు. పుల్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసు క్రైమ్ నెం 41/2019 నిందితులు దుదేకుల యాకూబ్, దుదేకుల షహీద్ బేగంలు దోషులుగా నిర్ధారణ అయింది. నిందితులు ఇద్దరికి ఐపిసి 302,307 ఆర్ /డబ్ల్యు, 34 ప్రకారం దోషులుగా తేల్చి జీవిత ఖైదు విధించడంతో పాటు ఒక్కొక్కరికి రూ. 3 వేలు జరిమాన విధించడం జరిగింది. జరిమాన చెల్లించని యెడల 6 నెలల సాదా కారాగార శిక్ష విధించాలని ఆదేశించారు. దుదేకుల యాకూబ్ (45) వృత్తి కూరగాయాల వ్యాపా రం, నివాసం ఇసోసిపేట, రెండవ నిందితురాలు దుదేకుల షహీద్ బేగం, (37) గృహిణి నివాసం ఇసోజిపేట, మండలం పుల్కల్,జిల్లా సంగారెడ్డి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి విజయశంకర్‌రెడ్డిని ,ప్రసాద్ రావు, ఎస్ఐ పుల్కల్ పోలీస్ స్టేషన్ ప్రధాన పరిశోధన అధికారి ఎస్ తిరుపతి రాజు సిఐ జోగిపేటశ్రీనివాస్‌లు ఎస్‌పి అభినందించారు.

## అమరవీరుల దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ




ప్రజాపక్షం/రేగోడ్: మండల కేంద్రంలోని స్థానిక ఎస్ఐ పోచయ్య ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్ నుండి గాందీ చౌక్ బసవేశ్వర్ చౌక్ వరకు పోలీస్ అమరవీరుల జోహార్లు అంటూ నివాదానాలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలం

బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి..

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :గో సంరక్షణలో భాగంగా ఎంఐఎం గుండాల దాడిలో గాయపడ్డ బాధితుడిని పరామర్శించిన బిజెఎల్‌పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి,హైదరాబాద్‌లోని ఘట్కేసర్ దగ్గర గోమాతని రక్షించినందుకు ఎంఐఎం గుండాలు సోనుసింగ్(ప్రశాంత్)పై జరిపిన క్రూర దాడిని బిజెఎల్‌పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.నేడు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో బాధితుడిని సహచర ఎమ్మెల్యేలతో కలిసి వెళ్ళి పరామర్శించారు.అనంతరం వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు.మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.అనంతరం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.గో సంరక్షణ చట్టాలను కఠినతరం చేయాలని,వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.సంబంధిత హోం శాఖను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని చోద్యం చూసినట్లు చూడటం సరికాదని అన్నారు.మజ్లిస్ ఓట్లకోసం రాష్ట్ర ప్రభుత్వం అసదుద్దీన్ ఓవైసీకనుసన్నల్లో హోం శాఖను నడిపిస్తున్నారని మండిపడ్డారు.నిందితులను కఠినంగా శిక్షించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే లు రామారావు పటేల్,పాల్వాయి హరీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



**శాంతియుతంగా నిరసన తెలిపిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్టు చేయడం సిగ్గుచేటు..**

గోరక్షకుడు ప్రశాంత్‌పై కాల్పులు జరిగిన ఘటనకు నిరసనగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావ్ ఆధ్వర్యంలో శాంతి యుతంగా నిరసన తెలియజేస్తుంటే,నాయకులను,కార్యకర్తలను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్భాగ్యకర విధానాలకు నిదర్శనమని బిజెపినిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ మండిపడ్డారు.గురువారం ఖానాపూర్‌లోబిజెపినాయకులతో కలిసి నిరసన తెలిపారు.గో హత్యలను అడ్డుకోలేరు.గోమాత హత్యలను అడ్డుకోవాలని చేస్తున్న వారిపై విద్రోహ శక్తులు కాల్పులు జరిపితే స్పందించలేరనీ,హిందూ ఆలయాల పై దాడి జరిగితే పిచ్చి ప్రకటనలు చేస్తారు.ఈ కార్యక్రమంలో,జిల్లా నాయకులు నల్ల రవీందర్ రెడ్డి,మాదిరే శ్రీను,అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్,పట్టన అధ్యక్షుడు కీర్తి మనోజ్,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలి: కలెక్టర్

ప్రజాపక్షం/సంగారెడ్డి :రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలని,అక్రమ రవాణా నిల్వలపై నమోదు చేసిన 6ఎ కేసుల పురోగతిపై కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారంనాడు సమీక్షించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా నిల్వలపై పౌరసరఫరాల శాఖ నమోదు చేసిన 6ఎ కేసుల పురోగతిపై పౌరసరఫరాల శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, పోలీసు శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జిల్లా పౌరసరఫరాల అధికారి (డీసీఎస్ఓ) డిఎం సివిల్ సప్లై పోలీసు అధికారులు ,ఎసిటిఒ ,సాంకేతిక సహాయకులు ,డిప్యూటీ తహసీల్దారు (ఎన్‌ఫోర్స్‌మెంట్)వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేసుల పరిశీలనలో వేగం తీసుకురావాలని, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. బియ్యం అక్రమ రవాణా వాహనాలను పట్టుకున్నప్పుడు పోలీసు ,రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా వీడియో ఫొటో ఆధారాలను సేకరించి 6ఎ నివేదికకు జతపరిచి సమర్పించాలన్నారు. సాంకేతిక సహాయకులు నమూనాలను వాహనం నంబర్ స్వాధీనం తేదీతో ప్రత్యేక బ్యాగులో భద్రపరచాలని విశ్లేషణ ప్రక్రియను ఫొటో వీడియో కవరేజ్ చేయాలన్నారు. వాటిని నివేదికతో సమర్పించాలని




బియ్యం, రవాణాకు సంబంధించిన బిల్లులను ఎసిటిఒ అధికారులు ఒక రోజులోగా పరిశీలించి వాహన రాకపోకల మూలాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న అక్రమ రవాణా బియ్యం ప్రతి 15 రోజులకు ఒకసారి పత్రికలలో ప్రకటన ఇచ్చి బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని సూచించారు. ప్రభుత్వ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా ,నిల్వలపై కఠిన చర్యలు కొనసాగుతాయని అందుకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాదురి డిఎంసివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్ కమర్షియల్ టాక్స్ అధికారులు పోలీస్ శాఖ అధికారులు సంబందిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలను కలెక్టర్ తనిఖీ



ప్రజాపక్షం/మాక్లూర్ :మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను, గొట్టుముక్కలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కెజిబివిస్కూల్‌ను సందర్శించి, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం, అరటి పండ్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. బాలికలకు ఏకరూప దుస్తులు, టెక్స్‌బుక్స్, నోట్‌బుక్స్ ఇతర మెటీరియల్ పంపిణీ జరిగిందా అని వాకబు చేశారు. భోజనం ఇతర ఆహార పదార్థాలు కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారమందించాలన్నారు. పెండింగ్‌లోని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయించాలఎఇఉదయ్‌కిరణ్‌కు సూచించారు. అలాగే గొట్టుముక్కులలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి సేకరించిన ధాన్యం నిల్వలను పరిశీలించి రికార్డులలో పొందుపర్చిన వివరాలను తనిఖీ చేశారు. వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శేఖర్, ప్రిన్సిపాల్ స్రవంతి ఉన్నారు.

## విద్య, వైద్యంపై సర్కార్ స్పెషల్ ఫోకస్

స్కూల్స్, హాస్పిటల్స్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు



ప్రజాపక్షం/మెదక్ :తెలంగాణలోని ప్రజా పాలన కాంగ్రెస్ సర్కార్ విద్య,వైద్యంపై స్పెషల్ ఫోకస్ పె ట్టిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ తెలిపారు.గురువారం మెదక్ మండలం లోని లోని రాజపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్, మెదక్‌లోని గవర్నమె ంట్ గర్ల్స్ హైస్కూల్, బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లతో పాటు ప్రభుత్వ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ సమాజంలో ఉన్న గొప్పగొప్ప వాళ్లంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనన్నారు.బ ంగా రు భవిష్యత్ కు పునాది పాఠశాల స్థాయేనని, ఈ దశలో ఏలాంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా చదువుపైనే దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.డాక్టర్లు, సిబ్బంది నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. స్కూల్స్‌లో వి ద్యార్థులకు, హాస్పిటల్‌లో రోగులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. ఇకపై స్కూల్స్, హాస్పిటల్‌పై ఆకస్మిక తనిఖీలు ఉంటాయని ఎమ్మెల్యే స్ప ష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా స్కూల్స్ విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధనపై ఆరా తీశారు. స మ స్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొజ్జ పవన్, దొంతి ముత్యం గౌడ్, అరవింద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్ లతో పాటు ఆయా పాఠశాలల టీచర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర పొందండి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాపక్షం / నస్పూర్ :రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టరు కుమార్ దీపక్ అన్నారు.గురువారం నస్పూర్ లోని సమీకృ త జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని తన ఛాంబర్‌లోధాన్యం కొనుగోలు సంబంధిత గోడ ప్రతులను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు రూ. 2,389, సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2,369 చొప్పున మద్దతు ధర నిర్ణయించడం జరిగిందన్నారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ. 500 చె ల్లించడం జరుగుతుందని తెలిపారు.రైతులు నిబంధనలను పాటిస్తూ తేమ శాతం, తాలు ,తప్ప లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు వంటివి సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజరు శ్రీకళ తదితర అధికారులు పాల్గొన్నారు.




**బాధితులకు పరిహారం చెక్కు అందజేత**

జిల్లాలోని మంచిర్యాల పట్టణ పరిధిలో గల జాఫర్ నగర్ లో విద్యుత్ ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన బాధితులకు పరిహారం చెక్కును అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో విద్యుత్ ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన బాధితులు చిట్టోజు శరణ్యకు 36 వేల రూపాయల పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలోని జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన చిట్టోజు శరణ్య విద్యుత్ ప్రమాదంలో తన ఇంటిని కోల్పోయినందున, రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద బాధితులకు 36 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో తక్షణ ఆర్థిక సహాయం క్రింద 7 వేల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.

## రోడ్లపై గుంతలు.. పట్టించుకోని ప్రభుత్వం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని కామారెడ్డిసిరిసిల్ల ప్రధాన రహదారి వెంట రాగట్ల పల్లి నుండి హరిదాస్ నగర్, పదిర గ్రామాల మధ్యలో ఏర్పడ్డ గుంతలు అతి ప్రమాదకరంగా మారాయి. ఈ రహదారిపై వెళ్లే వాహనదారులు గుంతలను తప్పించబోయి ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలు దూరం నుండి గుర్తించలేక, సడన్ బ్రేకులు వేయడం వలన వెనక వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రతి రోజు ప్రమాదపుటంచున ప్రయాణాలు చేస్తున్నామని, రోజు వందల సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు రహదారిపై ప్రయాణం చేస్తున్నారని, వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు. అలాగే ఎల్లారెడ్డిపేట కొత్తబస్టాండు ప్రాంగణంలో ఏర్పడ్డ పెద్ద గుంత వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మరమ్మత్తులు చేపట్టి ప్రజల సమస్యలను తీర్చాలని కోరుతున్నారు.

## జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలి: ఇన్‌చార్జి కలెక్టర్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు చేస్తూ.. జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేలా పని చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెసిడెన్షియల్, అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం: సిపి



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ సిపి గౌస్ ఆలం తెలిపారు. నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. డాగ్‌స్క్వాడ్ (పోలీసు జాగిలాలు), ఆయుధాలు, అన్ని రకాల తుపాకులు, అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్‌గన్స్, షెల్స్, బాంబు నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని వివరించారు. డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, పోలీసులు వినియోగించే కమాండ్ కంట్రోల్ వాహనం, అల్లరిమూకలను చెదరగొట్టేందుకు వినియోగించే స్మోక్ షెల్స్‌ను పేల్చేందుకు వీలుగా ఉండే వజ్ర వాహనంతో పాటు ప్రదర్శనలో ఉంచారు. షీటీం, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, యాంటీ నార్కోటిక్ సెల్, ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు వాటి గురించి పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలు తెలిపే స్టాల్‌ను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31 వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సిపి తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, విద్యార్థులు ఈ పోటీలలో , కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి: డిసిపి



**ప్రజాపక్షం/ముత్తారం :** రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మంథని పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛంద సంస్థల రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ వారి సమక్షంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి దాతలు స్వచ్ఛందంగా ఇచ్చిన రక్తం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం జరిగి మహిళలు చనిపోతున్నారని, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోల్పోయి, సకాలంలో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. మానవసేవలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశామని, దాదాపు నాలుగు వందల మందికి పైగా దాతలు రక్తం ఇచ్చి విజయవంతం చేసినట్లు డీసీపీ తెలిపారు. మెగా రక్తదాన శిబిరంలో మంథని సిఐ బి. రాజు, ఎస్సై 2 సాగర్, ముత్తారం ఎస్సై రవి కుమార్, ఎస్సైలు సుదర్శన్, మల్లయ్య, కానిస్టేబుళ్లు దుబాసి రమేష్, రత్నం సురేందర్, అనిల్, రైటర్ నర్సయ్య, హెచ్ జీ మురళీ, రక్తదానం చేసిన పోలీసు సిబ్బందిని డీసీపీ కరుణాకర్, ఏసిపి ఎం. రమేష్, మంథని ఎస్సై దేగ రమేష్ అభినందించారు. ఇదే సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పాత్రికేయులతో మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రత్యేక సాక్షి మంథని ఆర్సీ రిపోర్టర్ మంథని లక్ష్మణ్, అక్షర వేదం దిన పత్రిక రిపోర్టర్ అనంపల్లి స్వామి రక్తదానం చేశారు. అనంతరం డీసీపీ కరుణాకర్ చేతుల మీదుగా పాత్రికేయులు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్, తోటి పాత్రికేయులు, రక్తదానం చేసిన రిపోర్టర్ లను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ శ్రీనివాస్, ఆకుల వేణు, ఆకుల రాజు, మాదాసి శ్రావణ్ కుమార్, ఏగోలపు సంతోష్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతుకు గిట్టు బాటు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రలు: చైర్మన్



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో గురువారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు గిట్టు బాటు ధర కల్పించేందుకు వారికి అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం అమ్ముకునే రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే అమ్ముకోవాలని సూచించారు. ఎంత ధాన్యమైన కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధర కంటే బోనస్‌గా ఐదు వందలు అదనంగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ వసంత రావు, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి రాములు, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ కరుణాకర్, శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు గాల్‌రెడ్డి, రాము, అజీస్, వెంకటేష్, శ్రీనివాస్, చిరంజీవి,నాగరాజు, పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన డిఇఒ

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా డీ ఈ వో రాము మల్యాల మండలం కే జి బి వి, నూక పెల్లి ప్రాథమిక పాఠశాల లను గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలోని రికార్డులను పరిశీలించారు. నూక పెల్లి ప్రాథమిక పాఠశాల లో నీ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,మెను ప్రకారం పాటించాలని లేనిచో హెచ్ ఎం లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. లైబ్రరీ పీరియడ్ లను పరిశీలించి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను తెలుసు కొని వారిని ప్రశంశించారు. విద్యార్థుల వివరాలను పరిశీలించి కార్యచరణ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మల్యాల ఎం ఈ వో జయ సింహ రావు,ఆయా పాఠశాలల ప్ర దా నో పాధ్యయులు స్పెషల్ ఆఫీసర్ స్రవంతి తది తరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/రుద్రంగి:** రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో అలాగే ప్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, గురువారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగ హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రూ. 20 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ గుర్తు చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్తున్నామని వివరించారు. రాజన్నకు విశేష పూజలు, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, ప్యాక్స్ డైరెక్టర్ కేసిరెడ్డి నర్సారెడ్డి, గండి నారాయణ, గంగానర్సయ్య, మనోహర్, శ్రీనివాస్,గంగాధర్, లింగం, అశోక్, బాపురావు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

'సుడా' చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి హవేలీలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. కొత్తపల్లిలో మొత్తం 181 ఇళ్లు మంజూరు కాగా గురువారం 15 ఇళ్లకు నరేందర్‌రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సంధర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంకా మిగిలిపోయిన అర్హులకు సైతం మంజూరు చేస్తామని, స్థానిక నాయకులు వెంటనే మిగిలిపోయిన లబ్దిదారుల జాబితా తయారు చేసి సంబంధిత పత్రాలు ఇవ్వాలని సూచించారు. అర్హులైన చివరి లబ్దిదారుని వరకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్‌కుమార్, వార్డు ఆఫీసర్లు అబ్దుల్ అలీ, నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, దుబ్బాసి కుమార్, చిల్క హనుమత్ రెడ్డి, ఎర్రం కనకరెడ్డి, యాస్వాద రాజు, జేరిపోతుల వాసు, కుతాటి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, బూసా వీరు, గున్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోతుల నివారణకు ప్రత్యేక చర్యలు: సిపిఐ



**ప్రజాపక్షం/చేర్యాల:** కోతుల బెడదను శాశ్వతంగా నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలోని కార్యకర్తలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో వేల సంఖ్యలో కోతులు విచ్చలవిడిగా విజృంభిస్తూ మనుషులపై దాడులు చేస్తున్నాయని దాడుల్లో ఎంతో మందికి తీవ్రగాయాలపాలై క్షతగాత్రులుగా మారి చనిపోయిన సంఘటనలు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయాలు, పండ్ల తోటలు, చిరు ధాన్యాలు ధ్వంసం చేస్తూ రైతాంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటిపై కప్పులు చెడగొట్టి, ఇండ్లోకి ప్రవేశించి ఇంట్లో ఉన్న గృహిణులు, చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులకు పాల్పడుతూ విధ్వంసం సృష్టిస్తున్నాయని అన్నారు. కోతులను శాశ్వతంగా నివారించేందుకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించి ప్రతి జిల్లాకు రెండు వందల ఎకరాల ప్రభుత్వ ఫారెస్టు భూమిని కేటాయించి ప్రహారి గోడ నిర్మించి అందులో కోతులను చేర్పించి ఆహారంగా అందించాలని ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్‌రెడ్డి, కుడిక్యాల బాల్ మోహన్, మల్లం అంజయ్య, ఏఐటీయూసీ నాయకులు పర్వతం శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి: ఎసిపి

**ప్రజాపక్షం/సిద్దిపేట:** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ అన్నారు. సిపి ఆదేశాల మేరకు పట్టణ ప్రజల భధ్రతను దృష్టిలో ఉంచుకోని మున్సిపల్ కమిషనర్ సహకారంతో రోడ్డుకి ఇరువైపుల పెరిగిన మొక్కలను తోలగించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ విజయ భాస్కర్, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/గంగాధర:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. గంగాధర మండలంలోని హిమ్మత్ నగర్, గట్టుభూత్కూర్, చిన్న ఆచంపల్లి, పెద్ద ఆచంపల్లి, గర్శకుర్తి తాడిజెర్రి, రంగారావు పల్లి, ఉప్పరమల్యాల, కురిక్యాల, మల్లాపూర్, వెంకంపల్లి, మధురానగర్ గ్రామాల్లో గురువారం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురికావద్దని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడివో దమ్మని రాము, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, సాగి అజయ్‌రావు, బూరుగు గంగన్న, రాజగోపాల్ రెడ్డి, రోమాల రమేష్, పడితపల్లి కిషన్, చక్రపాణి, శ్రీనివాస్, లక్ష్మణ్, హన్మంతరెడ్డి, మహేష్, ఆనంద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి చేసి భూమి సారవంతం పెంచాలి

ఎమ్మెల్యే విజయ రమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రారంభించారు. అనంతరం విజయ రమణారావు మాట్లాడుతూ సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో సన్న వడ్లకు ఎప్పుడు కూడా బోనస్ ఇవ్వని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోని మాజీ మంత్రులు ప్రస్తుతం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రైతుల సంక్షేమాన్ని పట్టని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పంటల మార్పిడి వల్ల సారవంతమైన భూములు తయారు అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. రైతులు పంటల మార్పిడి పై దృష్టి సారించాలని కోరారు. ఐకెపి సెంటర్ లో ఉన్న చోట్ల కూడా పిఎసిఎస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణు, డి సి ఓ శ్రీమలా, డిఎం శ్రీకాంత్, డి ఎం ఓ ప్రవీణ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,సాయిరి మహేందర్, పన్నాల రాములు, పడాల అజయ్,జానీ, పలువురు జిల్లా అధికారులు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# కామన్ డైట్ మోనూ తప్పనిసరిగా పాటించాలి

కలెక్టర్ కె. హైమావతి



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.విద్యార్థులకు వడ్డిస్తున్న అన్నం, పెసర పప్పు, బీరకాయ, టమాటాకూర, పచ్చిపులుసు చూసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పచ్చిపులుసు పెట్టొద్దని ముందే చెప్పాం కదా, మళ్ళీ ఎందుకు పెట్టారని ప్రశ్నించగా, ప్రిన్సిపాల్ వంట సిబ్బంది రాలేదు అని అన్నారు.కలెక్టర్ సాకులు చెప్పవద్దని వెంటనే పచ్చిపులుసు తీసేసి కూర తోనూ విద్యార్థులకు భోజనం వడ్డించారు.మెనూ పాటించట్లేదని ప్రిన్సిపాల్ ఫిర్యాదు చేయడంతో డీఈఓకి ఫోన్ చేసి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం దుద్దెడ గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.రిజిస్టర్ చేక్ చేసి ఈ రోజు హాజరు కాని సిబ్బందికి ఈ రోజు జీతంలో కోత విధించాలని డీఎంఅండ్‌హెచ్‌ఓకి ఫోన్ ద్వారా ఆదేశించారు.సమయానికి విధులకు హాజరై ప్రజలకు సేవ చేయాలన్నారు.

**చేర్యాలలో**

చేర్యాల మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సెంటర్‌లో పాడి క్లీనర్, తేమ శాతం కొలత యంత్రాలు, కాంటలు, టార్పలిన్ కవర్లు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు.గత పది రోజులుగా సెంటర్‌లో ఆరబోయిన తేమశాతం వచ్చిన కూడా కొనుగోలు చేయట్లేదని రైతులు కలెక్టర్‌కి విజ్ఞప్తి చెయ్యగా తేమశాతం వచ్చిందని వడ్లు క్లీనింగ్ చేయించి వెంటనే గన్నిలలో నింపి లోడ్ చేయించాలని సెంటర్ సిబ్బంది, తహసీల్దార్‌ను ఆదేశించారు.మండలంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు పర్యవేక్షణ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.అనంతరం ప్రాంగణంలోని మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తేమశాతం తనిఖీ చేశారు.మొక్కజొన్నలు ఎండాక క్లీనింగ్ చేసి వెంటనే లోడ్ చేయ్యాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/రామడుగు:** రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం మండలంలోని వెదిర రైతు వేదిక ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ టీ సెర్ప్ ఆద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వం వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకం రూ.2389 సాధారణ రకం ధాన్యానికి రూ.2369 అందిస్తుందన్నారు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్న రకాలకు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తుందని పేర్కొన్నారు. రైతులు తమ పంటను తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకుని నష్టపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, గన్నీ సంచులు తదితర వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కొక్కెరకుంట మోతె దత్తోజిపేట తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల, నాయకులు పంజాల శ్రీనివాస్, పులి ఆంజనేయులు, ఎంపిడివో రాజేశ్వరి తదితరులున్నారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్‌కు ఆల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 14,17 బాల బాలికల బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. క్రీడల ద్వారా ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని, తద్వారా విద్యార్థులు ఖ్యాతి గడిసారని తెలిపారు. క్రీడల ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలో విద్యార్థులకు అత్యుత్తమ వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ప్రాథమికంగా పాఠశాలలో అర్హత పరీక్ష నిర్వహించి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి అండర్ 17 విభాగంలో పాఠశాలకు చెందిన బి.సిద్దార్థ, బి.రణధీర్, టి.ముగ్ధ, ఎస్.జస్టిన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. జగిత్యాలలో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీలలో అండర్ 14 విభాగంలో సిహెచ్.రియాన్ష్, టి.సాయి అక్షిత్, పి.సహస్ర, బి.మృనాలి, విధాత్రి, జి.సంకృతిలు ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ విజయాన్ని సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం లోని ముత్తారం కు చెందిన మండల లక్ష్మణ్ కి రూ 1,25,000 వేల ఎల్‌ఓసి మంజూరు చేసి ఇప్పించారు.మంథని నియోజకవర్గంలోని ముత్తారం కు చెందిన మండల లక్ష్మణ్ కి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన ( 1,25,000 ఎల్ ఓ సి) నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్‌ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1,25,000 వేల ఎల్‌ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.చికిత్స కోసం 1,25,000 వేల ఎల్ వో సి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# క్రీడ

# శతక్కొట్టిన ప్రతీక, మంధాన..

### కివీస్‌కు 341 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది భారత్



చావోరేవో పోరులో భారత బ్యాటర్లు దంచేశారు. ఓపెనర్లు ప్రతీకా రావల్ (122), స్మృతి మంధాన(109) న్యూజిలాండ్ బౌలర్లకు మూడు చెరువుల నీళ్లు తాగిస్తూ బౌండరీలతో రెచ్చిపోయారు. వరల్డ్ కప్ చరిత్రలోనే రికార్డు భాగస్వామ్యంతో భారీ స్కోర్‌కు గట్టి పునాది వేశారిద్దరూ. రెండొందలు జోడించిన ఈ ద్వయం వెనుదిరిగాక. జెమీమా రోడ్రిగ్స్(76 నాటౌట్) విధ్వంసక హాఫ్ సెంచరీతో స్కోర్‌బోర్డును ఉరికించింది. వర్షం అంతరాయంతో మ్యాచ్‌ను 49వ ఓవర్లకు కుదించగా.. జెమీమా, రీచా ఘోష్(4 నాటౌట్) చెరొక బౌండరీ కొట్టడంతో.. టీమిండియా ప్రత్యర్థికి 241 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. సెమీస్ బెర్తును నిర్ణయించే మ్యాచ్‌లో భారత బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ఓపెనర్లు స్మృతి మంధాన(109).. ప్రతీకా రావల్(122)లు న్యూజిలాండ్ బౌలర్లను ఉతికేశారు. పవర్ ప్లేలోనే రన్స్ పిండుకున్న ఈ ద్వయం ఆ తర్వాత మరింత జోరు పెంచింది. ఇద్దరూ పోటాపోటీగా బౌండరీలతో చెలరేగి.. శతకాలు సాధించారు. సెంచరీ తర్వాత సుజీ బేట్స్ ఓవర్లో సిక్సర్‌కు యత్నించిన మంధాన బౌండరీ వద్ద దొరికిపోయింది. దాంతో.. 212 పరుగుల వద్ద టీమిండియా తొలి వికెట్ కోల్పోయింది. అనంతరం.. బ్యాటింగ్ ఆర్డర్లో ముందొచ్చిన జెమీమా రోడ్రిగ్స్ (74 నాటౌట్)సైతం దూకుడుగా ఆడింది. కాసేపటికే ప్రతీక మెగా టోర్నీలో మొదటి శతకం బాదేసింది. 108 పరుగుల వద్ద ప్రతీక ఇచ్చిన తేలికైన క్యాచ్ వదిలేసింది. కానీ, కాసేపటికే అమేలియా కేర్ ఓవర్లో వరుసగా రెండో సిక్సర్ కొట్టబోయిన ప్రతీక ఔటయ్యింది. అప్పటికి టీమిండియా స్కోర్.. 288. ఓపెనర్లు స్వల్ప వ్యవధిలో పెవిలియన్ చేరినా.. జెమీమా బౌండరీలతో విరుచుకుపడింది. కట్, స్వీప్.. ఆటాకింగ్ షాట్లతో ఫోర్లు బాదుతూ వన్డేల్లో 8వ అర్ధ శతకం పూర్తి చేసుకుంది. కార్సన్ ఓవర్లో మూడు ఫోర్లు కొట్టిన జెమీమా జోరుకు వర్షం అంతరాయం కలిగించింది. ఆట నిలిచే సమయానికి .. 329–2తో ఉన్న టీమిండియా.. 49 ఓవర్లకు మ్యాచ్‌ను కుదించగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (10) వికెట్ కోల్పోయింది. అయితే.. జెమీమా, రీచా ఘోష్ (4 నాటౌట్)లు చెరొక ఫోర్ బాదగా కివీస్‌కు 341 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది భారత్.



## రెండో విజయంతో సిరీస్ పట్టేసిన ఆస్ట్రేలియా

భారీ అంచనాలతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత జట్టుకు మరో పరాభవం ఎదురైంది. పెర్త్‌లో ఓటమి నుంచి తేరుకొని చెలరేగిపోతారనుకుంటే ప్రధాన బ్యాటర్లు తేలిపోయారు. ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న రోహిత్ శర్మ(73), శ్రేయాస్ అయ్యర్(61)లు అర్ధ శతకాలతో మెరిసినా.. బౌలర్లు ఉసూరుమనిపించారు. మాథ్యూ షార్ట్(74), కూపర్ కాన్లీ(61 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించి ఆతిథ్య జట్టుకు సిరీస్ విజయాన్ని కట్టబెట్టారు. నామమాత్రమైన మూడో వన్డే అక్టోబర్ 25న సిడ్నీలో జరుగనుంది. వర్షం అంతరాయం నడుమ సాగిన తొలి వన్డేలో చిత్తుగా ఓడిన భారత జట్టు రెండో వన్డేలోనూ చేతులెత్తేసింది. టాపార్డర్‌లో విరాట్ కోహ్లీ(0) రెండోసారి డకౌట్ కాగా.. రోహిత్ శర్మ(73), శ్రేయాస్ అయ్యర్(61)లు పోరాడారు. 118 పరుగులు జోడించి భారీ స్కోర్‌కు బాటలు వేశారు. కానీ, గత మ్యాచ్‌లో దంచేసిన కేఎల్ రాహుల్(11) విఫలమవ్వగా.. అక్షర్ పటేల్(44) కీలక ఇన్నింగ్స్ ఆడడంతో నిర్ణీత ఓవర్లలో టీమిండియా 9 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. అయితే.. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయలేకపోయారు. ఛేదనలో అర్ష్‌దీప్, హర్షిత్ రానాలు ఆరంభంలోనే మిచెల్ మార్ష్(11), ట్రావిస్ హెడ్(26)లను ఔట్ చేసి ఒత్తిడి పెంచారు. కానీ, మాథ్యూ షార్ట్(74), కాన్లీ(61 నాటౌట్)లు హాఫ్ సెంచరీలతో చెలరేగారు. షార్ట్ వెనుదిరిగాక.. ఓపెన్ అండతో ఇన్నింగ్స్ నిర్మించాడు కాన్లీ. వీరిద్దరూ కీలక భాగస్వామ్యంతో జట్టును గెలుపు దిశగా నడిపారు. అయితే.. విజయానికి 19 పరుగులు అవసరమైన వేళ ఔటయ్యాడు. అనంతరం సుందర్.. సిరాజ్ చెరొక వికెట్ తీసినా కాన్లీ కూల్‌గా ఆడాడు. అర్ష్‌దీప్ వేసిన 47వ ఓవర్లో రెండు బంతులకు రెండు సింగిల్స్ తీయగా.. మూడో బంతి వైడ్ కావడంతో ఆసీస్ 2 వికెట్ల తేడాతో గెలుపొంది మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ పట్టేసింది.

# ఫోకస్

## 'కిరణ్ ' సాయం




మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి 'కిరణ్ హెల్ప్‌లైన్' ఎంతో ఉపయోగకరం. భారత ప్రభుత్వం 2020లో ప్రారంభించిన ఈ హెల్ప్‌లైన్‌ను, మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారిని తక్షణ సహాయం అందించేందుకు ఏర్పాటు చేశారు. ఇది నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ (ఎన్ఐఎంహెచ్ఎఎన్ఎస్), ప్రభుత్వ ఆసుపత్రులు, స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త సహకారంతో నడుస్తుంది.

**హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ (ఉచితం) నంబర్:** 18005990019 (ఇది వారానికి 7 రోజులు, రోజుకు 24 గంటలూ అందుబాటులో ఉంటుంది. దేశవ్యాప్తంగా ఎక్కడి నుంచి అయినా డయల్ చేయవచ్చు. ఇందులో బహు భాషా సౌకర్యం ఉంటుంది. తెలుగుతోసహా 13 కంటే ఎక్కువ భారతీయ భాషల్లో సేవలు అందిస్తున్నది). కిరణ్ హెల్ప్‌లైన్ ద్వారా తక్షణ కౌన్సెలింగ్, ఆందోళన, నిరాశ, ఒత్తిడి, భయాందోళన, డిప్రెషన్ వంటి సమస్యలకు తక్షణ సలహా, అత్యవసర సహాయం, ఆత్మహత్య ఆలోచనలు లేదా తీవ్రమైన మానసిక సమస్యలతో బాధపడుతున్నవారికి ప్రాథమిక మద్దతు, సరైన మార్గనిర్దేశనం, అవసరమైతే సమీప ఆసుపత్రులు, మానసిక ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేయడం వంటి పలు సేవలు అందుతున్నాయి. ఇందులో, గోప్యత హామీ కొనసాగుతుంది. సంప్రదించిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతారు. ఆటోమేటిక్ సిస్టమ్ మీకు కావలసిన భాషను ఎంచుకునే అవకాశం ఇస్తుంది. అర్హత కలిగిన కౌన్సెలర్ లేదా మానసిక ఆరోగ్య నిపుణుడు మాట్లాడతారు. సమస్యను విని, ఆ పరిస్థితిని అధిగమించేందుకు సూచనలు ఇస్తారు. ఆందోళన, ఒత్తిడి, డిప్రెషన్ అనుభవిస్తున్న వారు, ఆత్మహత్య ఆలోచనలు కలిగినవారు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు, వారి సంరక్షకులు లేదా సహాయం అవసరమని భావించే ఎవరైనా హిరణ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చు. మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నవారే కాదు.. వారి సన్నిహితులు లేదా కుటుంబ సభ్యులు లేదా బాధ్యత గల పౌరులు ఎవరైనా సరే 'కిరణ్' సాయం పొందవచ్చు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారు, ప్రత్యేకించి ఆత్మహత్య చేసుకోవాలన్న అభిప్రాయంతో ఉన్నవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటే, ప్రాణాలు కాపాడినవారవుతారు.







## సూపర్ సీనియర్ల వ్యాపకం..



సీనియర్ సిటిజన్ అనగానే జీవితం ముగిసిందనే భావన చాలా మందిలో ఉంటుంది. కానీ, మనసు ఆరోగ్యంగా ఉండాలేగానీ, ఉత్సాహంగా జీవిత చివరి పర్వాన్ని పూర్తి చేసుకోవడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. జపాన్‌లో సూపర్ సీనియర్ల వ్యాపకమే ఇందుకు ఉదాహరణ. అక్కడ 80 సంవత్సరాలు దాటిన ఎంతో మంది 'ఇన్‌వెన్షన్ సీనియర్ సొసైటీ'లో సభ్యులుగా పనిచేస్తూ, గృహ సహాయ పరికరాలు, వాకింగ్ ఎయిడ్స్, లైట్ టూల్స్ వంటి అనేక ఆసక్తికరమైన పరికరాలను రూపకల్పన చేస్తున్నారు. జపాన్‌లో జనాభా క్రమంగా తగ్గిపోతున్నది. దీనితో దేశ ఆర్థిక వ్యవస్థకు తమవంతు కృషి చేస్తామంటూ సూపర్ సీనియర్లు ముందుకు వచ్చారు. వారికి ప్రభుత్వం, కుటుంబ సభ్యులు, వివిధ సంస్థలు కలిసి ఉత్పాదకత, కొత్త ఆవిష్కరణలకు అవకాశాలను కల్పిస్తున్నారు. దేశ అభివృద్ధిలో వీరి పాత్రను స్థిరపరిచే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కొత్తగా నేర్చుకుంటున్న పాఠాలకు స్వీయ అనుభవాలను జోడించి, సూపర్ సీనియర్లు వివిధ రకాల చిన్నచిన్న పరికరాలు రూపొందిస్తున్నారు. వీటిలో, సులభంగా వాడదగిన వాకింగ్ స్టిక్స్, లైట్ వర్చ్యువల్ టూల్స్, ఇంటి పనులకు బదలాయించే చిన్నపరికరాలు, ఆరోగ్య సంరక్షణకు నూతన పరికరాలు వంటివి ఉన్నాయి. 'జెరోంటెక్నాలజీ' అనే ప్రత్యేక రంగం వీరిద్వారా అభివృద్ధి చెందుతున్నది. ఇందులో హ్యూమనాయిడ్ హెల్పర్లు, స్మార్ట్ హోమ్స్, హెల్త్‌కేర్ ప్లాట్‌ఫామ్‌లు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలు ఉంటాయి. వీటి ద్వారా ఎంతో మంది వృద్ధులకు ఆధునిక పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయి. డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా, వృద్ధులు తమ సామాజిక సంబంధాలను మెరుగుపరచుకుంటున్నారు. పెద్ద అక్షరాలు, సులభమైన నావిగేషన్, వర్చ్యువల్ గ్రూప్‌యాక్టివిటీలు వంటి అధునాతన ఆవిష్కరణలు వృద్ధులకు మరింత చేరువగా మారాయి. జపాన్‌లో సీనియర్ ఆవిష్కర్తలు పరిపక్వత, జీవనానుభవంతో ఎన్నో కొత్త పరికరాల రూపకల్పన చేయడమే కాదు, తమ కృషితో దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ విశేష కార్యక్రమాల ద్వారా, వృద్ధులు పూర్తిగా క్రియాశీలంగా, అవ్యహతంగా, స్మార్ట్ జనబంధంగా జీవించేందుకు అవకాశాలు విస్తరిస్తున్నాయి. జపాన్ సూపర్ సీనియర్ల జీవన విధానాలు సీనియర్ సిటిజన్లకు మార్గదర్శకం.



## కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం

### ఎఐటియుసి హన్మకొండ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** అన్నిరంగాలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధంకావాలని ఎఐటియుసి హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ఎఐటియుసి సమావేశంలో బండి నర్సయ్య మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాట రూప కల్పన చేయడానికి ఈనెల 26న వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవణలో జరిగే ఎఐటియుసి మండల మహసభను విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులు, స్కావెంజర్లు, హమాలీ కార్మికులు, భవణ నిర్మాణ కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్స్, ఆశ, అంగన్‌వాడీ, రెండవ ఎఎన్ఎంలు తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కొక్కుల రాజేందర్, గాలి సమ్మయ్య, జనగాం శోభ, తోట సంపత్,సంగు పోషమ్మ, నార్లగిరి సరిత, జనగాం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాలనీలలో వసతులు కల్పించాలి : గురుజపల్లి




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సింగరేణి కాలనీలలో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలని సిపిఐ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి గురుజపల్లి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కొమురయ్య భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రామప్ప, 1000 క్వార్టర్స్, మాధవరావు పల్లి, బిసి కాలనీలలో శ్మశాన వాటికలు లేక కార్మిక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ అంశాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు గతంలోనే వివరించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, సింగరేణి జిఎంకు శ్మశాన వాటికల విషయాన్ని అధికారులకు చెప్పడం జరిగిందని ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాల్లో సుమారు 20,000 మంది కార్మికుల నివాసం ఉంటున్నారని ఈ ప్రాంతానికి దహనసంస్కారాలకు శ్మశానవాటిక లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్, జిఎంలు స్పందించి శ్మశాన వాటికలు ఏర్పాటుచేయాలని సుధాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నాయకులు గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజలకు ఎర్రజెండానే అండ

### సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా




**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** పేదల ప్రజల అండగా ఎర్ర జెండా ఎప్పటికీ ఉంటుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. ఆళ్లపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి 12 పంచాయితీల సిపిఐ కార్యకర్తలు హాజరయ్యారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా సాబీర్‌పాషా పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఐదు లక్షల మందితో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నామని, ఈ మహాసభకు కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు, అంతర్జాతీయ నాయకులు సుమారు 40దేశాల నుంచి హాజరవుతారని తెలిపారు. మహాసభకు ఆళ్లపల్లి మండలం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరుకావాలని ఆయన కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టులకు పుట్టినిల్లు అన్నారు. సర్వదేవభట్ల రామనాథం, దేవునూరి శేషగిరిరావు, నల్లమల గిరి ప్రసాద్, మహమ్మద్ రజబ్ అలీ, తదితర పోరాట యోధులు ఖమ్మం జిల్లావాసులు కావడం గర్వకారణమన్నారు. తొలి నుంచి కమ్యూనిస్టులను ఆదరించి అనేక విజయాలు అందించి, 1952, 1957 రెండు పర్యాయాలు అవిభక్త కమ్యూనిస్టు పార్టీకి అఖండ విజయాలను అందించిందని, అనేక పర్యాయాలు ఖమ్మం జిల్లా నుంచి పలువురి కమ్యూనిస్టులు శాసన సభ్యులుగా గెలుపొందారని గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వందల గ్రామాలలో పేదలకు ప్రభుత్వ భూములు పంచేందుకు సిపిఐ పోరాడిందని, గిరిజనులకు పోడు భూములు దక్కినందుకు పార్టీ విరోచితంగా పోరాడిందన్నారు. దుమ్ముగూడెం నుంచి గోదావరి జలాలు తెచ్చి గోదావరి కృష్ణ జలాల అనుసంధానంతో అభివృద్ధిలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. జిల్లాలో సహజ వనరులను కాపాడేందుకు బయ్యారం ప్రాంతంలో విలువైన ఖనిజ సంపదను కాపాడటంలో వీరోచిత పాత్ర నిర్వహించిందన్నారు. కాగా సమావేశంలో పలు కుటుంబాలు సాబీర్‌పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాబీర్‌పాషా మాట్లాడారు. పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడు అండగా సిపిఐ ఉంటుందన్నారు. పార్టీని కాపాడేకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు గొగ్గల కృష్ణ, మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, ఎస్‌కె రహీం, ప్రచార కార్యదర్శి కేసరి శివ, గుంతోజు సదానంద చారి, గొగ్గల లక్ష్మి, దీకొండ మల్లేష్, రేసు సురేందర్, మలిపెద్ది లాజర్, కుంట సహదేవ్, గుంతోజు శివ, వగలబోయిన రమేష్, సుతారి కాంతారావు, జోగా మల్లేష్, ఈసం రమేష్, సాధిక్, రాజేందర్, నరెడ్ల కృష్ణయ్య, పూనెం సూర్యనారాయణ, కందిమల్ల రాజు, సతీష్, దీకొండ గణేష్, కొమ్మ మహేష్, అరేం రామకృష్ణ, మద్దెల వెంకటేశ్వర్లు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి సాధ్యం

### సింగరేణి ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి
### మణుగూరు, గోదావరిఖని సంఘటనల కారకులపై చర్యలు తీసుకోవాలి
### గుర్తింపు సంఘం (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ డిమాండ్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం/పెద్దపల్లి :** సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటనే బొగ్గు ఉత్పత్తి నిరాటకంగా సాధ్యమవుతుందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంస్థ మనుగడగే ప్రమాదం ఎర్పడుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనిన్ గుర్తింపు సంఘం (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. గురువారం సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ కుమార్‌ను కలిసిన ఆయన పలు సమస్యలను మెడికల్ ఆఫీసర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంస్థ మనుగడకు ప్రమాదమని, కార్మికులకు, వారి కుటుంబాలకు, రిటైర్డ్ ఉద్యోగులకు సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు, వారి కుటుంబాలు, సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఆస్పత్రిలో మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సరైన వైద్య సేవలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే యాజమాన్యం అన్నిరకాల మందులను అందుబాడులో ఉంచి, వైద్య పరీక్షలకు పరికరాల సమకూర్చాలన్నారు. ఇటీవల మణుగూరు, గోదావరిఖనిలో జరిగిన సంఘటనలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి ప్రధాన ఆస్పత్రితో పాటు అన్ని ఏరియా ఆస్పత్రుల్లో ప్రత్యేక వైద్యులను, మహిళా, పిల్లల వైద్యులను, రేడియాలజిస్టులతో పాటు టెక్నీషియన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా రోగ నిర్ధారణ చేసే బిసి మిషన్లు, ఇసిజి, టూడి ఎకో, స్కానింగ్, సిటి, ఎంఆర్ఐ మిషన్లను అందుబాటులోకి తేవాలన్నారు. కొన్ని ఆస్పత్రుల్లో విలువైన పరికరాలు ఉన్నప్పటికీ వాటిని నిర్వహించేందుకు టెక్నీషియన్లు లేకపోవడంతో లక్షలాది రూపాయల విలువైన యంత్రాలు మూలన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికల ఆరోగ్య పరిరక్షణ విషయంలో యాజమాన్యం రాజీ పడకుండా అవసరాన్ని బట్టి కార్పోరేట్ ఆస్పత్రులకు పంపించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని, వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆస్పత్రిలో వైద్యులు కార్మిక రోగుల పట్ల దురుసుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు, ఉత్పత్రి దాహంతో కార్మికుల ఆరోగ్యాన్ని నాశనం చేయవద్దని కోరారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్ వెంట ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్‌తో పాటు తదితరులున్నారు.

## వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలను వెంటనే విడుదల చేయాలి

### ఎఐటియుసి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ డిమాండ్

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఎఐటియుసి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ వంట కార్మికులకు గత సంవత్సరం వంట బిల్లులు, వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. బిల్లులు రాకుండా వంటలు ఎలా చేయాలో అధికారులు ఆలోచన చేయాలని కోరారు. 2023 అక్టోబరు నెలనుంచి అల్పాహారం బిల్లులు కూడా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. దానితో పాటు రాగిజావ తయారు చేయడానికి గ్యాస్ సిలిండర్ల ఖర్చు చాలా అవుతుందన్నారు. రాగి జావకు ప్రతీ విద్యార్థికి రూ.2 చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేల వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బాగుల వసంత, జిల్లా ప్రధానకార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు అనసూర్య, పారిజాత, స్వేత, పూర్ణమా, రమ, లక్ష్మమ్మ, రమ, వరలక్ష్మి, రత్న, జాన్సీ, రూప, మున్ని, లక్ష్మి, రేణుక, వెంకటమ్మ, పారిజాత, పుష్ప, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.





# స్థానికం

REGIONAL NEWS

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## బాధితులకు పోలీసులు అండగా నిలవాలి

### ఎస్పి రోహిత్ రాజ్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు అండగా నిలవాలని ఎస్పి రోహిత్ రాజ్ అన్నారు. మండల పరిధిలోని బోడు పోలీస్ స్టేషన్‌ను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. కేసుల విచారణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడొద్దని, పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ వాహానాతో నిత్యం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.



## గడపగడపకూ సిపిఐ : మిర్యా పిలుపు




**ప్రజాపక్షం/ఇల్లందు:** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేసేందుకు ప్రతి సిపిఐ కార్యకర్త గడపగడపకు సిపిఐ నినాదంతో సభను జయప్రదం చేసేలా ప్రజలను కార్యకర్తలను సభలో పాల్గొనే విధంగా చూడాలని సిపిఐ రాష్ట్ర నాయకులు, కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తరలించేందుకు వాహనాలను సమకూర్చుకునేందుకు నాయకత్వం దృష్టి సారించాలన్నారు. 5లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు దేశంలోని నలుమూలల నుంచే కాకుండా ప్రపంచంలోని 40దేశాల నుండి ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరికీ తెలిసేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల వాల్ రైటింగ్స్ రాయించాలని తెలిపారు. నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని ఉత్తేజపరుస్తూ సభకు తరలి వచ్చే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో సి పిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంధం నాగయ్య, ఇల్లందు మండల పట్టణ కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీను, ఏఐటియూసి ఉపాధ్యక్షులు దాసరి రాజారం, గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు గుగులోత్ కృష్ణ, బొల్లి కొమరయ్య, కుమ్మరి రవీందర్, బసిపాక రవి, చాట్ల గణపతి, తాండ్ర లక్ష్మీనారాయణ, షేక్ వలి, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మేయర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో పారిశుద్ధ్య పనులను మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. గురువారం ఖమ్మం నగరంలోని 10, 11, 52 డివిజన్లలో మేయర్ పునుకొల్లు నీరజ పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. రహదారుల వెంట, మార్కెట్ ప్రాంతాల్లో పారిశుధ్యం లోపం లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్పోరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు కూడా సహకరించాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులు క్రమం తప్పకుండా హాజరవుతూ విధులు నిర్వహించాలన్నారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, డ్రైనేజీలను శుభ్రం చేసి నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, పారిశుధ్య సూపర్ వైజర్ సాంబయ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, శంకర్, సరిపూడి సతీష్, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, శెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకంను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకంను సద్వినియో గం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మాట్లాడుతూ యాంత్రీకరణ పథకం 2025, 26 సం వత్సరానికి బ్యాటరీ/మ్యానువల్ స్ప్రేయర్లు 46, తైవాన్/పవర్ స్ప్రేయర్లు 7, రోటావేటర్స్ 7, ట్రాక్టరు పనిముట్లు 2, నాన్ బౌండ్ ఫామ్ పీటీఓ 1, బ్రష్ కట్టర్ 1 కేటాయించడం జరిగిందన్నారు. వీటికి గాను ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆ ఆ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి మండల వ్యవసాయ కార్యాలయం నందు అప్లికేషన్లు ఇవ్వాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, జనరల్ రైతులకు 40శాతం సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున రైతు సోదరులు త్వరితగతిన తమ యొక్క దరఖాస్తులను ఇవ్వాలన్నారు. దీనికి కావలసిన పత్రాలు అప్లికేషన్ ఫామ్, ఆధార్ కార్డు జిరాక్స్ , పట్టదారు పాస్ బుక్ జీరాక్స్, రైతు పాస్ ఫోటోలు తీసుకొని రావాలన్నారు. ట్రాక్టర్ పనిముట్ల కొరకు అగ్రికల్చర్ పర్సస్ ట్రాక్టర్ యొక్క ఆర్సీ బుక్ జిరాక్స్‌ను తప్పని సరిగా ఇవ్వాలన్నారు.

## శబరిమలకు బస్సుల ఏర్పాటు

### రీజినల్ మేనేజర్ సరిరామ్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అయ్యప్పస్వామి భక్తుల సౌకర్యార్థం టిజిఎ స్ ఆర్టిసి ఆధ్వర్యంలో శబరిమలకు సూపర్ లగ్జరీ బస్సులను తక్కువ ధ రకు అందించనున్నట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ గురువారం తెలిపారు. ఖమ్మం రీజియన్ పరిధిలో ఏడు డిపోలలో 36 పుష్‌బ్యాక్ సీట్లు గల సూపర్ లగ్జరీ బస్సులను తక్కువ ధరకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయ్యప్ప భక్తులకు శబరిమల వెళ్లేందుకు ఐదు రోజులు, ఏడు రో జుల ప్రయాణానికి అనువుగా బస్సులను సిద్ధం చేస్తున్నామన్నారు. భక్తులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఖమ్మం డిపో మేనేజర్ 9959225958, సత్తుపల్లి డిపో మేనేజర్ 9959 225 962, కొత్తగూడెం డిపో మేనేజర్ 9959225959, భద్రాచలం డిపో మేనేజర్ 99592 25960, మధిర డిపో మేనేజర్ 9959225961, మణుగూ రు డిపో మేనేజర్ 9959225963 నెంబర్లను సంప్రదించాలని ఆర్ఎం తెలిపారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు లో సింగరేణి గనులు ఏర్పడి అర్థ శతాబ్దం కావస్తున్న నిత్యం వేలాది మంది బండారు గూడెం ప్రధాన రహదారిలో రాకపోకలు సాగిస్తున్న అతి చేరువలో పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉన్న ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు లేకపోవడం దురదృష్టకరం. మణుగూరు పట్టణ లో సురక్ష బస్టాండ్ నుండి పాత పోలీస్ స్టేషన్ వరకు ఐదు ట్రాఫిక్ పోస్టులు ఉండి సిసి కెమెరాలు సైతం అమర్చిన అవి కేవలం అడ్వర్టైజింగ్ పోస్టర్లకు నిలయంగా మారింది. లక్షలాది రూపాయలు పెట్టి అన్ని సదుపాయాలు కల్పించిన మినీ ట్రాఫిక్ పోస్టులు నిరుపయోగంగా మారడం పట్ల ప్రజలు గుసగుసలుగా చర్చించుకుంటున్నారు. చాటుమాటుగా ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘిస్తున్నారని ఫోటోలు తీయడం పైన ఉన్న ఉబలాటం ట్రాఫిక్ పోలీసులను నియమించటంలో ఉదాసీన వైఖరి పాటించటం ఎంతవరకు సబబు అని పట్టణ ప్రజలు వాపోతున్నారు. వెంటనే పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ కానిస్టేబుల్ లను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలకు అనుకూలంగా తగిన ఆదేశాలను జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల రుణం తీర్చుకొంటా

### కొత్తగూడెంను అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెడతా, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/పాల్వంచ :** గత అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక మెజారిటీ ఇచ్చిన పాల్వంచ ప్రజల రుణం తీర్చుకొంటానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధి వివిధ గ్రామాలలో సుమారు 2 కోట్ల 30 లక్షల విలువైన అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. దంతెలబోర జగన్నాధపురం ఎస్‌సి కాలనీ నుండి పొలాల వరకు కల్వర్టు నిర్మాణం, మూడు సిసి రోడ్లు, కేశవాపురం, బసవతారక కాలనీలో సిసి రోడ్లు, పాత సూరారం, బావోజీ తండాలో సిసి రహదారులు నిర్మాణానికి గురువారం శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాల్వంచ మండలంలో ప్రజలకు కావలసిన మౌళిక వసతులను కల్పించేందుకు కృషి చస్తున్నామని అన్నారు. పాల్వంచ ప్రజలు నాపై చూపిన అభిమానం వెలకట్టలేనిదన్నారు. నాపై విశ్వాసంతో అత్యధిక మెజారిటి ఇచ్చిన పాల్వంచ మండల ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొంటానని మరోమారు హామీ ఇచ్చారు. నియోజక వర్గంలోని గ్రామీణ, పట్టణాలలో ప్రతి నిత్యం నిరంతరం అభివృద్ది పనులు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ గ్రామ గ్రామం తిరిగి క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అక్కడ కావలసిన పనులను గుర్తించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. దీనితో ప్రతీ గ్రామం, ప్రతీ గల్లికి రహదారుల నిర్మాణమే ధ్యేయంగా రోడ్లు వేస్తున్నామని, లక్ష్యం మేరకు అతి కొద్ది రోజుల్లోనే రహదారుల నిర్మాణాలు పూర్తి అవుతాయని అన్నారు. డ్రైనేజీలకు ప్రా ధాన్యతను ఇచ్చి వాటి నిర్మాణాలను చేపడతామన్నారు. హామ్, సిఎస్ఆర్ సిఆర్ఆర్ ఎంఆర్ఆర్ పథకాల ద్వారా కొన్ని వందల కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీ, ప్రతిపక్షానికి చెందిన శాశన సభ్యుడిగా నియోజక వర్గాన్ని అభివృద్ది బాటలో నడిపి ంచేందుకు అనుక్షణం పాటుపడుతున్నట్లు పే ర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారం ఉ మ్మడి జిల్లాలోని ఉపముఖ్యమంత్రి భట్టి మల్లు వి క్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో వందల కోట్ల నిధులను తెచ్చామన్నారు. నియోజకవర్గ అ భివృద్ధికి వారిచ్చే సహకారం మరువలేనిదన్నారు. అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెడతానని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ స బ్యులు ముత్యాల విశ్వనాధం, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, తహశీల్దా ర్ దారా ప్రసాద్, ఎంపిడిఓ విజయ భాస్కర్‌రెడ్డి, పంచాయితీ రాజ్ శాఖ డిఈ రామక్రిష్ణ, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, నాయకులు శనగారపు శ్రీనివాస్, రాంబాబు, వెంకటరావు, వైఎస్ గిరి, లాల్ పాషా, చెన్నయ్య, మాజీ ఎంపిటిసి వీరమోహన్ రావు,మహేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రూ.44.50 లక్షల రోడ్లు, డ్రైన్స్ పూర్తి చేస్తాం

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** లక్ష్మీ దేవిపల్లి మండలంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలతో పాటు ఇతర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తెస్తామని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని రేగళ్ల, బావోజీదండా, లోతువాగు,పంచాయితీల పరిధిలో ఇజిఎస్ పథకంలో భాగంగా మంజూరైన రూ.44.50 లక్షలతో నిర్మించనున్న ఎనిమిది సిసి రోడ్లకు గురువారం శంకుస్థాపన చేశారు. మండలంలోని గంగమ్మగుడి గిరిజన గ్రామానికి మంజూరైన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామానికి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేపట్టి రవాణా వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు. ఇజిఎస్ పథకంలో మండలానికి మరో 60 రోడ్లు , డ్రైన్లు మంజూరయ్యాయని, త్వరలో వాటికి కూడా శంకుస్థాపనలు చేసి పనులు మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో కలకాలం ఉండేలా చేపట్టాలని, ఎలాంటి అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అధికారులు జరుగుతున్న పనులను నిత్యం పర్యవేక్షించాలని, ప్రజలు సైతం నాణ్యతను పరిశీలించి అనుమానం ఉంటే ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, మండల కార్యదర్శి ధీటి లక్ష్మీపతి, నాయకులు దారా శ్రీనివాస్, దేవరగట్ల రాంబాబు, కంటెం సత్యనారాయణ, పరువర్తి రాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో 5 లక్షల మందితో సిపిఐ బహిరంగ సభ

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి






**ప్రజాపక్షం/మణుగూరు:** ఖమ్మంలో 5 లక్షల మంది తో జరుగు సిపిఐ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు స రెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ కార్యాలయంలో మం డల పట్టణ కౌన్సిల్ సభ్యుల సమావేశం కొత్తపల్లి సీతారాములు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సి పిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి హాజరై పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు ముగిస్తున్న సందర్భంగా శతజయంతి ముగింపు వేడుకలు ఖమ్మం జిల్లాలో 5 లక్షల మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నారని, దీనికి జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ నాయకులు, వివిధ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని, కావున డిసెంబర్ 26వ తేదీన ఖ మ్మంలో జరుగు భారీ బహిరంగ సభకు మణుగూ రు నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని, దీ ని కోసం ఇప్పటినుండే పెద్ద ఎత్తున గ్రామ గ్రా మాన కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపి, సభ్యత్వ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రచార జాత, ద్వారా బహిరంగ సభ విజయవంతం, ప్రతి ఒక్కరు కృషి చే యాలని దీనికి అవసరమయ్యే నిధి వసూలు కార్యక్రమాన్ని నిర్వహించాలని, మహాసభ కొరకు జన సేన కార్యక్రమా న్ని నిర్వహించనున్నామని దీని కొరకు అందరం సమిష్టిగా ముందుకు సాగాలని, కార్యక్రమ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, సిపిఐ మణుగూరు మం డల పట్టణ కార్యదర్శి లు జక్కుల రాజబాబు, దు ర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, సొందే కుటుంబరావు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్‌లు పాల్గొని మాట్లాడారు. ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు, బోలగాని సమ్మక్క, దుబ్బాక నిర్మల, కోడిమల్ల సుజాత, చీడం ఉషారాణి, సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, పట్టణ సహాయ కార్యదర్శి లు తోట రమేష్, చింతల దశరథం, కార్యవర్గ సభ్యులు ఎస్వీ నాయుడు, పాయం లక్ష్మ య్య, మంద కోటేశ్వర రావు, బొజ్జ సదానందం, అదర్ల రాములు , కన్నె ప్రసాద్, పులిగల రమేష్ గోపిశెట్టి శివయ్య, ఎస్డీ ఉమర్, లక్ష్మి రెడ్డి, బోసేటి సంపత్, జగ్గు వీరన్న, భీమరాజు కృష్ణ, కనితి సత్యనారాయణ, రాజు,, రంజిత్, ఏర్పుల వీరయ్య, సుధాకర్, మామిడిపల్లి శీను, రమేష్, రామారావు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయంతో సత్ఫలితాలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సమీకృత వ్యవసాయ ంతో సత్ఫలితాలు సాధించవచ్చు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అ న్నారు. గురువారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రా మంలో సమీకృత వ్యవసాయ పద్ధులను ప్రోత్సహించే దిశగా మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణం సమీకృత వ్యవసాయం యొక్క ప్రాతినిధ్య మోడల్‌గా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్‌ను ప్రతి మండలంలో అమలు చే యాలన్న లక్ష్యంతో మోరంపల్లిబంజర్ గ్రామం లో ప్రారంభినట్లు తెలిపారు. నిర్ణీత ప్రణాళిక ప్రకారం ప్రతి షెడ్‌లో చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం వంటి రంగాలను సమన్వయంగా అభివృద్ది చేయడంతో పాటు షెడ్డు పరిసరాల్లో కూరగాయాలు, పూల సాగు చేసి రైతులు మరింత లాభదాయకమైన ఆదాయన్ని పొందగలరని సూచించారు. తక్కువ భూమిలో వివిధ రకాల కూరగాయాల సాగు ఎంతో లాభదాయకమని తెలిపారు. రైతులకు సమీకృత వ్యవసాయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కలెక్టర్ స్వయంగా పలుగు చేతపట్టి షెడ్ నిర్మాణానికి గుంతను తవ్వి పనులను ప్రారంభించారు. అనంతరం మోడల్ ఫామ్‌లో ఇప్పటికే సాగులో ఉన్న కూరగాయలు, బంతిపువ్వుల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సమీకృత వ్య వసాయ పద్ధతులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయని, ముఖ్యంగా యువ రైతులు ఈపద్ధతులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి మోడల్ షామ్ షెడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు వీటి గురించి అవగాహన పొంది, తమ గ్రామాల్లో కూడా ఈ విధానాలను అమలు చేయ డం ద్వారా ఆదాయ వనరులను విస్తరించగలరని తెలిపారు.

## ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు

### డిఎస్‌పి రెహమాన్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గంజాయి కేసులతో సంబంధం ఉన్న వ్యక్తులు తమ ప్రవర్తను మార్చుకోక పోతే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేదే లేదని డిఎస్‌పి రెహమాన్ అన్నారు. చైతన్యండ్రగ్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి కేసురతో సంబంధం ఉన్న వ్యక్తులకు తన కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ గంజాయితో సంబంధం ఉన్న వ్యక్తులపై నిరంతర నిఘా ఉందని ఉందని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రవర్తనను మార్చుకుని కుటుంబాలతో ప్రశాంతంగా గడపాలని సూచించారు.డ్రగ్స్ నిర్మూలించడంలో పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే దానిని పోలీసులకు అందించి బాధ్యతగా మెలగాలన్నారు. టూటౌన్ సిఐ ప్రతాప్, జూలూరుపాడు సిఐ శ్రీ లక్ష్మీ , చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సిఐ కరుణాకర్, 3టౌన్ సిఐ శివప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేం ద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐటీడీఏ ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇళ్ళు మం జూరి పత్రాల పంపిణీ కార్యక్రమం ఎంపీడీవో జ ములారెడ్డి ఆధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని 139 మంది నిరుపేద లబ్ధిదారులకు ఆయన చేతుల మీ దుగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి పత్రాలను పం పిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు అందరు కూడా సమిష్టిగా పని చేస్తూ రూపాయి, రూపాయి కూడ బెట్టి పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాలని, మీ ముఖాల్లో చిరునవ్వులు చూడాలని తాపత్రయం పడుతున్నారని అన్నారు. గత పాలకులు అప్పులు చేసి, ఆర్థిక పరిస్థితిని పూర్తి ధ్వంసం చేశారని, అయిన కూడా ఏ మాత్రం ధైర్యం సడలకుండా ధైర్యంగా మీ అందరికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మన ప్రజా ప్రభుత్వం ఒకదాని తరువాత ఒక పథకాన్ని అమలు చేస్తూ పేద ప్రజల యొక్క అభిమానాన్ని పొందుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు ప్రతి ఒక్కరికి తప్పని సరిగా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే నియోజక వర్గంలో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చాలని, మీ ఆత్మగౌరవాన్ని పెంచాలని ప్ర జా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గతంలో మధ్యదళారీల వ్యవస్థ ఉండేదని కానీ నేడు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చే యడం జరుగుతుందన్నారు. ఇరవెండిలోని కొ త్తూరు గ్రామంలో 2017లో అగ్ని ప్రమాదంలో ఇళ్లులు పూర్తిగా దగ్ధం కావడం జరిగిందని, వారి అండగా నేడు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ఇం దిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మాకు పార్టీలతో సంబంధం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇ ల్లు ఇచ్చి తీరుతామని అన్నారు. సారపాకలో త్వరలో ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు కావడం జ రుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.తహసీల్దార్ కెఆర్కె ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి ఎం రవీందర్ నాథ్ ఠాగూర్, ఎస్ఐ మేడ ప్రసాద్, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి బట్టా విజయ్‌గాంధీ, మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీ నారాయణరెడ్డి, హాసింగ్ ఏఈ సత్యనారాయణ, ఎంపీవో బాలయ్య, పంచాయితీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు వెంకటనారాయణ, ప్రసాద్, యడమకంటి సుధాకర్‌రెడ్డి, రాము,పండు, సాంబ, పాల్గొన్నారు.

## ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి


### జిల్లా కలెక్టర్ అనుదీప్



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో కాలేశ్వరం ప్రాజెక్టు తరహా అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలని నీటిపారుదలశాఖ ఎస్ఇ ఎం.వెంకటేశ్వర్లు, డిఇ బాణాల రమేష్‌రెడ్డికి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సూచించారు. గురువారం తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం బీరోల వద్ద భూసొరంగం మార్గం టన్నెల ద్వారా కాలువ పనులను చేపట్టగా ఆ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి కాలువ నిర్మాణంలో 16వ పేజిలో నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026 ఖరీఫ్ సీజన్ నాటికి గోదావరి మున్నేరు జలాలను మన ప్రాంత రైతులు వినియోగించుకునే విధంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణంలో ఎదరవుతున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 8.2 కిలోమీటర్ల సొరంగం తవ్వకం పనులకు గాను ప్రతిరోజు 24మీటర్ల మేర పనులు చేపట్టి ఇప్పటి వరకు 4 కిలో మీటర్ల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

# కలిసిరాని కాలం





### పంటలపై తీవ్ర ప్రభావం, పత్తి మిగిల్చిన నిరాశ

### ఆకు కూర పంటలపై వరుణుడి ప్రతాపం

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రైతన్నలకు కాలం కలిరావడం లేదు. ఈ ఏడాది వేసవి మొదలుకుని వర్షాలు ఇష్టాను సారంగా పడుతున్నాయి. వాతావరణంలో చోటు చేసుకున్న అనేక ప్రతికూల మార్పుల మూలంగా సముద్ర తీరాల్లో తుపానులు పుట్టుకొస్తున్నాయి. ఆ తుపానుల ప్రభావంతో కాలంకాని కాలంలో కూడా వానలు ఇబ్బడి ముబ్బడిగా పడుతుండటంతో రైతన్నల ఆశలపై నీళ్లు చల్లినట్లుగా అయింది. జిల్లా వ్యాప్తంగా 1.65 లక్షల ఎకరాల్లో పత్తిపంటను సాగు చేశారు. మామూలు సమయాల్లో ప్రతీ ఎకరాకు 10 నుండి 12 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. కానీ ఈ వానలు వల్ల 4 నుండి 5 క్వింటాళ్ల దిగుబడి రావడం గగనంగా మారింది. సాధారణం కంటే అధిక వర్ష పాతం నమోదు కావడంతో పంటల దిగుబడిపై ప్రభావం చూపింది. ఇతర పంటలైన చిరుధాన్యాలపై కూడా వర్షం ప్రభావం పడింది. కూరగాయలు, ఆకు కూరలు కూడా అశించిన స్థాయిలో దిగుబడి వచ్చేలా లేవు. పంటల అవసరానికి మించి వానలు పడుతుండటంతో పూత, పిందెల నిలిచే పరిస్థితి లేకుండా పోయింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 60 నుండి 70 వేల ఎకరాల్లో ఆకుకూరలు, కూరగాయలు సాగు చేస్తుంటారు. ఈ సారి దిగుబడి రాకపోవడం, రానున్న కాలం కలిసొచ్చే అవకాశం లేకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. దీనిని బట్టి చూస్తే మరి కొద్ది రోజుల్లో కూరగాయలు, ఆకు కూరలు అందని ద్రాక్షాగా మారే ప్రమాదం లేకపోలేదు. ఇబ్బడి ముబ్బడిగా వానలుజిల్లా వ్యాప్తంగా వేసవి కాలం నుండి ఇబ్బడి ముబ్బడిగా వానలు పడుతూనే ఉన్నాయి. జూన్, జూలై నెలల్లో పెద్ద ఎత్తున పడటంతో నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లాయి. భద్రాచలం వద్ద గోదావరి నదికి మూడో ప్రమాద హెచ్చరిక స్థాయి వరద నీరు వచ్చి చేరింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కూడా వర్షలు వీడకని పరిస్థితి. అక్టోబర్ నెలల్లో ఇప్పటికి పలు మార్లు వర్షం కురిసింది. గడిచిన మూడు రోజుల నుండి జిల్లాలో ఏదో ఒక మూల వానలు పడుతూనే ఉన్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా వాతావరణలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి.



# స్థానికం
REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## లంబాడీ జెఏసి నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ఖానాపూర్:** నర్సంపేట నియోజకవర్గ లంబాడీ జెఏసి కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారం మండల లంబాడీ జేసి కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్, సలహాదారులు బానోత్ సదర్ లాల్, బాధావత్ బాలకిషన్, జాటోత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో బాలు తండా గ్రామ లంబాడి జెఏసి నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా బోడ వెంకన్న నాయక్, ముఖ్య సలహాదారులుగా మంగ్య నాయక్, కోకన్వీనర్గా గుగులోతు శ్రీనివాస్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోతు బాలకిషన్ నాయక్, బానోత్ వీరన్న నాయక్, తేజావత్ రమణ నాయక్, గుగులోత్ సుమన్ నాయక్, భూక్యా సోమ్లా నాయక్, భూక్యా రవి నాయక్, లాల్ సింగ్ నాయక్, భూక్యా లాలు నాయక్, బాదావత్ వీరు నాయక్, భూక్యా రామన్న, నాయక్ బాదావత్ మంజి నాయక్, తేజావత్ కిషన్ నాయక్, తేజవత్ రామచంద్ర నాయక్, బానోత్ హరి నాయక్, తేజావత్ సంతోష్ నాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

## బిసి ఉద్యమకారుల అక్రమ అరెస్ట్



**ప్రజాపక్షం/జనగామ :** బిసి రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమిస్తున్న జనగామ బిసి ఉద్యమకారులను అరెస్ట్యారు. గురువారం బిసిఉద్యమకారులు రాజీవ్ ముట్టడి, తెలంగాణ బంద్లో భాగంగా బిసి జెఏసి నాయకులు ధర్మపురి శ్రీనివాస్, మంగళంపల్లి రాజు, జాయ మల్లేశం, చింతకింది మల్లేశంలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్స్టేషన్కు తరలించడం జరిగింది

## పిహెచ్సిని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన వ్యాధి నిరోధక టీకాలు, ఎన్సిడి స్క్రీనింగ్ ప్రోగ్రాం, మలేరియా, డెంగ్యూ సీజనల్ వ్యాధుల గురించి గర్భిణీ స్త్రీల నమోదు, గర్భిణు పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు బాలింతల పరీక్షలు, ఆరోగ్యం మహిళా కార్యక్రమం గురించి అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. అనంతరం వ్యాధి నిరోధక టీకాల వ్యాక్సిన్, మందులను తనిఖీ చేశారు. అన్ని రకాల మందులు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, ఫార్మసిస్టు శ్రీనివాసచారి, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ హేమలత, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, మేరీ, హరికిషన్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఝాన్సీ రాజేందర్రెడ్డి




**ప్రజాపక్షం/రాయపర్తి:** రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సోషల్ మీడియా కోఆర్డినేటర్లదని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం రాయపర్తిలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సోషల్ మీడియా సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ బలోపేతానికి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ బలోపేతానికి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజమైన లబ్ధిదారులకే పథకాలు అందిస్తుందని, ఎన్నికలు ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, రాయపర్తి టౌన్ కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్, మండల కోఆర్డినేటర్ గుగులోతు వెంకన్న, వివిధ గ్రామాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహలో ఉద్యోగాలకు దరఖాస్తులు : జయంతి

**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ పరిధిలోని శిశు గృహలో ఒప్పంద ప్రాతిపదికన నర్స్, చౌకిదార్ ఉద్యోగాల నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి తెలియచేశారు.అర్హత, అనుభవం, వయసు, తదితర పూర్తి వివరాలకు హనుమకొండ సుబేదారిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్), జీ1, జీ2 బ్లాక్ లో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను సంబందిత ధృవ పత్రాలు జత చేసి ఈనెల ఇరవై నాలుగవ తేది నుంచి ముప్పై ఒకటవ తేది లోపు మా కార్యాలయంలో సమర్పించాలని, అర్హులైన మహిళా అభ్యర్థులను మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని, నర్సు ఉద్యోగానికి రూ. 11,916 లు, చౌకిదార్ కు రూ. 7944 ల వేతనం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యోగ ప్రకటనను ఎలాంటి కారణాలు తెలుపకుండా రద్దు చేసే పూర్తి అధికారం జిల్లా కలెక్టర్ కు కలదని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి పేర్కొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి



**ప్రజాపక్షం/ములుగు:** రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి అన్నారు. గురువారం మార్కెట్ చైర్మన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అలాగే పత్తి కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలోని అమ్మాలని దళారులను నమ్మితే రైతులను మోసం చేస్తారని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర వచ్చే విధంగా కల్పిస్తుందని, జిల్లాలో దాదాపు 265 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందువలన ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని దళారులను నమ్మి మోసపోకూడదని ఆమె తెలిపారు.

# కపాస్ కిసాన్ యాప్తో మధ్యవర్తులకు చెక్

కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/దుగ్గొండి :** ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. ఉత్పత్తులను కనీస మద్దతు ధరకు సులభంగా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమ్ముకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గురువారం వరంగల్ జిల్లా,దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి, ముద్దునూరు, బంధంపెల్లి, గ్రామాల పత్తి రైతులకు కిసాన్ యాప్పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, ఆధార్ , భూమి రికార్డుల ద్వారా సులభంగా నమోదు చేసుకోవడం వంటి సదుపాయాలున్నాయని అన్నారు. ఆధార్ నంబర్తో స్వీయనమోదుతో పాటుమార్కెట్లో రద్దీని తగ్గించడానికి , క్యూలను నివారించడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతో పాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు. ముందుగా ప్లేస్టోర్ నుండి కపాస్ కిసాన్ యాప్ను డౌన్లోడ్ చేసుకుని యాప్లో ఆధార్, భూమి రికార్డులు (పట్టాదారు పాస్బుక్), పంట రకం, విస్తీర్ణం, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నారు. పత్తి అమ్మాలనుకుంటున్న మార్కెట్ను ఎంచుకుని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన పత్తి కి మంచి మద్దతు ధర 8110 వస్తుందని తెలియచేశారు. పత్తి ఏరడానికి కాటన్ బ్యాగ్స్, పాత చీరలు వాడాలని, ప్లాస్టిక్ సంచులు వాడరాదని, తెలియజేశారు. అంగన్వాడీ సెం టర్స్, ప్రైమరీ స్కూల్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, నర్సంపేట ఎడిఏ దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి మాధవి, ఏఈఓ లు హనుమంతు, విజయ్, రాజేశ్ ఆయా గ్రామాల పత్తి రైతులు పాల్గొన్నారు.

## పురావస్తు పరిశోధనశాలను సందర్శించిన ఎంపి కావ్య



**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ జిల్లా పురావస్తు పరిశోధన, ప్రదర్శనశాలను గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. అక్కడ ఉన్న శిలాశాసనాలు, విగ్రహాలు, శిల్పకళా సంపదను ఎంపి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ చరిత్ర, కాకతీయుల సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ప్రాంతపు వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎంపి అన్నారు. జిల్లా పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సంరక్షణ పనుల గురించి ఎంపి ఆరా తీశారు. పురాతన శిల్పకళ, కాకతీయ శిలాశాసనాలు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తున్నాయని, వీటి సంరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని ఎంపి డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. జిల్లా పురావస్తు అధికారులు ఎంపికి వివిధ శిల్ప సంపద, ప్రాచీన నాణేలు, శాసనాల చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, సిబ్బందితదితరులుపాల్గొన్నారు.

# తేజస్వి పాఠశాలలో మరో విద్యార్థి మృతి



**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** హనుమకొండలోని నయీమ్ నగర్ తేజస్వి ప్రైవేట్ పాఠశాలలో మరో విద్యార్థి మృతి చెందినట్లు సమాచారం. గడిచిన నెలన్నర రోజుల్లోనే పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు బలైనట్లు ఆందోళన వ్యక్తం అవుతున్నా జిల్లా విద్యాశాఖ అధికారుల మామూళ్ల దాసోహం వలనే చిన్నారులు నిండు ప్రాణాలు బలవుతున్నాయన్న విమర్శలు విన వస్తున్నాయి. సరిగ్గా నెల 15 రోజుల క్రితం హనుమకొండలో నయీంనగర్లో ఉన్న తేజస్వి ప్రైవేట్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బాలుడు ఆడుకుంటూ మృతిచెందిన ఘటన మరువకముందే.... గురువారం తేజస్వి పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న ఓ బాలుడు స్పృహతప్పి కింద పడిపోయాడని...అనంతరం హనుమకొండలోని అమృత ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామంటూ బాలుడు తల్లిదండ్రులకు తేజస్వి పాఠశాల యాజమాన్యం సమాచారము అందించినట్లు చెబుతున్నారు. కాగా తమ కొడుకును చూడనివ్వడం లేదంటూ బాలుడి తల్లిదండ్రులు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఆస్పత్రిలో అడిగితే బ్రెయిన్ డేట్ అయిందంటూ సమాధానం ఇచ్చారని... పాఠశాల యాజమాన్యం వేధింపుల వలనే బాలుడు మృతి చెందాడని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చే ముందు ఆరోగ్యంగానే ఉన్న తమ కుమారుడికి... ఎలా బ్రెయిన్ డేట్ అయిందంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల ఎదుట తల్లిదండ్రులు బంధువులు ఆందోళనకు దిగారని సమాచారం అందుకున్న హనుమకొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కడియం పరామర్శ



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ధర్మసాగర్ మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన మునిగాల ఆరోగ్యం మరణించగా వారి పార్థివా దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన శాతబోయిన రమేష్ యాదవ్ తల్లి శాతబోయిన బాలమ్మ మరణించగా ఆమె పార్థివా దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆ తర్వాత ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందిన మాజీ గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపెల్లి అనిల్ తల్లి తాళ్లపెల్లి సరోజన మరణించగా ఆమె పార్థివా దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మహానగర పునర్నిర్మాణం వేగవంతం

రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి విజ్ఞప్తి



**ప్రజాపక్షం/ వరంగల్ :** వరంగల్ మహానగరం పునర్నిర్మాణం వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక చైర్మన్, రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ అన్నారు. వరంగల్ నగరం అబ్బని కుంట తెలంగాణ రైతు భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా కూరపాటి వెంకటనారాయణ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు వరంగల్ మహానగరంగా ఎదిగి రాష్ట్రంలో రెండవ రాజధానిగా ఉత్తర తెలంగాణలో ప్రధానమైన అభివృద్ధి కేంద్రంగా ఎదుగుతుందని, ఈ ప్రాంత యువతి యువకులకు ఉద్యోగ, ఉపాధి, ఆదాయ కల్పన జరుగుతుందని ప్రజలు, ఉద్యమకారులు ఆశించారనీ రాష్ట్రంలో అనేక జిల్లాలు శరవేగంగా ఎదుగుతూ ఉంటే వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు అభివృద్ధి కావాలని ఆశించారని అందుకు భిన్నంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధి పరంగా మరింత వెనుకబడిపోయిందన్నారు. రాష్ట్రం ఏర్పడింది గాని వరంగల్ అభివృద్ధి చిన్నాభిన్నమై ముక్కలు చెక్కలై విధ్వంసం చేయబడిందనీ, చరిత్రాత్మకమైన అనేక ఉత్పత్తులు చేస్తూ శిక్షణా మరియు నిర్వహణతో ఖైదీలను జనజీవన స్రవంతిలో సాగించే విధంగా దశాబ్దాల పాటు తీర్చిదిద్దిన వరంగల్ జైలు గత పాలకులు కూలగొట్టి 70 ఎకరాల భూమిని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తాకట్టుపెట్టి రూ.1200 కోట్ల అప్పు తెచ్చిందని, ఈ విషాద ఘట్టం నగర ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. రాష్ట్రం తెచ్చుకుని వరంగల్ ఉమ్మడి జిల్లాను స్వార్థ ప్రయోజనాలకు ముక్కలు చెక్కలు చేశారన్నారు. పద మూడు శతాబ్దాల నుండి కలిసిమెలిసి ఉన్న వరంగల్, హనుమకొండ మరియు ఖాజీపేట్ తో కలిసిన ట్రైసిటీ శిల్పకళలకు చరిత్రాత్మకమైన కట్టడాలకు, వరంగల్ తివాసీలకు తోలు పరిశ్రమలకు, బీడీ పరిశ్రమకు ప్రసిద్ధిగాంచి దేశ విదేశాల ప్రయాణికులకు టూరిస్ట్ సెంటర్ గా ఎదిగిన ఓరుగల్లు నగరాన్ని రెండు జిల్లాలుగా విడదీసి పాలకులు తమ స్వప్రయోజనాలకు అధికార, అనధికార, పార్టీ పదవుల కొరకు ప్రజల చైతన్యాన్ని ఐకమత్యాన్ని విధ్వంసం చేసే ఈ ప్రాంత ప్రజల రాజకీయ చైతన్యాన్ని నిర్వీర్యం చేస్తూ కుటుంబ నీరంకుశ పాలన కొనసాగింపు కొరకు ముక్కలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక కోఆర్డినేటర్ సోమ రామమూర్తి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, ఉపాధ్యక్షులు ఊరటి అంశాల్ రెడ్డి, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ గద్దం శరత్, వరంగల్ జిల్లా కార్యదర్శి, సంఘ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాడులను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలి

బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** పత్రికా కార్యాలయాలపై జరుగుతున్న దాడులను ప్రజలు, ప్రజాస్వామ్య వాదులంతా తీవ్రంగా ఖండించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. ఆయన మాట్లాడుతూ పత్రికా, మీడియా కార్యాలయాలపై దాడులు చేయడమంటే ప్రజాస్వామ్యం పై దాడి చేయడమేనన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు నాలుగో స్థంభమన్న విషయాన్ని మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారని భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు. హనుమకొండ జిల్లా మడికొండలోని నమస్తే తెలంగాణ పత్రిక యూనిట్ కార్యాలయంపై కొందరు దుండగు లు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న విషయాన్ని మర్చిపోరాదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, మనోభావాలను, ఆకాంక్షలను, అవినీతి అక్రమాలను పత్రికలు వెల్లడిస్తాయన్నారు. జర్నలిస్టులు రాసే వార్తా కథనాలలో ఏవైనా భిన్నభిప్రాయాలు, అవాస్తవాలు ఉంటే వాటిపై వివరణ కోరాలని, ఖండించాలి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, అంతేకానీ జర్నలిస్టులపై, పత్రికా కార్యాలయాలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో గర్హనీయం. ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు ఎవరు పాల్పడిన తీవ్రంగా ఖండించాల్సిందేనన్నారు.

## సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనుల పరిశీలన



**ప్రజాపక్షం/ములుగు:** మేడారం సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులలో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఆర్అండ్బి ఎస్ఈ మోహన్ నాయక్తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్లు ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపించకుండా స్టీల్, సిమెంట్తో పుట్టింగ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్, ఆర్అండ్బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల విషయంలో ప్రధాని జోక్యం చేసుకోవాలి

బిసి జాక్ రాష్ట్రచైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి బిసి జాక్ లేఖ, స్థానిక సంస్థలలో బిసిలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో జోక్యం చేసుకోవాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. హన్మకొండ హరిత కాకతీయ హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో లేఖని విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్న బిల్లుపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం, రిజర్వేషన్లు తగ్గిపోయిన పరిణామాలు లేఖలో వివరిస్తూ రాజకీయ ప్రాతినిధ్యంలో ఎంబిసిలకి సంచార జాతులకి జరిగిన అన్యాయాన్ని కూడా లేఖ ద్వారా ప్రధానమంత్రి కి తెలియజేసినారు. తమిళనాడు తరహాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 69 శాతం రిజర్వేషన్లని చట్టబద్ధం చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చిన విధంగానే తెలంగాణ స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో కూడా ప్రధానిగా మీరు జోక్యం చేసుకోవాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని డాక్టర్ శేషు తెలియజేసినారు. మహిళా బిల్లు సమస్యని ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించిన విధంగానే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల కోసం చూపిన చొరవ విధంగానే తెలంగాణలో బిసిల రిజర్వేషన్ల విషయంలో కూడా ప్రధాని జోక్యం చేసుకొని బిసిలకు చేయాలని విజ్ఞప్తి చేసినారు. న్యాయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా 42 శాతం రిజర్వేషన్లను సాధించటానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని రిజర్వేషన్ల కోసం పార్లమెంటును వేదికగా చేసుకొని పోరాడి రిజర్వేషన్లను సాధించాలని,అభిప్రాయపడినరు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలులోకి వచ్చిన తరువాత పూసిన పరిమితి 50 శాతం దాటాకుండా నిబంధన అర్థం లేదు కాబట్టి 50 శాతం పరిమితి నెత్తివేసి బీసీలకు పెంపునకు సహకరించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు లేఖలో రిజర్వేషన్ విషయంలో బీసీలకు జరుగుతున్న అన్యాయం అన్యాయంసంబంధించిన పూర్తి వివరాలు లేఖ ద్వారా అందజేశాము. కాబట్టి రిజిస్ట్రేషన్ విషయంలో ప్రధాని జోక్యం చేసుకుంటారని ఆశిస్తున్నామని మనవి. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు ధారబోయిన సతీష్, ఎదునూరి రాజమౌళి, ఎంబిసి నాయకులు డాక్టర్ పాలడుగుల సురేందర్, బట్టి శ్యామ్ యాదవ్, దాత బోయిన శ్రీనివాస్ యాదవ్, సోమిరెడ్డి అంజారావు, చిన్నాల యశ్వంత్ యాదవ్,దామెర కొండ కొమురయ్, వేణు చారి, డేనియల్ కోడెపాక శ్రీకాంత్, తండు నాగయ్య,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం రేగొండ మండలం, లింగాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రగతి ప్రాథమికోన్నత పాఠశాల, నర్సరీ, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లింగాలలో నిర్మాణం పూర్తి అయిన ఇండ్లు ప్రారంభోత్సవాలు చేసేందుకు సిద్ధం చేయాలని గనిర్మాణశాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు అల్లం స్వరూప, దొంగల సునీల్, పేరాల లలిత తదితరులు ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో 50 ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 7 ఇండ్లు పూర్తయ్యాయని మిగిలిన ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను ఇసుక సమస్య ఉందా స్లాబు ఎప్పుడు వేస్తారు, ఇప్పటివరకు ఎంత బిల్లు వచ్చింది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు దశల వారిగా బిల్లులు వచ్చాయని లబ్ధిదారులు తెలిపారు. మిగిలిన బిల్లులకు తక్షణమే ఎంబిలు రికార్డ్ చేస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మొక్కలు పంపిణీ చేసి ఇంటి ఆవరణలోమొక్కలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/నెక్కొండ:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి రికార్డులు, మందుల నిల్వలు, పరిశుభ్రత, వైద్య సేవల నిర్వహణను సమీక్షించారు. ప్రతీ గదిని పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. రోగులను ప్రత్యక్షంగా సంప్రదించి వైద్యులు ఎలా వ్యవహరిస్తున్నారు.. సేవలు సకాంలో అందుతున్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమంత్, డాక్టర్ తన్వీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.7 నుండి 6.9 మధ్యస్థాయిలో ఉండవచ్చునని 'డెలాయిట్ ఇండియా' ముందస్తు అంచనావేసింది. దేశంలో విధానపరమైన సంస్కరణలవల్ల బ్రహ్మాండంగా గిరాకీ పెరిగిందని ఈ పరిస్థితుల్లో జిడిపి వృద్ధి గరిష్ఠంగా 6.9 శాతం మేరకు ఉండవచ్చునని అంచనావేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ వృద్ధి 7.8 శాతంగా నమోదైంది. 'డెలాయిట్ ఇండియా' అనేది భారతదేశ ఆర్థిక వ్యవస్థను ముందుగా అంచనావేసి నివేదికలు ఇస్తుంది.

# 'పొనికి' చెట్ల పునరుత్పత్తిలో సరికొత్త ఆవిష్కరణ

### విత్తనాల జెర్మినేషన్‌లో ములుగు అటవీ కళాశాల స్కాలర్ విజయం





ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రపంచంచంలో ప్రఖ్యాతి గాంచిన నిర్మల్ బొమ్మల తయారీకి ఉపయోగించే ఈ అత్యంత అరుదైన వృక్ష జాతి 'పొనికి 'చెట్ల పునరుత్పత్తిలో సరికొత్త ఆవిష్కరణలో ములుగులోని అటవీ కళాశాల, రీసర్చ్ ఇనిస్టిట్యూట్ స్కాలర్ సాధించింది. ఈ పొనికి కలపతో నిర్మల్ బొమ్మలు, సాంప్రదాయ కళాఖండాలు తయారు చేసే ఈ జాతి వృక్షం నిరాదరణకు గురికావడం, పేలవమైన పునరుత్పత్తి, విత్తనాల నాణ్యత లోపించడం, సరైన భూసారం లేకపోవడంతో అంతరించే జాతి జాబితాలో చేరింది. ఈ క్రమంలోనే ములుగులోని అటవీ కళాశాల, రీసర్చ్ ఇనిస్టిట్యూట్ ఈ పొనికి చెట్ల విత్తనాల అంకురోత్పత్తి, పొనికి చెట్ల పునరుత్పత్తిలో గణనీయమైన విజయాన్ని సాధించింది. ఎఫ్‌సిఆర్‌ఐకిచెందిన ట్రీ బ్రీడింగ్, ఇంప్రూవ్మెంట్ విభాగానికి చెందిన ఎంఎస్‌సి రీసర్చ్ స్కాలర్ మాలోతు మౌనిక ఈ ఘనతను సాధించింది. ఇదే విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రీజా సుందరం గైడెన్స్ లో చేపట్టిన ఈ పొనికి విత్తనాల జెర్మినేషన్ రేటు 80 శాతం వరకు వచ్చేలా విజయం సాధించారు. వీరు ఇటీవల చేపట్టిన ఈ సీడ్ జెర్మినేషన్ ప్రోటోకాల్‌కు పేటెంట్ పొందేదుకై ప్రతిపాదనలు పంపామని ములుగు అటవీ అకళాశాల డీన్ వి.కృష్ణ వెల్లడించారు. అటవీ ఆధారిత పరిశ్రమలు, సామాజిక ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడే పొనికి వృక్ష జాతి పునరుద్ధరణకు అటవీ కళాశాల పరిశోధకులు చేపట్టిన ఈ సీడ్ జెర్మినేషన్ విజయవంతం కావడం ఒక చారిత్రిక అంశమని అన్నారు. దీనిద్వారా, పెద్ద ఎత్తున పొనికి చెట్ల పెంపకం చేపట్టడమే కాకుండా,పర్యావరణ పరిరక్షణ, హస్తకళల ఆధారిత ఆర్థిక పురోగతికి ఈ పరిశోధన దోహదపడుతోందని తెలిపారు. నిర్మల్ హస్తకళల అభివృద్ధికి గాను ఈ పొనికి మొక్కల పెంపకానికి విత్తనాలను అటవీ శాఖకు అందచేయడం ద్వారా అంతరించి పోతున్న పొనికి చెట్ల అభివృద్ధికి తద్వారా నిర్మల్ హస్తకళల పరిశ్రమకు ములుగు అటవీ కళాశాల, రీసర్చ్ ఇనిస్టిట్యూట్ సరికొత్త మార్గం చూపించిందని ఆయన వెల్లడించారు.

## రాష్ట్రంలో మూడు రోజులు భారీ వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకా శం ఉందన్నారు. ఆతర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పారు. గురువారం ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కా మారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయన్నారు. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామని అధికారులు చెప్పారు.

## తక్షణమే బకాయిలు (మొదటి పేజీ తరువాయి)

వారికి ఇప్పటి వరకు ఎలాంటి పదవీ విరమణ బకాయిలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు.దీంతో ఆయా కుటుంబాల ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా మారిందని, వారు కుటుంబ బాధ్యతలు ఏవి తీర్చలేని పరిస్థితిలోకి నెట్టబడ్డరాన్నరు.. బకాయిలు విడుదల చేయకపోవడంతో అనేక మంది మానసిక ఆందోళనలు తట్టుకోలేక మరణించడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పి.సీతారామ రాజు అనే మండల పంచాయితి అధికారి, అశ్వరావుపేటలో పదవీ విరమణ పొందగా ఆయనకు ఏలాంటి ప్రయోజనాలు అందకపోవడంతో మానసిక వేదనతో ఆయన గత అగస్టు 3 వ తేదీన మరణించడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్రవ్యాతంగా చాలా మంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,వృద్ధాప్యంలో వారికి రావాల్సిన బకాయిల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు వెంటనే విడుదల చేసి ఆదుకోవాల్సిందిగా ప్రత్యేకంగా కోరుతున్నారని కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.

## ప్రక్రియ షురూ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర న్యాయశాఖ లేఖ రాసింది. గురువారం సాయంత్రం లేదా శుక్రవారం నాటికి పేరును పంపాలని కోరింది. నిబంధనల ప్రకారం ప్రస్తుత సిజెఐ తర్వాత సీనియర్‌గా ఉన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తికి తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా అవకాశం లభిస్తుంది. ఈ మేరకు తగిన సమయంలో కేంద్ర న్యాయ శాఖకు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి సిఫారసు చేయాల్సి ఉంటుంది. సాధారణంగా సిజెఐ పదవీ విరమణకు నెల ముందే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. జస్టిస్ గవాయ్ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. ఆయనకే సిజెఐగా అవకాశం దక్కనుంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులైతే నవంబరు 24న ఆయన బాధ్యతలు చేపడతారు. ఆయన దాదాపు 15నెలల పాటు అంటే 2027 ఫిబ్రవరి 29 వరకూ సిజెఐగా కొనసాగుతారు. కాగా జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1981లో అక్కడి ప్రభుత్వ పోస్ట్‌గ్రాడ్యుయేట్ కాలేజీలో గ్రాడ్యుయేషన్, 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీలో లా డిగ్రీ పట్టా అందుకున్నారు. అనంతరం హిసార్‌లోనే న్యాయవాద వృత్తి మొదలుపెట్టారు. 1985లో పంజాబ్ హర్యానా హైకోర్టులో ప్రాక్టీసు చేయడం కోసం చండీగడ్‌కు వెళ్లారు. ఆ తర్వాత 2000 జులై 7న అత్యంత పిన్నవయస్సులో హర్యానా అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. 2004 జనవరి 9న పంజాబ్ హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం 2018 అక్టోబరు 5న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి అందుకున్నారు. దీంతో పాటు 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్‌గా పనిచేస్తున్నారు.










































Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com